అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 08-11-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 309
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
16 పేజీలు వెల: 6.50

అలా అంగీకరించం..
రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మధ్యలో నిబంధనలు మార్చలేం
స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : ప్రభుత్వ సర్వీసుల్లో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని సుప్రీం కోర్టు గురువారం స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగుర సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ ...15లో

జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో డిష్యుం డిష్యుం
అరుపులు, కేకలతో బలప్రదర్శన
ప్రత్యేక హోదా తీర్మానంపై రభస
సభ వాయిదా




శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ శాసనసభ గురువారం అరుపులు, కేకలతో దద్దరిల్లింది. బీజేపీ ఎమ్మెల్యేలు, శాసనసభ మార్షల్స్ మధ్య ఘర్షణ చెలరేగింది. ప్రత్యేక హోదా తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు వెల్‌లోకి ...15లో

ఫలితమేదైనా ఆమోదించాల్సిందే
కమలా హారిస్ వ్యాఖ్యలు
దేశం కోసం పోరాటం ఆగదని స్పష్టీకరణ



వాషింగ్టన్ : ఎన్నికల ఫలితాలను మనం ఆమోదించాల్సిందేనని డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వ్యాఖ్యానించారు. అయితే ఇంతటితో తమ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. సంఘటితంగా వుంటూ దేశం పట్ల తమ దార్శనికత కోసం పోరు ...15లో



ఉగ్రవాదంపై పోరుకు
త్వరలో విధివిధానాలు
కేంద్ర హోంమంత్రి అమిత్ షా

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఉగ్రవాదంపై పోరుకు త్వరలో విధివిధానాలు రూపొందిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024' ప్రారంభోత్సవంలో అమిత్ షా మాట్లాడారు. యూఏపీఏ కేసులతో ఎన్ఐఏ దాదాపు 95శాతం నేరారోపణ రేటును సాధించడంలో విజయం సాధించిందన్నారు. తీవ్రవాదంపై మోడీ ప్రభుత్వ చర్యల వల్ల గత దశాబ్దంలో 70శాతం ఘటనలు తగ్గాయని తెలిపారు. టెర్రర్ ...15లో



మూసీ మారేనా!
పునరుజ్జీవంతో రెండు లక్షల ఎకరాలకు మేలంటున్న సర్కార్

- శుద్ధీకరణ హైదరాబాద్‌కేనా?
- నేడు యాదగిరి గుట్టకు సీఎం రేవంత్ రెడ్డి
- సంగెం నుంచి సంకల్పయాత్ర

ఒకప్పుడు మూసీ నదిని తాగునీటి కోసం వాడేవారు. పెట్టుబడిదారుల స్వార్థం, పరిశ్రమల వ్యర్థాల వల్ల రాను రానూ జీవనది కాలుష్య కాసారంగా మారింది. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమూ తోడైంది. మూసీ పరివాహక ప్రాంతం వెంట ఉన్న వారంతా సన్న, చిన్నకారు రైతులే. వరి ప్రధాన పంటగా ఉంది. అయితే, పూర్తిగా కలుషితం కావడంతో ఆ నీటితో పండించిన పంటలను అటు ప్రభుత్వం, ఇటు ప్రయివేటు వ్యాపారులు కొనే పరిస్థితి లేదు. తినడానికీ ఎవరూ అంతగా ఇష్టపడడం లేదు. మూసీ పరివాహక ప్రాంతంలో పండించిన వరి ధాన్యాన్ని బి-గ్రేడ్‌గా గుర్తిస్తున్నారు. కూరగాయలు, ఆకుకూరల పరిస్థితీ ఇదే విధంగా ఉంది. నీటి కలుషితం వల్ల మూగజీవాలు చనిపోతున్నాయి. మత్స్యకారులు చేపల పెంపకం చేసుకొని జీవనం సాగించే పరిస్థితి లేదు. మత్స్య సంపదపై ఆధారపడి కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్పయాత్రతో మూసీ మారేనా..! అంటూ రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మూసీ ప్రక్షాళన రేవంత్ సర్కార్ సవాల్‌గా తీసుకుంటోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మూసీ పునరుజ్జీవాన్ని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తన పుట్టిన రోజును పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం యాదగిరి గుట్టకు వస్తున్నారు. పూజ అనంతరం సంగెం నుంచి ...6లో

మూసీ పునరుజ్జీవంపై
ప్రణాళిక ఏమిటి ?
సీఎంకు సీపీఐ(ఎం) బహిరంగ లేఖ



- అఖిలపక్షంతో చర్చించాలి
- కలుషితం చేస్తున్న పరిశ్రమలను గుర్తించి చర్యలు తీసుకోవాలి
- మూసీ ప్రాంతాన్ని స్పెషల్ జోన్‌గా పరిగణించి అభివృద్ధి చేయాలి
- బస్వాపూర్ ప్రాజెక్టు నిధులపై ముఖ్యమంత్రి స్పందించాలి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చేసే ఖర్చు ఏపాటి?
- మా పోరాట ఫలితమే ప్రభుత్వంలో కదలికలు : సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం సంగెం గ్రామ మూసీ పరివాహక ప్రాంతంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సీపీఐ(ఎం) యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సీఎంకు గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నో దశాబ్దాలుగా మూసీ ప్రక్షాళన విషయంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మూసీ పునరుజ్జీవం పేరిట ప్రక్షాళనకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఆలోచన మంచిదే అయినా.. మూసీ పునర్జీవన పథకం.. ప్రణాళిక ఏమిటని ప్రశ్నించారు. అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల ముందు ప్రణాళికను పెట్టాలన్నారు. గత ప్రభుత్వం ఒంటెత్తు (ఒంటెద్దు) పోకడలతో కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోవడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు జరగలేదని గుర్తు చేశారు. పైగా పెద్దఎత్తున అవినీతి జరిగిందని పేర్కొన్నారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించొద్దని కోరారు. మూసీ ప్రక్షాళన హైదరాబాద్‌లోని 21 కిలోమీటర్లకే పరిమితం అవుతుందా..? ఉమ్మడి నల్లగొండ జిల్లా విషయంలో చేపట్టబోయే చర్యలను ప్రకటించాలన్నారు. మూసీ పునర్జీవనాన్ని అడ్డుకుంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ఊరుకోరని హెచ్చరించిన ముఖ్యమంత్రి.. జిల్లాలో ఎన్ని నిధులు ఖర్చు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజలు బాధితులుగా ఉన్నారన్నారు. ఉమ్మడి జిల్లాను డంపింగ్ యార్డ్‌గా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రసాయన పరిశ్రమలు, కోళ్ల పరిశ్రమలతో మూసీ కాలుష్యంతో డంపింగ్ యార్డ్‌గా మారిందని పేర్కొన్నారు.

మురుగునీటి శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేయాలి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మురుగునీటి శుద్ధి కర్మాగారాలు (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు) ఏర్పాటు చేయాలని, ...6లో

రూ.55 కోట్లు చెల్లించాం
ఫార్ములా-ఈ రేసుపై సీబీఐ విచారణ ఎందుకు?



- దాని ఉపయోగం తెలియక రేవంత్‌రెడ్డి రద్దు చేశారు
- కక్షతో అరెస్టు చేయిస్తే జైల్లో ఉండొస్తా..తర్వాత పాదయాత్ర చేస్తా
- మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి సీబీఐని పంపే దమ్ము రేవంత్‌రెడ్డికుందా?: కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫార్ములా-ఈ రేసుతో తెలంగాణకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందనీ, దాని ప్రయోజనం తెలియక తమపై కక్షతో రేవంత్‌రెడ్డి దాన్ని రద్దు చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) అన్నారు. ఫార్ములా-ఈ రేసు 2024 కోసం బరాబర్ ప్రభుత్వ ...6లో

ఆటంబాంబు పేలబోతోంది
తప్పు చేశామనుకుంటే సరెండర్ కావాలి

- డిసెంబర్‌లోగా రూ.13వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తాం
- బీఆర్ఎస్‌వి తప్పుడు ప్రచారాలు
- గుడ్డ కాల్చి కాంగ్రెస్‌పై వేసే పనిలో బావ, బావమరిది
- త్వరలోనే మామునూరు ఎయిర్‌పోర్టు ప్రారంభం
- పింకు బినామీలు అడ్డంగా దోచేశారు : రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

"కొందరు జైల్లో జిమ్ చేస్తామని అంటున్నారు. తప్పుచేసిన వాళ్లకు నాటు బాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు.. ఏకంగా ఆటంబాంబే పేలబోతోంది. జనం సొమ్మును అక్రమ మార్గంలో విదేశాలకు పంపారు. రూ.55కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం. ఎంత పెద్దవాళ్లకైనా చట్టం ...6లో

ఎన్ఈపీని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి
ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ప్రయివేటు విద్యాసంస్థలను నియంత్రించాలి : ఆకునూరి మురళితో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ నేతల భేటీ

వివరాలు 15లో



మల్లారెడ్డి కాలేజీలో ఈడీ విచారణ
పీజీ సీట్లను బ్లాక్‌లో విక్రయించారన్న ఆరోపణలపై కళాశాల అధికారులకు ప్రశ్నలు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) సీట్లను బ్లాక్‌లో విక్రయించారన్న ఆరోపణలపై రాష్ట్ర మాజీ మంత్రి మల్లారెడ్డి పీజీ కాలేజీలో గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ...15లో

మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు మహర్దశ
భూమికి భూమి ఇచ్చేందుకు సంసిద్ధం !

- గుంటూరుపల్లి రోడ్డు మాయం..
- బెటాలియన్, వెటర్నరీ భూములు పోనున్నాయా?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ పనులకు అవసరమైన భూమిని సేకరించడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు రంగంలోకి దిగారు. మామునూరు విమానాశ్రయానికి 950 ఎకరాల భూమి అవసరముండగా, 693 ఎకరాలు ప్రస్తుతం విమానాశ్రయం పరిధిలో ఉంది. మరో 253 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇందులో భాగంగా దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద.. ఖిలా వరంగల్ మండలం గుంటూరుపల్లి గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రైతులు కోల్పోయే భూమికి బదులుగా అవసరమైతే భూమి లేదంటే నగదును నష్టపరిహారంగా ఇవ్వనున్నట్టు మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. భూములు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేసిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, మామునూరు విమానాశ్రయం అభివృద్ధి దృష్ట్యా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే 4వ టీజీఎస్‌పీ బెటాలియన్ భూములతోపాటు వెటర్నరీ యూనివర్సిటీ భూములను కూడా విమానాశ్రయానికి బదలాయించే



అవకాశాలుంటాయని ప్రజాప్రతినిధులు, అధికారులు యోచిస్తున్నట్టు సమాచారం. ఇదే జరిగితే వరంగల్-ఖమ్మం హైవే రోడ్డును బ్లాక్ చేసి మరోవైపు నుంచి ఐనవోలు మీదుగా జాతీయ రహదారిని మళ్లించే అవకాశమూ లేకపోలేదు.

3 గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులు

విమానాశ్రయం పునర్నిర్మాణంలో 253 ఎకరాల భూ సేకరణలో ఖిలా వరంగల్ మండలంలో నక్కలపల్లిలో 43 ఎకరాలు, సంగెం మండలంలోని గుంటూరుపల్లిలో 253 ఎకరాలు, గాడిపల్లిలో 25 ఎకరాలను రైతులు కోల్పోనున్నారు. గాడిపల్లి గ్రామంలో 12 ఇండ్లు భూసేకరణలో గ్రామస్తులు కోల్పోతారు. ఒక చెరువు కూడా ఉండదు. వంద ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువును ప్రత్యామ్నాయంగా మరో స్థలంలో నిర్మించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అంగీకరించారు. చెరువు కింద ఉన్న 100 ఎకరాల ఆయకట్టులో 25 ఎకరాల ఆయకట్టును రైతులు విమానాశ్రయం కింద కోల్పోతున్నారు. వరంగల్ నుంచి నక్కలపల్లి దాటిన తరువాత రోడ్డును మూసివేయనున్నారు. ఈ రోడ్డు సైతం విమానాశ్రయం పునర్నిర్మాణంలో పోనుంది.

రోడ్డు కోసం గ్రామస్తుల ఆందోళన

విమానాశ్రయానికి భూములు కోల్పోతున్న రైతులు ఏకంగా బీటీ రహదారిని కూడా ఇందులో కోల్పోతుండటంతో గుంటూరుపల్లికి రహదారి లేని దుస్థితి ఏర్పడనుంది. ప్రత్యామ్నాయంగా గుంటూరుపల్లి నుంచి గాడిపల్లి మీదుగా శంభునిపేటకు రోడ్డు నిర్మిస్తే ప్రస్తుత దూరానికి అదనంగా 5 కిలోమీటర్లు పెరగనుంది. మరో ప్రత్యామ్నాయం గుంటూరుపల్లి నుంచి గాడిపల్లి, దూపకుంట మీదుగా శంభునిపేటకు రోడ్డు నిర్మిస్తే 10 కిలోమీటర్లు అదనంగా ...8లో

శ్రీచైతన్య విద్యాసంస్థల్లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మిబాయి జన్మదినం సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థలు, మెడికవర్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించాయి. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు నాలుగు రాష్ట్రాల్లో శ్రీచైతన్య కళాశాలలు, పాఠశాలల్లో 3,700 మందికిపైగా సిబ్బంది 3,700 యూనిట్లకుపైగా రక్తాన్ని దానం చేసి సేవాస్ఫూర్తిని ప్రదర్శించారు. అందులో భాగంగా మియాపూర్ శ్రీచైతన్య స్కూల్‌లో 300 మందికిపైగా సిబ్బంది రక్తదానం చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ, శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ బొప్పన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రక్తదాన శిబిరంలో సిబ్బంది పాల్గొని ఆదర్శంగా నిలిచారని తెలిపారు. విద్యలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటామని పేర్కొన్నారు. తమ మాతృమూర్తి జన్మదినం సందర్భంగా సూపర్ హ్యాట్రిక్ ప్రపంచ రికార్డు అనే మైలురాయిని శ్రీచైతన్య విద్యాసంస్థలు అధిగమించడం పట్ల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్టుల రక్షణ చట్టంపై పీసీఐ సిఫారులను అమలుచేయాలి

- కేంద్రానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్
- మరింత చైతన్యం ప్రదర్శించాలని పీసీఐకి విజ్ఞప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలో జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) చేసిన సిఫారసులు అమలుచేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు పి.ఆనందరం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు, తప్పుడు నిర్బంధాలు బెదిరింపులపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్‌సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం, ప్రెస్ కౌన్సిల్ యాక్ట్‌ను సవరిస్తూ మరిన్ని అధికారాలు ఇవ్వడం, ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం, చట్టాన్ని అమలు చేసే సంస్థల ప్రవర్తనా నియమావళిని క్రోడీకరించాలని కేంద్రానికి పీసీఐ నివేదిక సిఫారసు చేసిందన్నారు. వీటిని ఆమోదిస్తూనే జర్నలిస్టుల రక్షణ విషయంలో ప్రెస్‌కౌన్సిల్ మరింత చైతన్యంతో వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే సుమోటోగా కేసులు నమోదు చేసి విచారించాలని కోరారు. అలాగే ఇటీవల పీసీఐ తెలంగాణకు చెందిన కొన్ని జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించిందనీ, అది అసంబద్ధంగా ఉందన్నారు. ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా, రాష్ట్ర ప్రభుత్వ జీవో 239 ద్వారా గుర్తింపు పొందిన సంఘాలకు కాకుండా ఇష్టానుసారంగా ప్రెస్‌కౌన్సిల్ ప్రాతినిధ్యం ఇవ్వడం సరికాదన్నారు. ఈ అంశాన్ని మరోసారి పీసీఐ పరిశీలించి ఇతర సంఘాలకూ అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఇథనాల్ పరిశ్రమ ప్రాంతాల్లో పర్యటిస్తాం

- రైతు కమషన్ చైర్మెన్ కోదండరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

త్వరలోనే రైతు కమిషన్ ఇథనాల్ పరిశ్రమల ప్రాంతాల్లో పర్యటిస్తామని రైతు కమిషన్ చైర్మెన్ ఎం. కోదండరెడ్డి చెప్పారు. బుధవారం బీఆర్‌కే భవన్‌లో ఇథనాల్ పరిశ్రమలపై మహబూబ్‌నగర్, నిర్మల్ జిల్లాల రైతులతో ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు ఫిర్యాదులు చేశారు. ఇథనాల్ పరిశ్రమపై అనేకఅనుమానాలను లెవనెత్తారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, భవానీరెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్‌తోపాటు ఎమ్మెల్సీ కోదండరాం, కేఎల్ఆర్, రిటైర్డ్ ఐఏఎస్ రేమాన్ పీటర్, రైతులు, పర్యావరణవేత్తలు, ఇండస్ట్రీ యాజమాన్యంతోపాటు అగ్రికల్చర్, పొల్యూషన్, ఇండస్ట్రీ అధికారులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఇండస్ట్రీ వల్ల ఎంత లాభంలో కాలుష్యం కూడా అదే స్థాయిలో ఉందన్నారు. ఇరు పక్షాలను సమావేశాలకు పిలిచి మాట్లాడామని చెప్పారు.ఇథనాల్ కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు కూడా ఇచ్చాయని చెప్పారు. అన్ని పరిశీలించి నివేదిక రూపొందిస్తామని కోదండరెడ్డి చెప్పారు.

పబ్లిక్ ప్రకటన

"జి స్క్వేర్" - మెస్సర్స్, డెఫినేషన్ రియాలిటీ ఎల్ఎల్‌పి సర్వే నెం.79(పి), రాయదుర్గం పన్మక్త, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారు తమ యొక్క కమర్షియల్/ఆఫీస్ స్పేస్ బిల్డింగ్ ప్రాజెక్ట్ అసెస్మెంట్) అథారిటీ తెలంగాణ రాష్ట్రం నుండి పర్యావరణ అనుమతి పొందిన వారు దీనికి సంబంధించిన అనుమతి పత్రములను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వద్ద మరియు www.TSPCB.NIC.IN వద్ద లభించును.
Order No: SEIAA/TS/OL/RRD-207/2018-3885. Dt: 14-02-2018

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola

కార్పొరేట్ కార్యాలయం: "చోళ క్రెస్ట్", సి54& 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయం: జి2, నెం.1-8-384/385, మూడో అంతస్తు, గౌరా గ్రాండ్, ఎస్‌పి రోడ్డు, రసూల్‌పూర, సికింద్రాబాద్ -500003.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తనఖాపెట్టినవారికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీతో పాటు కాస్ట్‌తో పాటుగా దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్‌చే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీపై కంపెనీ చర్యలను ప్రారంభించును. బ్యాంకుకు అందుబాటులోదున్న ఏదేని ఇతర అవసరాలకు నిష్పక్షపాతంగా మీకు ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం. కంపెనీకి అందుబాటులోఉన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అవసరం.

లోన్ అకౌంట్ నెం.& రుణగ్రహీత/లు యొక్క పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి ఉన్న మొత్తం
లోన్ అకౌంట్ నెంబర్: HE01ILE00000045513 : డిమాండ్ నోటీసు తేదీ: 24-10-2024 1) రిషబ్ శర్మ (దరఖాస్తుదారు), 2) మాన్సి శర్మ (సహ-దరఖాస్తుదారు), ఇరువురి చిరునామా: ఇంటి నెం.11-97 (పాత ఇంటి నెం.13-107) ప్లాట్ నెం.268, సాయి రామ్ నగర్ కాలనీ, నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500079. మరో చిరునామా: 5-2-103 నుంచి 105, పూజా రెసిడెన్సి, జాంబాగ్, పటేల్‌వాడి, నాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500095. మరో చిరునామా: 5-1-221/1, షాపు నెం.బి-10, రాజ్ టవర్స్, జాంబాగ్, హైదరాబాద్, తెలంగాణ-500095. 3) వైష్ణవ్ ఎంటర్‌ప్రైజెస్ (సహ-దరఖాస్తుదారు), 5-1-221/1, షాపు నెం.బి-10, రాజ్ టవర్స్, జాంబాగ్, హైదరాబాద్, తెలంగాణ-500095.	Rs. 61,00,000/-	రూ. 61,97,678/- తేదీ: 24-10-2024 నాటికి వడ్డీతో పాటుగా తిరిగి చెల్లించాలి.

ఆస్తి యొక్క షెడ్యూల్:

ఆస్తి యొక్క షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.402, నాలుగో అంతస్తు, జీహెచ్ఎంసి నెం.5-2-103 నుంచి 105, 402, 4వ అంతస్తు, పూజా రెసిడెన్సి భవనం, దీని యొక్క విస్తీర్ణం 925చ.అ. (కామన్ ఏరియాస్‌తో కలుపుకొని) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 20చ.గ. మొత్తం విస్తీర్ణం 215చ.గ. ప్రిమిసెస్ యొక్క మున్సిపల్ జీహెచ్ఎంసి నెం.5-2-103 నుంచి 105, జాంబాగ్, పటేల్‌వాడి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: పిటిఐఎన్ నెం.1080522371, ఉత్తరం: ఓపెన్ టు స్కై& లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి దారి, లిఫ్ట్, మెట్లు& ఫ్లాట్ నెం.401.

ఆస్తి యొక్క షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.11-97 (పిటిఐఎన్ నెం.1177005477) (పాత ఇంటి నెం.13-107) ప్లాట్ నెం.268 మధ్య భాగం, విస్తీర్ణం 111చ.గ. లేదా 92.80చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 490చ.అ. ఆర్‌సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం, సర్వే నెం.731, సాయిరామ్ నగర్ కాలనీ, నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.268ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.268 దక్షిణ భాగం, తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.319.

తేదీ:08-11-2024
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	చంద్రప్రియ రోలింగ్ షట్టర్స్ అండ్ స్టీల్ ట్రేడర్స్ & ప్రియాప్రశాంత్ దామమ్/ డోర్ నెం.26-1-1722-8, ప్లాట్ నెం.11, రోడ్ నెం. 1910, వార్డు నెం.26-1, కొండాయపాలెం, నెల్లూరు, విజయవాడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524004/ 131805500977.	(రుణపత్రంలో వివరించినది/ ఆస్తి పత్రంలో కవరైనది ప్రకారం:- రెసిడెన్షియల్ ఆస్తి మొత్తం, డోర్ నెం. 26-1-1722-8, సర్వే నెం. 407, అసైన్‌మెంట్ నెం. 1031067468, ప్లాట్ నెం.11, రోడ్ నెం.1910, వార్డు నెం.26-1, మొత్తం విస్తీర్ణం :2841 చదరపు అడుగులు, కొండాయపాలెం, నెల్లూరు, విజయవాడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524004 మరియు సరిహద్దులు క్రింద (విస్తీర్ణం :2841 చదరపు అడుగులు., సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: 33 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం :సర్వే నెం.407/పి లోని భూమి, తూర్పు : సర్వే నెం.407/పి లోని ఇల్లు, వెంకటరావుకు చెందినది, పడమర: ప్లాట్ నెం.10లోని ఇల్లు, ఇంగిలెల మురళికి చెందినది / లాంఛనప్రాయ స్వాధీనత: 5 నవంబర్, 2024.	20-12-2023 Rs. 15,30,245.00/-	నెల్లూరు

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేదీ : నవంబర్ 08, 2024,
ప్రదేశం : హైదరాబాద్ & సికింద్రాబాద్
నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

CIN : L65910MH1984PLC032639

రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమిటి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి- 400 070. బ్రాంచ్ కార్యాలయం: ధీరజ్ బాగ్,బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా భవనం ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాడ, థానే(వెస్ట్)- 400 602.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని చదవబడిన సెక్షన్ 3(1) ప్రకారం జారీ చేసిన నోటీసు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న **పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి తనకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 (సంబంధిత యాక్ట్) ద్వారా సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేశారు. సదరు చట్టంలోని సెక్షన్13(2)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా అధీకృత అధికారి బకాయిలను చెల్లించాలని కోరుతూ సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలకు "సంబంధిత రుణగ్రహీతలకు" సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు. పై విషయానికి సంబంధించి రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాన్ని నోటీసు ప్రకటించిన 60రోజుల్లో తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిసిహెచ్ఎఫ్ఎల్ మరోసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో సహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల నుంచి చెల్లించాల్సి ఉంటుంది. లోన్ అగ్రిమెంట్ ఇతర డాక్యుమెంట్లతో చదవబడిన పత్రాలను రుణం తీసుకునే సమయంలో రుణగ్రహీతలు అందజేశారు. రుణాల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న ఆస్తులను పిసిహెచ్ఎఫ్ఎల్ వద్ద రుణగ్రహీతలు తనఖా పెట్టడం జరిగింది.

రుణగ్రహీత(లు)/ హామీదారుడు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం, ఎన్‌పిఎ తేదీ	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి)
(LC No. 08500003868 హైదరాబాద్ మెట్రో బ్రాంచ్) రమేష్ వాడి (రుణగ్రహీత) రాజ్య లక్ష్మి వాడి (సహ-రుణగ్రహీత1)	16-10-2024/ రూ.10,21,046/- (రూపాయలు పది లక్షల ఇరవై ఒకటి వేల నలభై ఆరు మాత్రమే) ఎన్‌పిఎ: (08-10-2024)	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.107, సర్వే నెం.230, మల్లయ్య కాలనీ, బోడుప్పల్ గ్రామం, ఘట్‌కేసర్, హైదరాబాద్,హైదరాబాద్, తెలంగాణ-500030.
(LC No. 08500005017 హైదరాబాద్ మెట్రో బ్రాంచ్) రమేష్ వాడి (రుణగ్రహీత) రాజ్య లక్ష్మి వాడి (సహ-రుణగ్రహీత1)	16-10-2024/రూ.2,32,409/- (రూపాయలు రెండు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఎ:(08-10-2024)	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.107, సర్వే నెం.230, మల్లయ్య కాలనీ, బోడుప్పల్ గ్రామం, ఘట్‌కేసర్, హైదరాబాద్,హైదరాబాద్, తెలంగాణ-500030.
(LC No. M0101400 హైదరాబాద్ బ్రాంచ్) సిరింగుల కుమారి (రుణగ్రహీత) సిరింగుల శివకుమార్ (సహ-రుణగ్రహీత1) ఏసుభక్తుడు సిరింగుల (సహ-రుణగ్రహీత2)	16-10-2024/ రూ.20,82,018.02/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై రెండు వేల పద్దెనిమిది మరియు రెండు పైసలు మాత్రమే) ఎన్‌పిఎ:(03-10-2024)	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.జి4, గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం.130ఎ, ఎ బ్లాక్-ఎ, మహేష్ ఆర్కేడ్, ప్లాట్ నెం.29 మరియు 33, జహదూర్‌పల్లి గ్రామం మరియు దుండిగల్ మండలం, సౌత్ ఇండియన్ బ్యాంక్ ఏటిఎం దగ్గర.
(LC No. 00700011617 హైదరాబాద్ బ్రాంచ్) ఆరోగ్య జోసెఫ్ మదాను (రుణగ్రహీత) భాగ్యరాణి మదాను (సహ-రుణగ్రహీత1)	16-10-2024/ రూ.8,10,835.44/- (రూపాయలు ఎనిమిది లక్షల పది వేల ఎనిమిది వందల ముప్పై ఐదు మరియు నలభై నాలుగు పైసలు మాత్రమే) ఎన్‌పిఎ:(09-12-2021)	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.1(ఎస్‌ఎఫ్-1) రెండో అంతస్తు, ఎక్సెల్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నెం.70,72,73, శేషాచల కాలనీ, దమ్మై మారేడుపల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500026.
(LC No. 00700011619 హైదరాబాద్ బ్రాంచ్) ఆరోగ్య జోసెఫ్ మదాను (రుణగ్రహీత) భాగ్యరాణి మదాను (సహ-రుణగ్రహీత1)	16-10-2024/ రూ.1,41,927/- (రూపాయలు ఒక లక్ష నలభై ఒకటి వేల తొమ్మిది వందల ఇరవై ఏడు మాత్రమే) ఎన్‌పిఎ:(09-12-2021)	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.1(ఎస్‌ఎఫ్-1) రెండో అంతస్తు, ఎక్సెల్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నెం.70,72,73, శేషాచల కాలనీ, దమ్మై మారేడుపల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500026.

పైన పేర్కొన్న విధంగా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు రుణగ్రహీతలు బకాయిలను చెల్లించకపోయినట్లయితే, పిసిహెచ్ఎఫ్ఎల్ పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోబడును. దీనికయ్యే ఖర్చులు మరియు తదనంతరం ఏర్పడే పరిణామాలను రుణగ్రహీతలు మాత్రమే భరించాల్సి ఉంటుంది.సదరు చట్టంలోని నిబంధనల ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను ఇతరుల పేరిట బదిలీ చేయడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం లేదా ఇతర మార్గాల ద్వారా బదలాయింపులకు ప్రయత్నించడం నిషిద్ధం. బకాయిలను తిరిగి చెల్లించుటకు లోబడి పిసిహెచ్ఎఫ్ఎల్‌కు లోబడి లిఖిత పూర్వక అనుమతి పొందిన తర్వాత మాత్రమే ఎలాంటి పనులైనా చేపట్టాలి. ఏవైనా చట్టంలోని నిబంధనలు అతిక్రమించి ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినట్లయితే నిబంధనలకు అనుగుణంగా చట్టం ప్రకారం శిక్షించబడుదురు/ లేదా జరిమానా విధించబడునని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

తేదీ:08-11-2024
ప్రదేశం: తెలంగాణ
సం/- (అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
రీజినల్ ఆఫీసు: 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003.

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, HHFL నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ లోన్‌ను పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు /LAN నెం.	ఎన్‌పిఎ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బాకీపడిన మొత్తం
1	1) శ్రీ సంతోష్ కుమార్ గుండా, ...రుణగ్రహీత, 2) శ్రీ రామ కృష్ణ గుండా, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇ.నెం.11-10-153, ఫ్లాట్ నెం.197, ఎస్‌బిఐ కాలనీ, రోడ్ నెం.05, కల్కి నగర్, కొత్తపేట్ సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035 LAN:AP/HDB/ECIL/A000000142.	05-09-2024	29/10/2024 & రూ.46,94,579/- (రూపాయలు నలభైఆరు లక్షల తొంభైనాలుగు వేల ఐదువందల డెబ్బై తొమ్మిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: మత్తుగూడ హెచ్/ఓ తట్టిఅన్నారం గ్రామం, అబ్దుల్లాపూర్ మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెం.126లో నిర్మించిన 2000 చ.గ.ల విస్తీర్ణపు స్థలానికిగాను 42.6చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతో ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీ మరియు ఒక కార్ పార్కింగ్ కోసహా 1070 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న స్వస్తిక్ హైట్స్ యొక్క 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.305 మొత్తం భాగం. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు, ఉత్తరం: కారిడార్ మరియు ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టుస్కై, తూర్పు: ఫ్లాట్ నెం.306, పడమర: ఫ్లాట్ నెం.304, స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: విజయ్ మోహన్ రెడ్డి యొక్క సర్వే నెం.125లోని ఫ్యాక్టరీ, దక్షిణం: సర్వే నెం.126లోని స్థలం యొక్కమిగతా భాగం, తూర్పు: 40" వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నెం.123, 124 & 126లో స్థలం.		
2	1) శ్రీ విక్షపతి పల్లెరుగాయల, ...రుణగ్రహీత, 2) శ్రీ జయమ్మ పల్లెరుగాయల, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇ.నెం.14-126, హరిజన బస్తీ, కిస్తాపూర్, మేడ్చల్, కిస్తాపూర్, హనుమాన్ దేవాలయం వెనుక, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-501401 LAN:AP/HDB/TRKP/A000000019	06/08/2024	29/10/2024 & రూ.8,03,160/- (రూపాయలు ఎనిమిది లక్షల మూడువేల నూట అరవై మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ మండలం, మేడ్చల్ గ్రామం మరియు మునిసిపాలిటీకి చెందిన కిస్తాపూర్ కుగ్రామంలోని గ్రామకంఠం పరిధిలోని ఇంటి నెం.14-250/23 కలిగిన 149.96చ.గ.ల విస్తీర్ణపు స్థలంపై నిర్మించిన 650చ.అ.ల విస్తీర్ణపు ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం మరియు సరిహద్దులుగా: ఉత్తరం: 15'-0' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఖాళీ స్థలం, తూర్పు: మంజుల ఇల్లు, పడమర: 15'-0' వెడల్పు రోడ్డు.		
3	1) శ్రీ శివ పర్నాంది ... రుణగ్రహీత, 2) శ్రీ శంకర్ పి, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 13-3-393/ఎ/1, దుర్గానగర్, పురానాపూల్, ఆసిఫ్‌నగర్, కార్వాన్ సాహు, హైదరాబాద్, తెలంగాణ-500006. LAN:AP/HDB/HYDB/A000000402 & AP/HDB/MYPR/A000000027.	05-09-2024	04/11/2024 & రూ.10,48,308/- (రూపాయలు పదిలక్షల నలభై ఎనిమిదివేల మూడువందల ఎనిమిది మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: దుర్గానగర్, జియాగూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని 130.00 చ.గ.లు లేదా 108.69 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంలో కలిగియున్న విస్తీర్ణపు మున్సిపల్ నెం.13-3-393/ఎ/1 (పాత ఇ.నెం.13-3-393) కలిగిన ఇంటి యొక్క సదరు భాగం మొత్తం మరియు జక్కడ జోడించిన ప్లాన్‌లో మరింత స్పష్టంగా ఎరుపు రంగులో వివరించబడింది మరియు సరిహద్దులు: తూర్పు: శ్రీమతి ఇందిరా బాయి ఇల్లు, పడమర:రోడ్ 20' వెడల్పు ఉత్తరం: శ్రీమతి జ్యోతి ఇల్లు, దక్షిణం: శ్రీమతి ప్రమీల ఇల్లు.		
4	1) శ్రీ శ్రీనివాస్ సందుపట్ల, ...రుణగ్రహీత, 2) శ్రీ దేవరాజు సందుపట్ల, ...సహ-రుణగ్రహీత. 3) శ్రీ రాజేశ్వర్ సందుపట్ల, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇ.నెం.9-43, శ్రీ రామ్ నగర్ కాలనీ, ఉప్పల్ డిపో, పీర్జాదిగూడ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500098 LAN:AP/HDB/SCDB/A000000069.	05/09/2024	04/11/2024 & రూ.14,64,445/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవైనాలుగు వేల నాలుగు వందల నలభై ఐదు మాత్రమే
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ: ఇబ్రహీంపట్నం గ్రామం మరియు పంచాయతీ, గతంలో కరీంనగర్ జిల్లా కింద ప్రస్తుతం జగిత్యాల జిల్లాలోని 949.87 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగియున్న 158.7 చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం.8-5 మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: పాలెపు రాజారెడ్డికి చెందిన ఇల్లు, పడమర: గంగారాంకు చెందిన ఇల్లు మరియు 10 అ.ల వెడల్పు రోడ్డు ఉత్తరం: 20 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఆర్.సంజయ్‌కు చెందిన ఖాళీ స్థలం.		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేదీ నుండి 60 రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేదీ: 08-11-2024,
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

VIJAYA DIAGNOSTIC CENTRE LIMITED

VIJAYA DIAGNOSTIC CENTRE

CIN: L85195TG2002PLC039075
Regd. Office: No.6-3-883/F, FPA Building,
Near Topaz Building, Punjagutta,Hyderabad-500082, Telangana, India.
Phone: 040-23420422, Website: www.vijayadiagnostic.com, Email: ir@vijayadiagnostic.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం-నుండి-తేది కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో, ఒకవేళ పేర్కొనపోతే)

క్ర. సం.	వివరాలు	ముగిసిన 3 నెలలు 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 6 నెలలు 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంబంధిత 3 నెలలు 30.09.2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	18,294.82	33,916.50	13,885.89
2	పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు కాలవ్యవధిలో నికర లాభం	5,718.70	9,908.89	4,457.60
3	పన్నుకు ముందు & మినహాయింపుగల ఐటంలకు తరువాత కాలవ్యవధిలో నికర లాభం	5,718.70	9,908.89	4,457.60
4	పన్ను తరువాత మరియు మినహాయింపుగల ఐటంల తరువాత కాలవ్యవధిలో నికర లాభం	4,212.47	7,362.99	3,357.37
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	4,209.05	7,356.15	3,362.21
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	1,026.22	1,026.22	1,022.67
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	64,695.88	64,695.88	53,452.23
8	వాటా ఒక్కింటికి రాబడులు (ముఖ విలువ రూ.1/-చొప్పున) (ముగిసిన త్రైమాసికానికి & సంవత్సరం నుండి తేది కొరకు వార్షికం కానిది) - బేసిక్: (రూ.లో) - డైల్యూటెడ్:(రూ.లో)	4.09 4.08	7.15 7.13	3.26 3.25

నాన్ కంట్రోలింగ్ ఇంట్రెస్ట్ ముందు

గమనికలు:

1) స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు దిగువ విధంగా కలవు:

క్ర. సం.	వివరాలు	ముగిసిన 3 నెలలు 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 6 నెలలు 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంబంధిత 3 నెలలు 30.09.2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	16,860.65	31,102.97	13,612.71
2	పన్నుకు ముందు కాలవ్యవధిలో లాభం (పిబిటి)	5,352.86	9,183.95	4,379.08
3	పన్ను తరువాత కాలవ్యవధిలో లాభం (పిఏటి)	3,949.80	6,836.11	3,284.90
4	పూర్తి సమగ్ర ఆదాయం	3,946.38	6,829.27	3,289.74

2) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం నుండి తేది కొరకు పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 07 నవంబర్, 2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

3) సెబీ ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొనవి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు ఆరునెలల కాలానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్:(www.nseindia.com and www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.vijayadiagnostic.com) నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
Vijaya Diagnostic Centre Limited
సం/-
డా.ఎస్.సురేంద్రనాథ్ రెడ్డి
ఎగ్జిక్యూటివ్ చైర్మన్
DIN : 00108599

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07 నవంబర్, 2024

HIL LIMITED

CK BIRLA GROUP | HIL

CIN: L74999TG1955PLC000656

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక సారాంశం

(రూ.లక్షల్లో షేర్ డేటా ఒక్కింటికి మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.06.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.06.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	48121	77515	46554	125636	118743	223085	77446	110661	72322	188107	173872	337497
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (ఈక్విటీ అకౌంటెడ్ ఇన్వెస్టీస్ మరియు పన్ను యొక్క లాభం/(నష్టం) వాటా, మినహాయింపుగల ఐటంలకు ముందు)	(1311)	5794	544	4483	8290	9582	(7506)	2166	(3802)	(5304)	1360	(109)
3	మినహాయింపుగల ఐటంలు	8189	-	1386	8189	3651	3721	8189	-	1386	8189	3651	3721
4	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం (ఈక్విటీ అకౌంటెడ్ ఇన్వెస్టీస్ యొక్క లాభం/(నష్టం) వాటా, మినహాయింపుగల ఐటంల తరువాత)	6878	5794	1930	12672	11941	13303	624	2122	(2450)	2746	4913	3554
5	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం (ఈక్విటీ అకౌంటెడ్ ఇన్వెస్టీస్ యొక్క లాభం/(నష్టం) వాటా, మినహాయింపుగల ఐటంల తరువాత)	6012	4259	1539	10271	9220	10298	1467	1262	(1578)	2729	4208	3479
6	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	6011	4259	1547	10270	9228	10284	2873	1032	(1796)	3905	3764	3545
7	ఈక్విటీ వాటా మూలధనం	757	757	756	757	756	757	757	757	756	757	756	757
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	118319	-	-	-	-	-	124527
9	వాటా ఒక్కింటికి రాబడి (త్రైమాసికం కొరకు వార్షికం కానిది) (సమాన విలువ రూ.10/-చొప్పున) బేసిక్ (రూ.) డైల్యూటెడ్ (రూ.)	79.73 79.73	56.48 56.48	20.42 20.41	136.20 136.20	122.32 122.29	136.59 136.59	19.45 19.45	16.74 16.74	(20.94) (20.93)	36.19 36.19	55.83 55.81	46.15 46.15

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి హెచ్ఐఎల్ లిమిటెడ్ ('ది కంపెనీ') యొక్క ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నది. నోట్స్‌తో పాటుగా పై పేర్కొన్న ఫలితాల పూర్తి వివరాలు వరుసగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్స్ మరియు బిఎస్ఇ లిమిటెడ్: www.nseindia.com మరియు www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.hil.in లో అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
HIL Limited
సం/-
అక్షత్ సేథ్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఒ
DIN: 10039820

ప్రదేశం: న్యూ ఢిల్లీ
తేది: 07 నవంబర్, 2024

CHARMINAR | BIRLA AEROCON | BIRLA HIL PIPES | BIRLA HIL PUTTY | BIRLA HIL CONSTRUCTION CHEMICALS | PARADOR

రిజిస్టర్డు ఆఫీసు: ఆఫీస్ నెం.లు 1& 2, ఎల్7 ఫ్లోర్, ఎస్ఎల్ఎన్ టెర్మినస్, సర్వే నెం.133, బొటానికల్ గార్డెన్ ప్రక్కన, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ.
Ph: +91 40 68249000 | Email: cs@hil.in | Website: www.hil.in

VIRINCHI LIMITED

CIN: L72200TG1990PLC011104
Registered Office: 8-2-672/5&6, 4th Floor, Ilyas Mohammed Khan Estate, Road#1, Banjara Hills, Hyderabad-34, Telangana, 040-43728111. Email: investors@virinchi.com, www.virinchi.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి విరించి లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో ఈక్విటీ షేర్‌డేటా మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.06.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,428.47	7,629.77	7,300.81	15,058.24	15,354.40	30,483.21
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	160.67	16.88	14.86	177.55	404.05	1,743.99
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	160.67	16.88	14.86	177.55	404.05	1,743.99
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	16.71	104.84	147.12	121.55	588.10	1,347.57
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	22.87	110.81	152.41	133.68	598.71	1,370.35
6	ఈక్విటీ వాటా మూలధనం	10,179.73	10,101.95	9,091.70	10,179.73	9,091.70	9,396.26
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	1. బేసిక్	0.02	0.11	0.17	0.13	0.68	1.53
	2. డైల్యూటెడ్	0.02	0.11	0.14	0.13	0.65	1.44

గమనికలు :

1. 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం &అర్ధ సంవత్సరానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 06 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. ఈ ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉంటాయి.
2. ప్రధాన కంట్రిబ్యూషన్ సబ్సిడరీ కంపెనీ అనగా విరించి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, కెసాఫ్ట్ సిస్టమ్స్ ఐఎన్‌సితోకలిపి అన్ని సబ్సిడరీల ఫలితాలలోకలిపి కన్సాలిడేటెడ్ ఫలితాలు కలవు.
3. కంపెనీ మరియు దీని సబ్సిడరీల ఆపరేట్స్ అనగా 4 మేజర్ సెగ్మెంట్స్ అనగా సాస్ బిజినెస్ ఇన్ ఫిన్‌టెక్ డొమైన్, ఐడిసి & ఐటి సర్వీసెస్, హెల్త్ కేర్ సర్వీసెస్ మరియు పేమెంట్ & క్రెడిట్ సర్వీసెస్‌ను నిర్వహిస్తున్నది.
4. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసిక ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.virinchi.com పై అందుబాటులో ఉంటాయి.
5. కంపెనీ యొక్క స్టాండ్అలోన్ ఫైనాన్షియల్ సమాచారం దిగువ విధంగా ఉన్నది.

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.06.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	3734.04	3772.82	3247.08	7506.86	6817.01	14300.65
పన్నుకు ముందు లాభం	576.40	531.56	41.22	1107.96	380.19	1365.14
కాలవ్యవధి కొరకు లాభం	554.80	546.47	72.51	1101.27	376.27	1108.09

For Virinchi Limited
సం/-
ఎం.వి. శ్రీనివాస రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 00816334

తేది: 06-11-2024
ప్రదేశం: హైదరాబాద్

మహారాష్ట్రలో రెబల్స్ బెడద

ఇరు పక్షాలకూ తలనొప్పులు | విజయావకాశాలు దెబ్బతింటాయేమోనని ఆందోళన





ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార, ప్రతిపక్ష కూటములను రెబల్స్ కలవరపెడుతున్నారు. ఈ నెల 20న జరగబోయే ఎన్నికలలో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంబీఏ) నుండి యాభై మంది తిరుగుబాటు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అధికార అభ్యర్థులకు మద్దతుగా నామినేషన్లను ఉప సంహరించుకోవాలంటూ వీరికి నచ్చచెప్పేందుకు ఆయా పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయినప్పటికీ ఈ రెండు పక్షాలకూ రెబల్స్ ముప్పు తప్పేలా లేదు. మహాయుతి కూటమి పక్షాలకు చెందిన 26 మంది తిరుగుబాటు అభ్యర్థులు ఎన్నికల రంగంలో నిలిచారు. ఎంవీయూ నుండి కూడా 18 మంది రెబల్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఓ వైపు రెబల్స్ నుండి తలనెప్పులు ఇలా ఉంటే మరోవైపు మిత్రపక్షాల మధ్య కూడా ఆరు స్థానాలలో 'స్నేహపూర్వక పోటీలు' కొన సాగుతున్నాయి.

కొద్ది మంది మినహా మిగిలిన తిరుగుబాటు అభ్యర్థులంతా స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేశారు. కొన్ని స్థానాలలో వీరు ఆయా పార్టీల అధికార అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. అధికార కూటమిలో బీజేపీకి చెందిన 13 మంది షిండే సేన, ఎన్సీపీ అభ్యర్థులపై పోటీ చేస్తున్నారు. 12 మంది షిండే సేన రెబల్స్ బీజేపీ, ఎన్సీపీ అభ్యర్థులతో తలపడుతున్నారు. ఎన్సీపీకి రాజీనామా చేసిన సమీర్ భుజ్‌బల్ ఇండిపెండెంట్‌గా షిండే సేన సిట్టింగ్ ఎమ్మెల్యేపై పోటీకి దిగారు.

ఇక ప్రతిపక్ష శిబిరంలో ఐదుగురు కాంగ్రెస్ రెబల్స్ ఉద్ధవ్ సేన, ఎన్సీపీ (శరద్ పవార్)తో తలపడుతుండగా ఉద్ధవ్ సేన నుండి ఇద్దరు ఎన్సీపీ (శరద్)తోనూ, ఎన్సీపీ (శరద్) నుండి ఒకరు ఉద్ధవ్ సేనతోనూ ఢీకొంటున్నారు. పలు నియోజకవర్గాలలో ప్రతిపక్ష ఎంవీఏలో అంతర్గత తిరుగుబాట్లు జరుగుతున్నాయి. పార్టీ టిక్కెట్లు దక్కకపోవడంతో పలువురు నాయకులు ధిక్కార స్వరాన్ని వినిపిస్తున్నారు. అధికార అభ్యర్థుల తరఫున ప్రచారం కూడా చేయడం లేదు. వర్సోవాలో బీజేపీ, ఉద్ధవ్ సేన పార్టీలు రెండింటికీ తిరుగుబాటు అభ్యర్థుల సెగ తగిలింది. పండర్‌పూర్‌లో కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్) మధ్య స్నేహపూర్వక పోటీ జరుగుతోంది.

తిరుగుబాటు నేతలను బుజ్జగించేందుకు రెండు శిబిరాలు ప్రయత్నిస్తున్నాయి. పార్టీ పదవులు లేదా ఇతరత్రా పదవులు కట్టబెడతామని ఆశ పెడుతున్నాయి. ఎంతకీ దిగిరాని వారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించాయి. అయినప్పటికీ ఇంకా యాభై మంది రెబల్స్ అధికార అభ్యర్థులను ఢీకొంటున్నారు. ఈ నెల 4వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది.

ఉద్ధవ్, శరద్ పవార్‌లు రెబల్స్‌కు అల్టిమేటం జారీ చేసినప్పటికీ పెద్దగా ఫలితం కన్పించలేదు. మూడు స్థానాలలో పోటీ చేస్తున్న తిరుగుబాటు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకొని, ఎంవీఏలో చిన్న భాగస్వామ్య పక్షమైన పీడబ్ల్యూపీకి మద్దతు ఇస్తారని ఉద్ధవ్ చెప్పారు. కానీ కేవలం ఒక్క చోట మాత్రమే రెబల్ అభ్యర్థి నామినేషన్ వాపసు తీసుకున్నారు.

మహాయుతి కూటమిలో స్నేహపూర్వక పోటీలు కూడా కొనసాగుతున్నాయి. మొత్తంగా చూస్తే మహాయుతి కూటమి నుండి 26 మంది రెబల్స్‌గా పోటీలో దిగారు. షిండే సేనకు చెందిన ఏడుగురు బీజేపీపై, ఐదుగురు ఎన్సీపీపై పోటీ చేస్తున్నారు.

అలాగే బీజేపీకి చెందిన ఆరుగురు షిండే సేనపై, ఏడుగురు ఎన్సీపీపై పోటీలో నిలిచారు. ఎన్సీపీ నుండి ఒకే రెబల్ ఉన్నారు. ఈ కూటమిలో రెండు చోట్ల సేన, ఎన్సీపీ స్నేహపూర్వక పోటీలో ఉన్నాయి. ఎంవీఏ విషయానికి వస్తే 8 మంది తిరుగుబాటు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుండి నలుగురు ఉద్ధవ్ సేనపై, ఒకరు ఎన్సీపీ (శరద్)పై పోటీ చేస్తుండగా ఉద్ధవ్ సేన నుండి ఇద్దరు ఎన్సీపీ (శరద్) పైన, ఎన్సీపీ (శరద్) నుండి ఒకరు ఉద్ధవ్ సేన అభ్యర్థి పైన పోటీకి దిగారు. అంతర్గత తిరుగుబాట్ల విషయానికి వస్తే ఉద్ధవ్ సేన నుండి ఒకరు, ఎన్సీపీ నుండి ముగ్గురు, కాంగ్రెస్ నుండి ఆరుగురు అధికార అభ్యర్థులతో తలపడుతున్నారు. కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్) మధ్య ఒక చోట, పీడబ్ల్యూపీ, ఉద్ధవ్ సేన మధ్య ఒక చోట స్నేహపూర్వక పోటీలు జరుగుతున్నాయి.

రుణమాఫీ...ఉద్యోగ కల్పన

•ఎంఎస్‌పీపై సబ్సిడీ • అజిత్ ఎన్సీపీ ఎన్నికల వరాలు



ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలు విడుదల చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కూడా తన ఎన్నికల ప్రణాళికలో అనేక హామీలు గుప్పించింది. రైతుల రుణాలు మాఫీ చేస్తామని, పంటల కనీస మద్దతు ధరలపై 20 శాతం సబ్సిడీ అందజేస్తామని, పాతిక లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ముఖ్యమంత్రి మజ్హీ లడకీ బహిన్ పథకం మొత్తాన్ని రూ.1,500 నుండి రూ.2,100కు పెంచుతామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. పార్టీ పోటీ చేసే నియోజకవర్గాలకు సంబంధించి బారామతిలో ఆయన వేర్వేరు మ్యానిఫెస్టోలు కూడా విడుదల చేశారు. కొల్హాపూర్‌లో మంగళవారం జరిగిన మహాయుతి ప్రచార ర్యాలీని ఉద్దేశించి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రసంగిస్తూ లడకీ బహిన్ పథకం మొత్తాన్ని రూ.2,100కు పెంచుతామని ప్రకటించిన విషయం తెలిసిందే.

అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు నెలకు రూ.15,000 చొప్పున ఇస్తామని ఎన్సీపీ తన మ్యానిఫెస్టోలో చెప్పింది. ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే రైతులకు హెక్టారుకు రూ.25,000 సబ్సిడీ అందజేస్తామని, విద్యుత్ బిల్లులలో అందరికీ 30 శాతం తగ్గింపు ఇస్తామని, యువతకు పాతిక లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, శిక్షణ కాలంలో పది లక్షల మంది విద్యార్థులకు రూ.10,000 చొప్పున స్టయిఫండ్ అందిస్తామని కూడా ఎన్సీపీ హామీ ఇచ్చింది. తాము ఇచ్చిన హామీలపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, అవి రాష్ట్రానికి భారంగా మారతాయని చెబుతున్నాయని, కానీ తాము అధికారంలోకి వస్తే అంతకంటే ఎక్కువే ఇస్తామని నమ్మ బలుకుతున్నాయని అజిత్ విమర్శించారు. 'మేము ఇచ్చిన హామీలలో అనేకం అమలు చేయవచ్చు. మహారాష్ట్ర అభివృద్ధి చెందిన రాష్ట్రం. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు వనరులను పెంచుకోవాల్సి ఉంటుంది. బడ్జెట్‌ను రూపొందించే సమయంలో ప్రజలపై భారం పడకుండా ఖర్చును తగ్గించుకునే విషయంపై దృష్టి సారిస్తాము. ఈ పని చేస్తే హామీలు అమలు చేయవచ్చు' అని వివరించారు.

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహాయుతి విషయంలో సానుకూలంగా ఉన్నదని అజిత్ తెలిపారు. తాము చేపట్టిన పథకాలతో రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మబోరని ఆయన చెప్పారు.

20 ఏండ్లలో నాలుగు లక్షల మంది రైతుల ఆత్మహత్య

కొరవడిన కనీస మద్దతు ధర

పదేండ్లలో ఒక్క రైతుకూ రుణమాఫీ జరగలేదు : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ దావలే



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో 20 ఏండ్లలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారని, పదేండ్లుగా ఒక్క రైతుకు రుణమాఫీ జరగలేదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ దావలే వెల్లడించారు. 'ఎన్నికల్లో రైతులు ఎక్కడ ఉన్నారు?' అనే శీర్షికతో జాతీయ పత్రిక నిర్వహించిన పోల్ ఎరీనా సెషన్‌లో ఆయన రైతుల సమస్యలను లేవనెత్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పరాజయాన్ని ఎదుర్కొనేందుకు ప్రధాన కారణాల్లో రైతు అంశం కూడా ఒకటి అన్నారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి తగినట్టుగానే రాష్ట్రంలో బీజేపీ పట్ల రైతులు ఉన్నారని తెలిపారు.

"ఉల్లి, సోయాబీన్, పత్తి, చెరకు, పాల రైతుల ఆగ్రహం రాష్ట్రమంతటా వ్యాపించింది. కొన్నేండ్లుగా దేశంలోనే అత్యధిక సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న జాబితాలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండటం చాలా బాధాకరం. ఇది గర్వించదగిన విషయం కాదు. 20 ఏండ్లలో రాష్ట్రంలో కనీసం 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు" అని దావలే తెలిపారు. మహారాష్ట్రలో ఒకప్పుడు సోయాబీన్‌ను క్వింటాల్‌కు రూ.11 వేలకు విక్రయించేవారని, బీజేపీ ప్రభుత్వం సోయాబీన్ దిగుమతి ప్రారంభించడంతో ఆ ధర రూ.4,000కు పడి పోయిందన్నారు.

సోయాబీన్ క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.4,892గా కేంద్రం నిర్ణయించిందని, దీని వల్ల దాదాపు రూ.6,000 నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పత్తికి కూడా ఇదే తరహాలో కనీస మద్దతు ధరను రూ.7,100 నుంచి రూ.7,500 మధ్య నిర్ణయించడంతో క్వింటాల్‌కు దాదాపు రూ.6,000 ఆదారం నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు, పాడి పరిశ్రమలు సైతం నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతంలో పాడిరైతులు లక్షల్లో ఉన్నారని, లీటరు పాలకు ఒకప్పుడు రూ.34 ఉండగా, ఇప్పుడు రూ. 24కు పడిపోయిందని తెలిపారు. ఉల్లి ఎగుమతిపై నిషేధం ఉండడంతో ఆ రైతుల పరిస్థితి దయనీయంగా మారిం దన్నారు. గుజరాత్ నుంచి ఉల్లి ఎగుమతికి అనుమతిచ్చిన కేంద్రం.. ఈ ప్రాంతానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. టమాటో రైతుల పరిస్థితి ఈ కోవలోనే ఉందని చెప్పారు. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలనే అనుసరిస్తోందని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలు ఉన్న చోట రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన నుంచి కూడా లబ్ది చేకూరడం లేదన్నారు. రాష్ట్రంలో రూ.7,000 కోట్ల నీటిపారుదల కుంభకోణానికి మహాయుతి ప్రభుత్వంలోని పెద్ద నాయకులే బాధ్యులని దుయ్యబట్టారు.

బాలురకూ ఉచిత విద్య

- ధారవి ప్రాజెక్టును రద్దు చేస్తాం
- ఉద్ధవ్ సేన ఎన్నికల హామీలు



ముంబయి : మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం ఉద్ధవ్ ఠాక్రే గురువారం తమ పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. బాలురకు ఉచిత విద్య అందిస్తామని, నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచు తామని, ధారవి పునరభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేస్తామని అందులో హామీ ఇచ్చారు. ఇవి చాలా వరకూ మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) ఇచ్చిన హామీలలో భాగమేనని ఉద్ధవ్ చెప్పారు. అయితే కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఉద్ధవ్ సేన, శరద్ పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్ భాగస్వామ్య పక్షాలుగా ఉన్న ఎంవీఏ కూడా తన మ్యానిఫెస్టోను ప్రకటిస్తుం దని అన్నారు. ప్రభుత్వ విధానంలో భాగంగా బాలికలు ఇప్పటికే ఉచిత విద్యను పొందు తున్నారని, తాము అధికారంలోకి వస్తే బాలురకు కూడా ఆ అవకాశం కల్పి స్తామని ఉద్ధవ్ హామీ ఇచ్చారు. నిత్యావసరాల ధరలను ఎంవీఏ అదుపులో ఉంచు తుందని ఉద్ధవ్ చెప్పారు. ధారవి పునరభివృద్ధి ప్రాజెక్టుపై మాట్లాడుతూ దానిని రద్దు చేస్తామని, అది ముంబయిపై అనేక ప్రతికూల ప్రభావాలు చూపుతుందని తెలిపారు. వేగవంతంగా జరుగు తున్న పట్టణీకరణను దృష్టిలో పెట్టు కొని రాష్ట్రానికి, ముంబయికి హౌసింగ్ విధా నాన్ని రూపొందించు కోవాల్సిన అవ సరం ఉన్నదని అభిప్రాయ పడ్డారు. ఉద్యోగ కల్పనకు తమ పార్టీ కృషి చేస్తుందని ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు.

కొత్త టీచర్లకు జీతాల కష్టాలు?

గతనెల 10న ఉద్యోగంలో, 16న పాఠశాలల్లో చేరిక

- రెండూ ఒకే తేదీ ఉండాలంటున్న ట్రెజరీ అధికారులు
- ఇంకా ఉద్యోగి గుర్తింపు కార్డులు ఇవ్వని ప్రభుత్వం
- ప్రాన్‌కు దరఖాస్తు చేసుకోని ఉపాధ్యాయులు



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయి. కానీ డీఎస్సీ-2024 ద్వారా ఇటీవల ఉద్యోగంలో చేరిన కొత్త ఉపాధ్యాయులకు మాత్రం ఇంకా జీతాలు రాలేదు. గతనెల పదో తేదీన ఉద్యోగంలో చేరినా ఇంత వరకు జీతం రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకు ఉద్యోగి గుర్తింపు కార్డులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. దీంతో ఆ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు వచ్చేదెప్పుడు? అంటూ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 29న విడుదల చేసిన విషయం తెలిసిందే. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. గతనెల తొమ్మిదిన ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా 10,006 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు నియామకపత్రాలను అందుకున్నారు. అదేనెల 10,11 తేదీల్లో డీఈవో కార్యాలయాల్లో వారు రిపోర్టు చేశారు. 16న కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు కేటాయిస్తూ డీఈవోలు వారికి ఉత్తర్వులిచ్చారు. అదే తేదీన కొత్త టీచర్లు విధుల్లో చేరారు. గతనెల పదిన డీఈవోలకు రిపోర్టు చేయడంతో ఉద్యోగంలో చేరినట్టుగా భావించి అదే తేదీ నుంచి జీతాలు చెల్లిస్తామంటూ పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. అందుకనుగుణంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొత్త ఉపాధ్యాయులందరూ గతనెల పదో తేదీ నుంచి జీతాలు వస్తాయని ఆశించారు. కానీ ట్రెజరీ అధికారులు మాత్రం అభ్యంతరం చెప్తున్నారు. ఉద్యోగంలో చేరిన తేదీ, పోస్టింగ్ తీసుకుని పాఠశాలల్లో చేరిన తేదీ ఒకటే ఉండాలని అంటున్నారు. రెండు వేర్వేరు తేదీలుండడం నిబంధనలకు విరుద్ధమని చెప్తున్నారు. ఇంకోవైపు వారికి ఉద్యోగి గుర్తింపు కార్డులను కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. గుర్తింపు కార్డు రానందున పర్మినెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్ (ప్రాన్)కు దరఖాస్తు చేసుకోలేదు. ఇలా ఒకదానికొకటి సంబంధం ఉండడంతో కొత్త ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. 'ఈ విషయం నా దృష్టికి వచ్చింది. పాఠశాలలో చేరిన తేదీ ప్రకారమే గుర్తింపు కార్డును తీసుకోవాలి. ఉద్యోగంలో చేరిన గతనెల పదో తేదీ నుంచి జీతాలు చెల్లించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం దస్త్రాన్ని రూపొందించి పంపుతాం. ప్రభుత్వ ఆదేశాలు జారీ చేస్తుంది.' అని నరసింహారెడ్డి తెలిపారు. అయితే ఈనెల 25 వరకు ఉద్యోగి గుర్తింపు కార్డు పొందకపోతే ప్రాన్‌కు దరఖాస్తు చేయడానికి అవకాశం లేదు. ప్రాన్ నెంబర్ ఉంటేనే ట్రెజరీ అధికారులు జీతాలు చెల్లిస్తారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దృష్టిసారించి కొత్త ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆర్‌జి కర్ హత్యాచారం కేసు

•బెంగాల్ వెలుపలకు బదిలీకి సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ : ఆర్‌జి కర్ హత్యాచారం కేసును పశ్చిమ బెంగాల్ వెలుపలకు బదిలీ చేయడానికి సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. 'కేసు విచారణ ప్రారంభించండి. పశ్చిమ బెంగాల్ వెలుపలకు మేం బదిలీ చేయం. అది మన సొంత న్యాయవ్యవస్థపైనే అనుమానాలకు తావు ఇస్తుంది' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ స్పష్టం చేశారు. కేసును బెంగాల్ వెలుపలకు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న ఈ కేసు విచారణను పక్కదారి పట్టించడానికి లేదా విచారణను జాప్యం చేయడానికి ఒక ఎత్తుగడగా భావించవచ్చునని సుప్రీంకోర్టు పేర్కొంది. 'విచారణను ఆగిపోనివ్వం. విచారణ ఆగిపోవాలని కోరుకుంటున్నవారు కూడా ఉన్నారని మాకు తెలుసు' అని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. గతంలో మణిపూర్ వంటి కేసుల్లో విచారణను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేసిన ఉదాహరణలు ఉన్నాయని, అయితే ఇప్పుడదని అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో నిజాలను వెలికితీసేందుకు అన్ని సాక్ష్యాలు ఉన్నాయని, సెషన్స్ జడ్జి అభియోగాలను మార్చే అధికారం ఉన్న సీనియర్ జ్యుడిషియల్ అధికారి అన్ని సీజేఐ స్పష్టం చేశారు. 'దర్యాప్తు కొనసాగుతుందని సిబిఐ స్పష్టం చేసింది. మరిన్ని ఆధారాలు ఉంటే, సీబీఐ అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేస్తుంది. సుప్రీంకోర్టు ఈ విషయాల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు, సెషన్స్ జడ్జి ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు' అని సీజేఐ తెలిపారు. అలాగే ఈ కేసులో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైనా సిబిఐ విస్తృతంగా దర్యాప్తు జరుపుతోందని ఆ సంస్థ నివేదిక తెలియజేసిందని సీజేఐ పేర్కొన్నారు. కాగా, ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్, ఆస్పత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై హత్యాచారం కేసును ఈ నెల 11 నుంచి రోజువారీ ప్రాతిపదికన కొల్‌కతా సెషన్స్ కోర్టు విచారించనుంది. ఈ నెల 4న ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌పై అభియోగాలు నమోదు చేసే ప్రక్రియ పూర్తయింది.



రేవంత్‌కు బర్త్‌డే కానుక

ఒడిశాలో సైకత శిల్పాన్ని వేయించిన మెట్టుసాయి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టుసాయికుమార్ సీఎంకు గుర్తుండిపోయేలా ఓ కానుకను ఇచ్చారు. సైకత శిల్పాలకు పేరొందిన ఒడిశాలోని పూరి బీచ్‌లో బుధవారం రేవంత్ సైకత శిల్పాన్ని వేయించి.. ఆయనకు బర్త్‌డే గిఫ్ట్ అందజేశారు. సైకత శిల్పం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. రేవంత్ అభిమానులు సైతం ఈ శిల్పాన్ని ప్రశంసిస్తున్నారు.

దేశ వ్యాప్తంగా

రూ. 558 కోట్ల విలువైన ఆస్తులు జప్తు

- మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు
- ఓటర్లకు తాయిలాలిచ్చేందుకు తరలిస్తుండగా స్వాధీనం
- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి



న్యూఢిల్లీ : మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో జరిగే ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లకు తాయిలాలు అందించేందుకు తీసుకెళ్తున్న కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నాయి. ఇప్పటి వరకూ రూ. 558 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాలు, ఉచిత వస్తువులను నిఘా ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. మొత్తం స్వాధీనం చేసుకున్న వాటిలో నగదు రూ.92.47 కోట్లు. రూ.52.76 కోట్ల విలువైన మద్యం, రూ.68.22 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.104.18 కోట్ల విలువైన లోహాలు, రూ.241.02 కోట్ల విలువైన ఉచిత తాయిలాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. మహారాష్ట్రలో జప్తులు రూ. 280 కోట్లకు చేరుకోగా, జార్ఖండ్‌లో రూ. 158 కోట్లకు చేరుకున్నాయి. గత ఎన్నికల్లో ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 3.5 రెట్లు పెరిగినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.

జాబ్ క్యాలెండర్ అమలు కష్టమే?

- ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వుల తర్వాతే నియామకాలు
- నోటిఫికేషన్లు ఆపాలంటూ టీజీపీఎస్సీకి సర్కారు మౌఖిక ఆదేశం
- అక్టోబర్‌లో విడుదల కాని మరో గ్రూప్-1 నోటిఫికేషన్
- ఆందోళనలో నిరుద్యోగ అభ్యర్థులు



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీ వేదికగా ఈ ఏడాది ఫిబ్రవరి రెండున ప్రకటించింది. వివిధ శాఖల్లో పోస్టుల భర్తీ కోసం 20 రకాల నోటిఫికేషన్లకు సంబం ధించిన వివరాలను పొందుపర్చింది. నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో వివరించింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చినమాట ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించామని ప్రభుత్వం ఆర్భాటంగా వెల్లడించింది. కానీ అందులో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నోటిఫి కేషన్లను మాత్రం విడుదల చేయడం లేదు. అక్టోబర్‌లో మరో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ప్రకటించింది. అక్టోబర్‌లో నోటిఫికేషన్ జారీ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రిలిమ్స్, జులైలో మెయిన్స్ రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపింది.

కానీ ఇంత వరకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేయకపోవడం గమనార్హం. ఇంజినీరింగ్ కేటగిరీ సర్వీసులకు సంబంధించి గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పినా అది కార్యరూపం దాల్చలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లను విడుదల చేయకపోవడం పట్ల నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నోటిఫికేషన్లు ఆలస్యమయ్యే అవకాశం

ఎస్సీ వర్గీకరణ అమలుకు అనుకూలంగా ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ఆ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించింది. అవసరమైతే ఆర్డినెన్స్ తెచ్చి ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అందులో భాగంగా గతనెల 12న ఎస్సీ వర్గీకరణను అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. 60 రోజుల్లో సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఆ నివేదిక వచ్చిన తర్వాత దానిపై న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు న్యాయ నిపుణులు పరిశీలిస్తారు. అనంతరం మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తీసుకుని ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసే అవకాశమున్నది. అప్పటి వరకు ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లను జారీ చేయొద్దంటూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)కి ప్రభుత్వం మౌఖికంగా ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. దీంతో రాష్ట్రంలో ఉద్యోగాల నియామకాల కోసం నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ ప్రకారం అమలు కావడం కష్టమేనని తెలుస్తున్నది.

'ఓటుకు-నోటు' కేసు విచారణ

- రెండు వారాలు వాయిదా

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు-నోటు' కేసుకు సంబంధించిన పిటిషన్లపై విచారణను సర్వోన్నత న్యాయస్థానం రెండు వారాల పాటు వాయిదా వేసింది. ఈ కేసు నుంచి తనను తప్పించాలని జెరూసలేం మత్తయ్య గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో ఆయనకు ఊరట లభించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 2016, జూలై 6న తెలంగాణ ఏసీబీ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్ గురువారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.ఆర్. గవాయి, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్, ప్రతివాది తరఫున ఎ.ఒ.ఆర్ ప్రియాంక ప్రకాశ్ హాజరయ్యారు. కొంత సమయం కావాలని ఇరు పక్షాలు ధర్మాసనానికి విజ్ఞప్తి చేయడంతో రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది. ఈ నెల 26న ఈ కేసు మరోసారి సుప్రీంకోర్టు ధర్మాసనం ముందుకు వచ్చే అవకాశం ఉంది.

కార్మికవర్గాన్ని పోరుబాటకు నెట్టే ట్రంప్ గెలుపు!

సంపాదకీయం

అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ గెలిచాడు. గురువారం రాత్రి వరకు 87శాతం ఓట్ల లెక్కింపు జరిగే సమయానికి 538 ఎలక్ట్రరల్ ఓట్ల కాలేజీ స్థానాలలో ట్రంప్ 295 చోట్ల, కమలాహారిస్ 226 చోట్ల గెలుపు లేదా ఆధిక్యంలో ఉన్నట్లు తేలింది. ట్రంప్ గెలుపు ఖాయంగా మారినప్పటికీ లెక్కింపు ఇంకా పూర్తి కాలేదు. అందువలన ఎన్నికల ఫలితాల గురించి ఎవరు చెప్పినా ప్రాథమిక పరిశీలన మాత్రమే. పూర్తి సమీక్షకు ఇంకా వ్యవధి పడుతుంది. గెలిచిన వారిని వీరులు శూరులు అని పొగడటం మీడియాలో సహజంగా జరిగేదే ! ఇప్పుడూ అదే జరుగుతోంది. ఇప్పటి వరకు వెల్లడైన వివరాలను బట్టి ప్రధాన అభ్యర్థులిద్దరికీ గత ఎన్నికల కంటే ఓట్లు తగ్గాయి. ట్రంప్‌కు ఇరవై లక్షలు, కమలకు కోటీ 30 నుంచి నలభై లక్షల వరకు తగ్గుతాయని అంచనా. దీన్ని బట్టి డెమోక్రటిక్ పార్టీ ఓడిందో రిపబ్లికన్ పార్టీ గెలిచిందో ఎవరికి వారు అర్థం చేసుకోవచ్చు. గత ఎన్నికల్లో జోబైడెన్‌కు 8.128కోట్ల ఓట్లు రాగా ట్రంప్‌కు 7.422 కోట్లు వచ్చాయి. ఈసారి 87శాతం లెక్కింపు పూర్తయ్యే సమయానికి ట్రంప్‌కు 7.26 కోట్లు, కమలకు 6.79కోట్ల ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి డెమోక్రటిక్ పార్టీ పట్ల ఓటర్లు ఎంతగా అనాసక్తితో ఉన్నారో స్పష్టమైంది. ఇదే ట్రంప్ గెలిచేందుకు తోడ్పడింది తప్ప మరొకటి కాదు.

> గతంలో ట్రంప్ అమెరికా కార్పొరేట్లకు అనుకూలంగా చైనాతో వాణిజ్య యుద్ధానికి తెరతీశాడు.దాన్ని బైడెన్ కొనసాగించాడు. ఇప్పుడు ట్రంప్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశాలే ఉన్నాయి. నరేంద్రమోడీకి ట్రంప్ స్నేహితుడు గనుక మనదేశానికి ఒరగబెడతాడని కొందరు చెబుతున్నారు. గతంలో అలాంటి ఆచరణ లేదు. అంతర్గతంగా ప్రాజెక్టు 2025 పేరుతో రూపొందించిన కార్పొరేట్ అజెండాను అమలు చేయించేందుకే డాలర్ల మూటలతో ట్రంప్ వెనుక వారంతా నిలిచారన్నది స్పష్టం.



రెండు పార్టీల తరపున కార్పొరేట్ శక్తులు తారసిల్లాయి. ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన ఎలన్ మస్క్, అతగాడి పూర్వపు ట్విటర్ ప్రస్తుత 'ఎక్స్' సామాజిక మాధ్యమం ట్రంప్ గెలుపులో ఒక ప్రధాన పాత్ర పోషించటాన్ని చూసిన వారు ఇద్దరు కార్పొరేట్‌లు ఈ ఎన్నికల్లో గెలిచినట్లు వ్యాఖ్యానించటం సబబే. ట్రంప్‌ను ఎందుకు ఓడించాలో డెమోక్రాట్లు గట్టిగా చెప్పారు తప్ప తమను ఎందుకు గెలిపించాలో ఓటర్లకు నచ్చచెప్పలేకపోయారని కొందరు చెబుతున్నారు. ఈ కారణంగానే సానుకూలంగా ఉన్నవారు కూడా ఓటింగ్‌కు రాలేదని చెప్పవచ్చు.2018 తరువాత జరిగిన అన్ని జాతీయ ఎన్నికలలో ట్రంప్ ముందుకు తెచ్చిన అజెండాకు వ్యతిరేకంగా ఓటు చేసిన అమెరికన్లు ఇప్పుడు నిరాసక్తత వ్యక్తం చేయటం ఒక విధంగా ఆందోళన కలిగించే పరిణామమే. జోబైడెన్ విఫల విధానాలు, కార్మిక వర్గాన్ని వదిలి కార్పొరేట్లు, ముఖ్యంగా ఆయుధ కంపెనీల యజమానుల సేవలో తరించటం, ఈ ఎన్నికల్లో కూడా ట్రంప్‌తో పోటీ పడి తాము కూడా పన్నురేటు తగ్గిస్తామని చెప్పటం వంటి అనేక అంశాలు డెమోక్రాట్ల మద్దతుదార్లను నిరాశకు గురి చేశాయి. అమెరికాలో పన్ను రేటు తగ్గించటం అంటే కార్పొరేట్లకు దోచిపెట్టడం, ఆ మేరకు కార్మికవర్గానికి సామాజిక భద్రతా పథకాలకు కోత పెట్టటం లేదా భారాలు మోపటం తప్ప మరొకటి కాదు. గత నాలుగేండ్లలో నిజవేతన పెరుగుదల స్తంభన లేదా తిరోగమనం, ధరల పెరుగుదలతో జనం సతమతమౌతున్నారు. ఈ అసంతృప్తిని ట్రంప్ తన వాగాడంబరంతో సొమ్ము చేసుకున్నాడు.

అమెరికన్లు యుద్ధాల పట్ల విసిగి ఉన్నారు. అందుకే తనకు అధికారమిస్తే యుద్ధాలను అపుతానని ట్రంప్ చెప్పాడు.సాంప్రదాయకంగా డెమోక్రాట్లకు ఓటు వేసే అరబ్బు జాతీయులు ఈసారి ట్రంప్‌కు వేశారన్న వార్తలు వచ్చాయి. పాలస్తీనాలోని గాజా, పశ్చిమగట్టు, లెబనాన్, ఎమెన్, ఇరాన్‌పై దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని జోబైడెన్ నిస్సిగ్గుగా బలపరచటమే గాక ఆయుధాలు, నిధులు కూడా పెద్ద ఎత్తున అందచేస్తున్న పూర్వరంగంలో ట్రంప్ మీద ఇష్టం ఉన్నా లేకున్నా జోబైడెన్ మీద వ్యతిరేకతతో ఓట్లు వేసినట్లు చెప్పవచ్చు. నిజానికి ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇజ్రాయిల్ దుర్మార్గాలకు మద్దతు, పలుచోట్ల ఉద్రిక్తతలను రెచ్చగొట్టటం యుద్ధాలకు మద్దతివ్వటం తప్ప వ్యతిరేకించిన దాఖలాలు లేవు. లాటినోలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారని, వర్ణ వివక్షకు గురయ్యే ఆఫ్రో-అమెరికన్లు కూడా కొందరు ట్రంప్‌కు ఓటువేశారని,అబార్షన్లను వ్యతిరేకించే రిపబ్లికన్లకు మహిళలు ఎందుకు ఓట్లు వేశారన్నది పరిశీలించాల్సి ఉంది.

గతంలో ట్రంప్ అమెరికా కార్పొరేట్లకు అనుకూలంగా చైనాతో వాణిజ్య యుద్ధానికి తెరతీశాడు.దాన్ని బైడెన్ కొనసాగించాడు. ఇప్పుడు ట్రంప్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశాలే ఉన్నాయి.నరేంద్రమోడీకి ట్రంప్ స్నేహితుడు గనుక మనదేశానికి ఒరగబెడతాడని కొందరు చెబుతున్నారు.

గతంలో అలాంటి ఆచరణ లేదు. అంతర్గతంగా ప్రాజెక్టు 2025పేరుతో రూపొందించిన కార్పొరేట్ అజెండాను అమలు చేయించేందుకే డాలర్ల మూటలతో ట్రంప్ వెనుక వారంతా నిలిచారన్నది స్పష్టం. దాని అమలుకు పూనుకుంటే మరోసారి అమెరికాలో వాటికి వ్యతిరేకంగా కార్మికవర్గం వీధుల్లోకి రావటం అనివార్యం. అది ఏ రూపంలో ఉంటుందన్నది జనవరిలో ట్రంప్ ముందుకు తెచ్చే అజెండాను బట్టి ఉంటుంది. డెమోక్రాట్ల మీద అసంతృప్తితో ఓటింగ్‌కు రాని కార్మికవర్గం ట్రంప్ దాడిని చూస్తూ ఊరుకోదు.

జార్ఖండ్‌లో బీజేపీ 'విద్వేష' వ్యూహం!



ఏదో రకంగా ఎన్నికల్లో గెలవడం, అధికారాన్ని చేజిక్కించుకోవడం బీజేపీ లక్ష్యం. దాని కోసం ప్రజలను చీల్చడానికి, వారి మధ్య ఘర్షణలు సృష్టించడానికి కూడా ఆ పార్టీ వెనకాడదన్నది ఇప్పటికే నిరూపితమైన సత్యం! మెజార్టీ ప్రజలను ఆకట్టుకోవడానికి ఒకవైపు తీవ్ర హిందుత్వాన్ని ముందుకు తీసుకొస్తూ, క్షేత్ర స్థాయిలో అవసరాలను బట్టి మనువాదాన్ని, కులతత్వాన్ని ఆశ్రయిస్తుంది. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలతో పాటు, వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఆ విద్వేష విషవ్యూహాన్నే జార్ఖండ్ ఎన్నికల్లో సైతం బీజేపీ అనుసరిస్తోంది. రాష్ట్ర జనాభాలో 26శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉన్న గిరిజనుల ఓట్లను గంపగుత్తుగా దండుకోవడమే లక్ష్యంగా బీజేపీ నేతల ఈ విష ప్రచారం సాగుతోంది. ఈ రాష్ట్రంలోని 81 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 28 స్థానాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు అయ్యాయంటే ఆదివాసీ ఓట్ల ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు

2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు బీజేపీని తిరస్కరించారు. అప్పటి నుండి ఈ రాష్ట్రంపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. మైనార్టీలను ప్రత్యేకించి ముస్లింలను బూచిగా చూపి గిరిజనుల్లో భయోత్పాతాలను రెచ్చగొట్టే యత్నాలు చేస్తోంది. బంగ్లాదేశ్ నుండి పెద్ద ఎత్తున చొరబాట్లు జరుగుతున్నాయని, దీని కారణంగా ఆదివాసీల భూములు, వనరులు ప్రమాదంలో పడతాయన్న ప్రచారాన్ని కొన్ని సంవత్స రాలుగా ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేస్తున్నాయి. దీన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేయడంతో హైకోర్టు జోక్యం చేసుకుని ఈ ప్రచారంలోని నిజానిజాలను తేల్చడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ విచారణ కొనసాగుతోంది. అయినా ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి ఈ విషయాన్ని ప్రస్తావించారు. ముస్లింలను చొరబాటుదారులుగా చిత్రీకరించడంతో పాటు వారు గిరిజనుల ఆహారాన్ని, కుమార్తెలను అపహరిస్తున్నారని చెప్పారు. దేశ ప్రధాని ఇలా మాట్లాడటం ఎంత దిగజారుడుతనం? ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న కపట వ్యూహం తప్ప దీనిలో మరేదైనా ఉందా? ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా? హోంమంత్రి అమిత్‌షా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్‌లతో పాటు పలువురు ఇతర నాయకులదీ విద్వేషపు బాటే! ఇంతమంది, ఇంత బహిరంగంగా మత విద్వేషాలను రెచ్చగొడుతున్నా ఘనత వహించిన ఎన్నికల కమిషన్‌కు మాత్రం ఇవేమి పట్టడం లేదు. సుమోటోగా తీసుకోవాలని ఈసికి ఫిర్యాదులు అందినా మౌనంగా ఉండటం దిగ్భ్రాంతికరం.

ఎన్నికల వేళ ఏకరూప పౌరస్మృతి (యునిఫాం సివిల్ కోడ్-యుసిసి)ని బీజేపీ తెరమీదకు తీసుకురావడం మరింత వివాదాస్పదంగా మారింది. కేంద్ర మంత్రి అమిత్ షా విడుదలచేసిన 'సంకల్ప పత్ర'లో తాము గెలిస్తే రాష్ట్రంలో యుసిసిని అమలు చేస్తామని, అయితే, దాని నుండి గిరిజనులను మినహాయిస్తామని బీజేపీ పేర్కొంది. 'ఒకే దేశం..ఒకే చట్టం.. ఒకే ఎన్నికలు..' అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు, ఆ పార్టీ నేతలందరూ ఊదరగొడుతుండగా, జార్ఖండ్‌లో యుసిసి నుండి గిరిజనులను మినహాయిస్తామని చెప్పడం బీజేపీ కపట నాటకాన్ని బయటపెడుతోంది. ప్రజలను కులం, మతం ప్రాతిపదిక విభజించి రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలన్న బీజేపీ ఆలోచన ధోరణికి ఈ ప్రకటన నిలువెత్తు నిదర్శనం. సమాజంలో అన్ని విధాలుగా వెనకబడి, తమవైన సొంత సంస్కృతి, సాంప్రదాయాలు కలిగి ఉన్న గిరిజనులకు యుసిసి నుండి ఇటువంటి మినహాయింపు ఇవ్వాల్సిందే! జార్ఖండ్‌లోని గిరిజనులకే కాదు, దేశమంతా ఇటువంటి విభిన్న సాంప్రదాయాలు కలిగిన వారు ఎందరో ఉన్నారు. అందులోనూ సామాజిక వివక్ష, ఆర్థిక వెనుకబాటుతనం, విభిన్న తెగల ఆచారాలు, సంస్కృతులను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఏకరూప పౌరస్మృతిని రుద్దడం సరికాదు. సున్నితమైన ఇటువంటి అంశాన్ని రాజకీయ స్వప్రయోజ నాల కోసం వాడుకోవడం బీజేపీ దివాళాకోరుతనానికి నిదర్శనం. చైతన్యవంత మైన జార్ఖండ్ ప్రజలు, ముఖ్యంగా దళితులు, మహిళలు, మైనార్టీలు, గిరిజనులు ఈ కుతంత్రాలను అర్థం చేసుకుని సమిష్టిగా తిప్పికొడతారని ఆశిద్దాం.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

సుప్రీంలోనే 'దైవాధీనం తీర్పు'లయితే - ప్రజలేం కావాలి?




డాక్టర్ దేవరాజు మహారాజు

"మా ముందు కొన్ని సంక్లిష్టమైన, సున్నితమైన కోర్టుకేసులు వచ్చినపుడు తీర్పు ఎలా ఇవ్వాలో మాకు అంతు పట్టదు. అలా ఈ దేశంలో చాలాకాలంగా నానుతూ వస్తున్న బాబ్రీ మసీదు కేసు నాముందు మూడు నెలలుగా ఉన్నప్పుడు - నాకు ఎటూ పాలుపోలేదు. అప్పుడు నేను దేవుడి ముందు కూర్చుని ప్రార్థించాను. దీనికో పరిష్కారం చూపమని అర్థించాను. చివరకు ఆ భగవంతుడే నాకొక దారిచూపాడు. ఆయన కరుణాకటాక్షంతోనే నేను బాబ్రీ మసీదు తీర్పు రాయగలిగాను" - అని బాహాటంగా బహిరంగ సభలో సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ యశ్వంత్ చంద్రచూడ్ ప్రకటించారు. ప్రకటించారు సరే, కానీ- ఆ ప్రకటన ఈదేశ జన బాహుళ్యాన్ని భయకంపితుల్ని చేసింది. తీర్పులు-ఈ దేశ రాజ్యాంగం ప్రకారం, ఇక్కడ అమలవుతున్న చట్టాలను అనుసరించి కదా న్యాయమూర్తులు తీర్పుఇవ్వాలీ? మరి ఇదేమిటీ? దేవుడి ఆదేశానుసారం ఒక 'దైవాధీనం తీర్పు'నిచ్చానని స్వయంగా సీజేఐ, డి.వై. చంద్రచూడ్ అలా ఎందుకు చెప్పుకున్నారూ? ఆయనకు ఏమైందీ? వాస్తవ ప్రపంచంలోంచి ఆయన భ్రమల్లోకి జారుకున్నారా? సుప్రీంకోర్టు పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఈ దేశ ప్రజలకున్న నమ్మకాన్ని అలా ఎందుకు బద్దలు కొట్టారు?

2024 నవంబర్ రెండోవారంలో పదవీ విరమణ చేయడానికి కొన్ని వారాల ముందు తన స్వగ్రామం - పూణేలోని ఖేడ్ తాలూకా కన్హర్‌సర్ గ్రామంలో ఒక బహిరంగసభలో తన గ్రామస్తులను ఉద్దేశించి చీఫ్ జస్టిస్ మాట్లాడిన మాటలవి. ఆ రకంగా ఆయన తనను తాను దిగజార్చుకున్నారు. సుప్రీంకోర్టు స్థాయిని దిగజార్చారు. అంతే కాదు, దేశ రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్న విషయాన్ని కూడా తేటతెల్లం చేశారు. 16వ చీఫ్ జస్టిస్ అయిన యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ కుమారుడు ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ 50వ చీఫ్ జస్టిస్ అయ్యారు ఢిల్లీ విశ్వ విద్యాలయం, కేంబ్రిడ్జి హార్వర్డ్ లా స్కూల్‌లో విద్యనభ్యసించారు. అనేక ఉన్నత పదవులు నిర్వహించిన తర్వాత 2022 నుండి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా సుదీర్ఘకాలం కొనసాగారు.

2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ దేశ ప్రధాని నరేంద్రమోడీ తనకూ తన తల్లికి బయలాజికల్‌గా సంబంధం ఉన్నట్టు లేదని- నేరుగా ఆ భగవంతుడే తనను ఈ పవిత్ర భారతావనికి పంపించాడని ప్రకటించు కున్నారు. ఏం సామాన్యుల్ని కాల్చుకుతింటూ, కార్పోరేట్లను బతికించమని, బలిపించమనీ పంపించాడా? పైగా తానొక భగవత్ స్వరూపుడని తన అంధ భక్తులతో పొగిడించుకున్నారు కూడా! ఇవన్నీ కాకుండా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఇంటికి పరుగెత్తుకెళ్లి, అక్కడ ఆయన ఇంట్లో గణేష్‌పూజ చేసి వచ్చారు. ప్రధాని, చీఫ్ జస్టిస్ ఇద్దరూ హిందు వులమని, దైవభక్తి గలవారమని బాహాటంగా చెప్పుకున్నట్లయ్యింది. తాము భ్రమల్లో బతుకుతున్నామని కూడా దేశ ప్రజలకు చెప్పినట్లయ్యింది. వాస్తవంలో బతుకుతున్న దేశ ప్రజలకు వారి మాటల పట్ల అభ్యంతరాలు ఉండటం సహజం. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి, రాజ్యాంగం ప్రకారం ప్రమాణాలు చేసి, ఆయా పదవుల్లో కూర్చున్న వారు - రాజ్యాంగాన్ని చులకన చేయవచ్చా? న్యాయమూర్తులు తీర్పులు రాజ్యాంగ బద్ధంగా కాకుండా - దేవుడి మీద భారం వేసి విధులు నిర్వహించవచ్చా ? ఇదేక్కడి పద్ధతీ?

కింది కోర్టు నుంచి, సుప్రీం కోర్టు దాకా ఏ జడ్జి అయినా, న్యాయశాస్త్ర గ్రంథాలు ముందేసుకుని కూచోవాలి. అధ్యయనం చేయాలి.అందులోని చట్టాలను అనుసరించి తీర్పులు రాసుకోవాలే గానీ, దేవుడి పటాల ముందు కూర్చుని, ఆయన మీద భారం వేసి, ప్రార్థనలూ, భజనలూ చేస్తూ తీర్పులు రాసుకుంటే ఎలా? వైజ్ఞానిక స్పృహ కాదు గదా, కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తే ఎలా? విశ్వాసాలేవైనా ఉంటే ఉండొచ్చు. వాటిని వ్యక్తిగత స్థాయి లోనే ఉంచుకోవాలి! రాజ్యాంగాన్ని తక్కువ చేసి, తమ వ్యక్తిగత విశ్వాసాల్ని పెద్దవి చేసుకుని -వాటినే జనం కూడా నమ్మాలనుకోవడం- మూర్ఖత్వమవుతుంది. ఉన్నత పదవులకు చేరుకున్న వారు, వారి మూర్ఖత్వాన్ని కాస్త దాచి పెట్టు కోవాలి కదా? న్యాయమూర్తులు ప్రజలకూ, ఈ సమాజానికీ ఉపయోగపడాలంటే వారు తమ వివేకాన్ని తట్టి లేపాల్సి ఉంటుంది. వైజ్ఞానిక అవగాహనతోనే న్యాయానికి దారులు వేయాల్సి ఉంటుంది.



చంద్రచూడ్ చెప్పిన మాటే ఇతర మతాలకు చెందిన న్యాయమూర్తులు చెబితే ఎలా ఉండేదీ? మా అల్లా చెప్పిన విధంగా తీర్పిచ్చానని ఓ ముస్లిం జడ్జి, మా యోహోవా ప్రభువు చెప్పిన విధంగా తీర్పిచ్చానని ఓ క్రిస్టియన్ జడ్జి, వాయుగురు చెప్పిన విధంగా తీర్పిచ్చానని ఓ సిక్కు జడ్జి చెబితే - దేశం ఇలా ఇంత ప్రశాంతంగా ఉండేదా? ఆరెస్సెస్, బీజేపీకి చెందిన అన్ని విభాగాలు, అన్ని శాఖలు కలిసి మూకుమ్మడిగా ఎన్ని మారణహోమాలు సృష్టించేవీ? ఊహకే అందదు కదా?

సుప్రీంకోర్టు మాజీ జడ్జి మార్కండేయ కాట్జూ ఈ విషయం మీద మాట్లాడుతూ - 'భగవంతుడి సలహామేరకు డి.వై.చంద్రచూడ్ సరైన తీర్పులిస్తున్నట్లయితే... మరి గతంలో తను, పదవిలో ఉండగా ఇచ్చిన తీర్పులన్నీ సరైనవి కావని అర్థం! ఎందుకంటే కోర్టు తీర్పుల విషయంలో తను ఎన్నడూ భగవంతుడి సహాయం కోరలేదు - చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా మాత్రమే తీర్పులిచ్చాను. కారణం నేను ఒక హేతువాదిని! నేను ఏ దేవుణ్ణీ, ఏ అతీతశక్తినీ నమ్మను". - అని అన్నారు. దేశంలో ఉన్న సింబల్ ఆఫ్ జస్టిస్' (ప్రతిమను) చీఫ్ జస్టిస్ డి.వై చంద్రచూడ్ ఇటీవల మార్పించారు. ఎప్పుడో బ్రిటీష్ కాలం నుండి న్యాయానికి సంకేతంగా ఉన్న గుర్తును ఇప్పుడు ఈయన మార్పించారు. పాత ప్రతిమకు కండ్లకు గంతలు కట్టి ఉంటాయి. ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో ఖడ్గం ఉంటుంది. ఆ ప్రతిమకు ఉన్న అర్థం ఏమి టంటే - "న్యాయం కోసం వచ్చేవాళ్లూ ఎవరూ అన్నది చూడను. ఇరుపక్షాల వాదనలు విని, సమంగా తూకం వేసి, తప్పు చేసినవారికి శిక్ష వేస్తాను" - అని! ఇప్పుడు ఆ ప్రతిమను మార్పించి, చంద్రచూడ్ ఒక హిందూ దేవతను తయా రు చేయించారు. ఈ ప్రతిమ కండ్లు, కప్పి ఉండవు- న్యాయం కోసం వచ్చినవారు ఎవరన్నది స్పష్టంగా చూస్తుంది. కులం, మతం, ఆర్థిక స్థోమత, వారి ఆలోచనా ధోరణి - అన్నింటినీ స్పష్టంగా చూసే తీర్పు ఇస్తుందన్నమాట! ఒక చేతిలో యథావిధిగా త్రాసు ఉంది. మరొక చేతిలో చిన్న పుస్తకం ఉంది. అయితే ఆ పుస్తకం మీద 'రాజ్యాంగం' అని రాసి లేదు గనక అధికారంలో ఉన్నవారు దాన్ని 'మనుస్మృతి'గా భావించినా భావించుకోవచ్చు. పోనీ చేతలోని పుస్తకం రాజ్యాంగమే అనుకున్నా - హిందూ దేవత నిలువెత్తు విగ్రహం చేతిలో అది అప్రధానమై పోయింది. తీర్పు రాజ్యాంగ బద్ధంగా కాకుండా, హిందూ దేవత ఇష్టానుసారం ఉంటుందని - చీఫ్ జస్టిస్ ఈ దేశ ప్రజలకు చెప్పదలుచుకున్నారా? అధికారంలో ఉన్నవారికి అనుగుణంగా తీర్పులుంటాయని చెప్పదలుచు కున్నారా?

మార్పించిన సింబల్ ఆఫ్ జస్టిస్ ప్రతిమను - సుప్రీంకోర్టు లైబ్రరీ హాల్లో చంద్రచూడ్ పెట్టించారు. అది ఇప్పుడు వివాదాస్పదమైంది. ఏదైనా మనం అన్వయించుకునే దాన్ని బట్టి ఉంటుంది. నిజమే. కానీ, చీఫ్ జస్టిస్ ఏమి ఆశించి, అధికారంలో ఉన్నవారికి వంత పాడుతున్నారో తెలియదు. పదవీ విరమణకు ముందు చంద్రచూడ్ తన అసలు స్వరూపాన్ని బయట పెట్టుకున్నారా? అన్ని వైపుల నుంచి చుట్టుముట్టిన విమర్శలను తట్టుకోలేక చంద్రచూడ్, వితండ వాదన చేశారు. 'ప్రభుత్వధినేత అయిన మోడీని కలవడం తప్పెలా అవుతుంది? అని ప్రశ్నించారు. ఏ మాత్రం కాదు.

చీఫ్ జస్టిస్ ఆఫీసుకు మోడీ వచ్చినా, ప్రైం మినిష్టర్ ఆఫీసుకు చీఫ్ జస్టిస్ వెళ్లినా - అదీ అధికారి కంగా వెళ్తే ఎవరికీ ఏ అభ్యంతరాలు ఉండేవి కావు. అనధికారికంగా ఒకరి ఇంట్లో ప్రత్యేకంగా కలిసి గణేష్ పూజ చేయడం- ఆ వెనువెంటనే బాబ్రీ మసీదు తీర్పు దైవ సహాయంతో ఇచ్చానని చెప్పుకోవడం - చంద్రచూడ్ చీఫ్ జస్టీస్‌గా తన వ్యక్తిత్వాన్ని, స్థాయిని తానే పూర్తిగా భూస్థాపితం చేసుకున్నట్లయ్యింది.

సుప్రీంకోర్టులో న్యాయమూర్తులు ఎంత ముఖ్యమో అడ్వొకేట్‌లు కూడా అంతే ముఖ్యం. అడ్వొకేట్లు కేసు తెచ్చి వాదించకపోతే, న్యాయమూర్తులు తీర్పులు వేటిమీద ఇస్తారూ? ఆ వ్యవస్థలో ఎవరినీ తక్కువచేసి చూడలేం. అలాంటప్పుడు 'సింబల్ ఆఫ్ జస్టిస్'కు 'ఒక హిందూ దేవత ఆకారం, పైగా కండ్లు తెరచి చూస్తున్న ప్రతిమ తయారు చేయించి పెట్టించినపుడు చంద్రచూడ్ బార్ అసోసియేషన్‌ను సంప్రదించాల్సింది. వారి అభిప్రాయం కూడా తీసు కున్న తర్వాతే ప్రతిమను తయారు చేయించాల్సింది. తాను చీఫ్ జస్టిస్ కాబట్టి, తనకు ఎవరినీ సంప్రదించాల్సిన అవసరం లేదనుకున్నాడేమో - బహుశా - ఆ అహంకారమే కొంపముంచింది. రాజ్యసభ సభ్యుడైన కపిల్ సిబల్ అధ్యక్షుడిగా ఉన్న సుప్రీంకోర్టు, బార్ అసోసియేషన్ - కొత్తగా రూపొందించిన 'సింబల్ ఆఫ్ జస్టిస్' పట్ల తమ తీవ్ర అసంతృప్తిని తెలియజేసింది. సుప్రీంకోర్టు అడ్వొకేట్లందరూ సంతకాలు చేసి తమ నిరసనను తెలియజేస్తూ లేఖ రాశారు. దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని అధికారంలో ఉన్నవారు ప్రయత్నిస్తున్నారు కాబట్టి, దేశంలోని అధిక సంఖ్యాకులైన బహుజనులు, ఇతర మతాల ప్రజలు ఈ హిందూ దేవత ప్రతిమను వ్యతిరేకించే అవకాశం ఉంది.

ఈ కొత్త ప్రతిమ దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా వివాదాస్పదమైంది. "సింబల్ ఆఫ్ జస్టిస్‌కు కండ్లగంతలు విప్పేశారు. నిజమే కానీ, ఏ ట్రయలూ లేకుండా నాలుగేండ్లుగా జైల్లో మగ్గుతున్న విద్యార్థి నాయకుడు ఉమర్ ఖాలిద్ విషయం సుప్రీంకోర్టు ఇకనైనా తెలుస్తుందా?" అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రశ్నించింది. అంతేకాదు, చంద్రచూడ్ ప్రజల పక్షాన నిలిచి ఇచ్చిన తీర్పులేవీ? ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా డబ్బు దండుకోవడం నేర మన్న చంద్రచూడ్, బీజేపీ నేతల్ని శిక్షించలేదు ఎందుకూ? ఫాదర్ స్టాన్‌స్వామి, జి.ఎస్ సాయిబాబాల మరణాలకు చంద్రచూడ్ బాధ్యత వహిస్తాడా? జమ్మూ కాశ్మీర్ విషయంలో ఆర్టికల్ 370ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసినపుడు అంతా చట్టబద్దమే - అని కప్పిపుచ్చారు కదా? హిడెన్ బర్గ్ విషయంలో అదానీకి క్లీన్‌చీట్ ఇచ్చినవారు, మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా ఏర్పడ్డ షిండే, అజిత్ పవార్‌ల ప్రభుత్వాన్ని సమర్థించినవారు. 'చరిత్ర నన్నెలా గుర్తుపెట్టు కుంటుందని' పాపం తెగ బాధపడిపోయారు. "చేతిలో అధికారం ఉండగా ఒక మనిషి, దానితో ఏం చేశాడన్న దాని మీదే అతనేమిటన్నది కొలవగలం!" - అని అన్నాడు ప్లేటో. ఇప్పుడు అది చంద్రచూడ్‌కు వర్తిస్తుంది.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్ నుంచి)

> దేశంలో ఉన్న 'సింబల్ ఆఫ్ జస్టిస్' (ప్రతిమను) చీఫ్ జస్టిస్ డి.వై చంద్రచూడ్ ఇటీవల మార్పించారు. ఎప్పుడో బ్రిటీష్ కాలం నుండి న్యాయానికి సంకేతంగా ఉన్న గుర్తును ఇప్పుడు ఈయన మార్పించారు. పాత ప్రతిమకు కండ్లకు గంతలు కట్టి ఉంటాయి. ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో ఖడ్గం ఉంటుంది. ఆ ప్రతిమకు ఉన్న అర్థం ఏమి టంటే - "న్యాయం కోసం వచ్చేవాళ్లూ ఎవరూ అన్నది చూడను. ఇరుపక్షాల వాదనలు విని, సమంగా తూకం వేసి, తప్పు చేసినవారికి శిక్ష వేస్తాను" - అని! ఇప్పుడు ఆ ప్రతిమను మార్పించి, చంద్రచూడ్ ఒక హిందూ దేవతను తయా రు చేయించారు. ఈ ప్రతిమ కండ్లు, కప్పి ఉండవు- న్యాయం కోసం వచ్చినవారు ఎవరన్నది స్పష్టంగా చూస్తుంది. కులం, మతం, ఆర్థిక స్థోమత, వారి ఆలోచనా ధోరణి - అన్నింటినీ స్పష్టంగా చూసే తీర్పు ఇస్తుందన్నమాట!

> ఉన్నత పదవులకు చేరుకున్నవారు, వారి మూర్ఖత్వాన్ని కాస్త దాచి పెట్టు కోవాలి కదా? న్యాయమూర్తులు ప్రజలకూ, ఈ సమాజానికీ ఉపయోగపడాలంటే వారు తమ వివేకాన్ని తట్టి లేపాల్సి ఉంటుంది. వైజ్ఞానిక అవగాహనతోనే న్యాయానికి దారులు వేయాల్సి ఉంటుంది. చంద్రచూడ్ చెప్పిన మాటే ఇతర మతాలకు చెందిన న్యాయమూర్తులు చెబితే ఎలా ఉండేదీ? మా అల్లా చెప్పిన విధంగా తీర్పిచ్చానని ఓ ముస్లిం జడ్జి, మా యోహోవా ప్రభువు చెప్పిన విధంగా తీర్పిచ్చానని ఓ క్రిస్టియన్ జడ్జి, వాయుగురు చెప్పిన విధంగా తీర్పిచ్చానని ఓ సిక్కు జడ్జి చెబితే - దేశం ఇలా ఇంత ప్రశాంతంగా ఉండేదా? ఆరెస్సెస్, బీజేపీకి చెందిన అన్ని విభాగాలు, అన్ని శాఖలు కలిసి మూకుమ్మడిగా ఎన్ని మారణహోమాలు సృష్టించేవీ? ఊహకే అందదు కదా?

విద్యార్థుల వెతలు తీరేదెప్పుడు?



శనిగరపు రజినీకాంత్
8106052553

కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు, వాటి యజమానులు ఒకే అంశంపై ఆందోళనలు చేయడం చాలా అరుదుగా కనిపిస్తాయి. ప్రభుత్వాల పుణ్యమా అని ప్రత్యేక రాష్ట్రంలో అలాంటి పరిస్థితి నెలకొంది. పాలకులు మారినా విద్యార్థుల భవిష్యత్తు మాత్రం మారడం లేదంటే ఇదేనేమో! అధికారంలోకి రాక ముందు ఎన్నో హామీలు, వచ్చాక వాటి విస్మరించడం, దశాబ్దాలుగా కొనసాగుతున్నదే. కానీ పదేండ్ల తర్వాత పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థులు గంపెడాశలు పెట్టుకున్నారు. ఎందుకంటే గత సర్కార్‌లో విద్యారంగానికి, విద్యార్థులకు జరిగిన నష్టాల్ని గుర్తుచేసుకుని మరీ కొత్త ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు. కానీ ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు, వారి భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యవైఖరితోనే వ్యవహరించడం బాధాకరం. ఎస్సీ,ఎస్టీ,బీసీల్లో సామాజికంగా వెనుకబడిన పేద, బడుగు బలహీనవర్గ విద్యార్థులు చదువుకునేందుకు స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్ ఎంతగానో దోహదపడతాయనేది వాస్తవం. అయితే ప్రభుత్వ విద్యారంగం పట్ల నమ్మకాన్ని పెంచడంలో విఫలమైన పాలకుల కారణంగా చాలామంది ప్రయివేటు విద్యాసంస్థల్ని ఆశ్రయిస్తున్నారు. అయితే ప్రయివేటులో చదివే విద్యార్థులక కూడా సర్కార్ ఫీజు రీయంబర్స్‌మెంట్ అందించాలి. కానీ, నాలుగేండ్ల నుండి ఫీజు బకాయిలను విడుదల చేయడంలో జాప్యం చేస్తోంది. దీంతో విద్యార్థులే కాదు, వారితో పాటు కళాశాలల యజమానులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. గత సర్కార్‌ది బకాయిలు విడుదల చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం. దానివలన చాలామంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమైన దుస్థితి. తాము అధికారంలోకి రాగానే పెండింగ్‌లోని బకాయిలన్నీ విడుదల చేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చింది. కానీ, పాలన ప్రారంభించి పదినెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.



కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రంలో కొలువులకు, చదువులకు గ్యారంటీ లేకుండా పోయింది. గత సర్కార్ చేసిన తప్పిదాలతో ఉన్నత విద్య సంక్షోభంలోకి వెళ్లింది. దాన్ని గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత ప్రభుత్వం ఇప్పుడు నేలచూపులు చూస్తోంది. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు నాణ్యమైన విద్య అందుతుందనే ఆశతో రీయంబర్స్‌మెంట్‌పై ఆధారపడి ప్రయివేటు కళాశాలల్లో చదువుతున్నారు. నాలుగేండ్లుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజుల్ని ప్రభుత్వం చెల్లించపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆర్థికభారంతో అవస్తలు పడుతున్నారు. రాష్ట్రంలో ఏడాదికి 14లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు, వీరికి యేటా రూ.3వేల కోట్లు అవసరమవుతాయి. కానీ నాలుగేండ్లుగా ఈ చెల్లింపుల్లేవు. విద్యార్థులు ఆందోళన చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ప్రభుత్వం ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలేమో ఫీజులు కట్టలేదనే పేరుతో చదువు పూర్తయినా.. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. దీంతో పైచదువుల కోసం అప్పులు చేసి మరీ సర్టిఫికెట్లు తీసుకుంటున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్‌కు కొన్ని మార్గదర్శక సూత్రాల్ని ప్రభుత్వాలే రూపొందించాయి. కానీ, వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నాయి. అకాడమిక్ ప్రారంభంలోనే దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల నుంచి పత్రాల్ని పరిశీలించాలి.అందులో అర్హులని తేలితే ముందే 25శాతం, మధ్యలో 50శాతం, మిగిలిన ఫీజు ఏడాది చివరిలో చెల్లించాలి. కానీ ఈ నిబంధనల్ని గత, నేటి ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. విద్యార్థి దరఖాస్తు చేసుకుని తన కోర్సు ముగిసేవరకు కూడా ఫీజులు విడుదల చేయడం లేదు. ఈ బకాయిల్ని ఓసారి పరిశీలిస్తే గనుక సమస్య ఎంత క్లిష్టంగా ఉందో అర్థమవుతుంది. 2019-20కి గాను రూ.800 కోట్లు, 2020-21 రూ.2356 కోట్లు, 2021-22 రూ.2100.43 కోట్లు, 2022-23 రూ.2958.14 కోట్లు మొత్తంగా చూస్తే రూ.8214.57 కోట్లు ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని సర్కార్లు విడుదల చేయకపోవడంతో ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు కూడా ఆందోళన చెందుతున్నాయి. 'విద్యార్థులకు సంబంధించిన ఫీజు సర్కార్ చెల్లిస్తుందనే ఆశతో విద్యార్థుల్ని చేర్పించుకున్నాం. కొంత ఇబ్బంది అయినా సరే, అప్పులు తెచ్చి కళాశాలల్ని నడిపిస్తున్నాం. ఇప్పుడేమో బకాయిలు బాగా పేరుకుపోయాయి. ఎంతకాలమని ఇలా నెట్టుకురావాలి?' అని వాపోతున్నారు. వారి ఆవేదనలో కూడా అర్థమున్నది. సర్కార్ బకాయిలు చెల్లించక పోవడంతో కొంతమంది ఆందోళనలకు దిగుతున్నారు. మరికొందరైతే ఏకంగా కళాశాలల్ని నడపలేక మూసేసుకుంటున్నారు.

ఈ ఏడాది రాష్ట్రంలో ఇంటర్ 166, డిగ్రీ 72, ఇంజనీరింగ్ 29, పారా మెడికల్ కళాశాలలు 42 మూతపడ్డాయి. యాజమాన్యాలు కూడా కళాశాలలు బందుచేసి ఐదురోజుల పాటు సమ్మెకు దిగారు. ఓ వైపు విద్యార్థుల ఆందోళనలు, మరోవైపు యాజమాన్యాల నిరసనలు కొనసాగడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చర్చలు జరిపారు. టోకెన్స్ ఇచ్చి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకా యిలు విడుదల చేస్తామని ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలకు హామీనిచ్చారు. కానీ నేటివరకూ కూడా బకాయిలు విడుదల చేయకపోవడంలో విద్యార్థుల పరిస్థితి గందరగోళంగా మారింది.

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీనిచ్చి దాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నది. ఎందుకంటే ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేదు. సమీక్షలు కూడా సజావుగా జరగడం లేదు. ముఖ్యమంత్రి వద్దే విద్యాశాఖను ఉంచుకోవడం వెనుక ఉన్న ఆంతర్యమేంటో తెలియదు! ఈ శాఖను స్వయంగా ఆయనే చూస్తున్నారంటే సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని ఎవరైనా ఆశిస్తారు. కానీ, జరుగుతున్నదేమిటి? ఇంతవరకు ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడానికి కారణలేంటి? ఇలాంటి అననుకూల పరిస్థితుల్లో విద్యార్థులు చదువుల్లో ఎలా రాణిస్తారు? ఇది అందరూ ఆలోచించాల్సిన అంశం. విద్యారంగానికి కమిషన్ వేసి చైర్మన్‌ను, కమిటీని నియమించడం మంచిదే. కానీ, పెండింగ్‌లో బకాయిలు విడుదల చేయక పోవడం చూస్తే విద్యార్థుల భవిష్యత్తుపై సర్కార్ నిర్లక్ష్యపు ధోరణి కనిపిస్తున్నది. ఈ విషయమై ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు చేపట్టింది. ఈ ఉద్యమాల్లో విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు భాగస్వాములవ్వాలి. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్న సంగతి మరవకూడదు.

> రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీనిచ్చి దాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నది. ఎందుకంటే ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేదు. సమీక్షలు కూడా సజావుగా జరగడం లేదు. ముఖ్యమంత్రి వద్దే విద్యాశాఖను ఉంచుకోవడం వెనుక ఉన్న అంతర్యమేంటో తెలియదు! ఈ శాఖను స్వయంగా ఆయనే చూస్తున్నారంటే సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని ఎవరైనా ఆశిస్తారు. కానీ, జరుగుతున్నదేమిటి? ఇంతవరకు ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడానికి కారణలేంటి? ఇలాంటి అననుకూల పరిస్థితుల్లో విద్యార్థులు చదువుల్లో ఎలా రాణిస్తారు?

ప్రకృతి వైపరీత్యాలపై 'హైడ్రా' అధ్యయనం

- బెంగళూర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న బృందం
- చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణపై పరిశీలన
- ఇక్కడ అమలు చేసేందుకు కసరత్తు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తక్కువ ఖర్చుతో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, ప్రకృతి వైపరీత్యాల నివారణపై అధ్యయనానికి హైడ్రా బృందం మూడ్రోజుల పర్యటనకు బెంగళూర్ వెళ్లింది. హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో గురువారం హైడ్రా అధికారులు రీజినల్ ఫైర్ ఆఫీసర్లు వి.పాపయ్య, ఏ.జయప్రకాష్, ఏఈ నాగరాజు, ఇన్‌స్పెక్టర్ విజయ్ ఆదిత్యతోపాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెళ్లారు. బెంగళూర్‌లో 'కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్'ను సందర్శించారు. ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ముందస్తుగా సమాచారం సేకరించి ప్రజలకు చేరవేయడంపై అధ్యయనం చేశారు. బెంగళూర్‌లో అవలంబిస్తున్న విధివిధానాలు, జాగ్రత్తలు, తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఎంత మొత్తం వర్షం పడబోతుందనే అంచనాలకు వచ్చే అవకాశంపై 'బృహత్ బెంగళూర్ మహానగర్ పాలిక'(బీబీఎంపీ) అధికారుల అనుభవాలను హైడ్రా బృందం అడిగి తెలుసుకుంది. ముందుగానే వరద ముంపు ప్రాంతాల వారిని అలర్ట్ చేయడంతోపాటు నగరంలో ట్రాఫిక్ జామ్‌లు కాకుండా చర్యలు, ప్రత్యామ్నాయ రహదారులను సూచించే విధానాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బెంగళూర్‌లో అమల్లోకి తీసుకొచ్చిన 'మేఘ సందేశం' యాప్ పని విధానాన్ని తెలుసుకున్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, ఎంత మొత్తం వర్షం పడుతోంది, వరద, ట్రాఫిక్ జామ్, వడగళ్ల వాన ఇలా పూర్తి సమాచారం నగర వాసులకు అందించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వరద కాలువల్లో ఎంత మొత్తం నీరు వెళ్తోంది, ఎక్కడ చెత్త పేరుకుపోయింది, సమస్యలు ఎక్కడ తలెత్తుతున్నాయి అనే వివరాలతో అలర్ట్ చేసే సెన్సార్ విధానంపై అధ్యయనం చేశారు. ఎన్ని సెంటీ మీటర్ల వర్షం పడితే ఎక్కడెక్కడ ఇబ్బందులు తలెత్తుతాయో అనే అంశంపై 20 ఏండ్ల డేటాను పరిశీలించారు. కేంద్రంలో వర్షపాతం నమోదు, గాలి వేగం, ఉష్ణోగ్రతల వివరాలు చెప్పే వాతావరణ కేంద్రాన్ని సైతం హైడ్రా కమిషనర్ పరిశీలించారు. కర్ణాటక ప్రభుత్వంతోపాటు సీఎస్ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను అధ్యయనం చేయనున్నారు 300 ఎకరాల్లో ఉన్న యెలహంక చెరువుతోపాటు 164 ఎకరాల్లోని జక్కూర్ చెరువును మంచినీటి సరస్సులుగా తీర్చిదిద్దున్న తీరును పరిశీలించారు. స్థానిక చెరువుల పునరుద్ధరణతోపాటు సుందరీకరణపై ఆరా తీశారు. పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత నగరంలో మొదటి దశలో నాలుగైదు చెరువుల ప్రక్షాళనపై దృష్టి సారించనున్నారు.

టెక్నాలజీని అద్భుతంగా ఉపయోగిస్తున్నారు: హైడ్రా కమిషనర్

విపత్తు సంభవించిన సమయంలో ప్రజలను అలర్ట్ చేయడం, భారీ నష్టాలు తలెత్తకుండా నివారించడంలో కర్ణాటక రాష్ట్రం టెక్నాలజీని అద్భుతంగా ఉపయోగిస్తోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఈ టెక్నాలజీని ఉపయోగించే విధంగా తెలంగాణ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖ్యంగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్, డిజాస్టర్ రెస్పాన్సిబులిటీ అధ్యయనానికే కాకుండా చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్రస్థాయిలో వాటి స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీటిని స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించేందుకే బెంగళూర్‌కు వచ్చామన్నారు. బెంగళూర్‌లో 200 చెరువులుండగా.. 130 చెరువులను రీవైవల్ చేశారన్నారు. ప్రజల సహకారంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో చెరువులను పునరుజ్జీవనం చేశారని తెలిపారు. చెరువుల్లో పొల్యూషన్, మురుగు లేకుండా చర్యలు తీసుకున్నారని, మురుగు నీటిని శుద్ధిచేసి ఆ తర్వాత చెరువుల్లోకి వదులుతున్నారని వివరించారు. హైదరాబాద్ నగరంలోనూ రక్షించిన చెరువులను తిరిగి పునరుజ్జీవనం చేస్తామన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టబోమన్నారు. చెరువులను పునరుద్ధరిస్తే భూగర్భజలాలు పెరుగుతాయని, చుట్టుపక్కల ఫ్లడ్ మేనేజ్‌మెంట్ అవుతుందని చెప్పారు.

సమ్మర్ డిమాండ్‌ను తట్టుకునేలా చర్యలు

- దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రానున్న వేసవిలో ఏర్పడే అధిక విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేలా పంపిణీ, ట్రాన్స్ మిషన్ వ్యవస్థను మెరుగుపర్చాలని అధికారులకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో గల ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ట్రాన్స్ కో డైరెక్టర్(ట్రాన్స్మిషన్)జగత్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్) డాక్టర్ నర్సింహులు, చీఫ్ ఇంజినీర్లు రాంజీ, చక్రపాణి, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో వేసవిలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో నమోదవుతున్నదనీ, గతేడాది 3756 మెగావాట్లుగా ఉన్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది దాదాపు 16 శాతం వృద్ధితో 4352 మెగావాట్లకు చేరిందని తెలిపారు. గతేడాది 81.39 మిలియన్ యూనిట్లుగా ఉన్న వినియోగం దాదాపు 12 శాతం వృద్ధితో 90.68 మిలియన్ యూనిట్లకు చేరిందని వివరించారు. 2025 వేసవిలో సైతం విద్యుత్ డిమాండ్ గతం కంటే ఎక్కువగా 20 నుంచి 25 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశముందని అంచనా వేశారు. గ్రేటర్ శివారు ప్రాంతాలైన నెమలి నగర్, గోపన్ పల్లి, కోకాపేట్, కోహెడ, తట్టి అన్నారం, అబ్దుల్లాపూర్ మెట్, మాన్సాన్ పల్లి, అజీజ్ నగర్, కందుకూరు, కే సింగారం, మల్లాపూర్, వాయుపురి, ఉప్పల్ బగాయత్, దుండిగల్ వంటి ప్రాంతాల్లో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఆ ప్రాంతాల్లో అవసరానికి తగ్గట్టు 220/132/33 కేవీ సబ్ స్టేషన్ల ఏర్పాటు, ఇతర నెట్వర్క్ బలోపేతం కోసం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చేస్తున్న మరమ్మతులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. పనుల సమయంలో ఎల్‌సీ తీసుకునేటప్పుడు ట్రాన్స్‌కో, డిస్కమ్ ఇంజినీర్ల సమన్వయంతో ముందుకెళ్లాలని నొక్కిచెప్పారు. సంక్రాంతి లోపే వంద శాతం పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

సమగ్ర కుటుంబ సర్వేకు

చిత్తశుద్ధితో కృషి చేయాలి

సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషి చేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై గురువారం ప్రత్యేకాధికారులతో ఆమె టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో శాంతికుమారి మాట్లాడుతూ, ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే ప్రక్రియ రేపటితో శుక్రవారంతో పూర్తవుతుందని తెలిపారు. ఈ నెల 9 నుంచి అసలు సర్వే మొదలవుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు, జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సర్వే ప్రక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను చైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటినికూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి విలక్షణమైన నేత

'ఒకే ఒక్కడు' పుస్తకావిష్కరణలో మహేష్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విలక్షణమైన నాయకుడని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రచయితలు వేణుగోపాల్‌రెడ్డి, విజయ ఆర్‌కే రేవంత్‌పై రచించిన 'ఒకే ఒక్కడు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చి డైనమిక్ లీడర్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో కేసీఆర్ కొనసాగిస్తున్న పాలనపై పోరాటం చేశారని గుర్తు చేశారు. శుక్ర వారం పుట్టిన రోజు జరుపుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పట్టు వస్త్రంపై ముఖ్యమంత్రి చిత్రం

- సిరిసిల్ల నేత కళాకారుని ప్రతిభ
- సీఎం పుట్టినరోజు సందర్భంగా కానుక



నవతెలంగాణ - సిరిసిల్ల

పట్టు వస్త్రంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రాన్ని నేసి నేత కళాకారుడు అబ్బురపరిచాడు. తన చేనేత కళతో ఎన్నో అద్భుతాలు సృష్టించిన సిరిసిల్ల పట్టణానికి చెందిన వెల్ది హరిప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టు వస్త్రంపై తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రంలో రేవంత్ చిత్రాన్ని వచ్చేలా నేశాడు. రేవంత్ రెడ్డిపై ఉన్న అభిమానంతో దాదాపు ఐదు రోజులపాటు శ్రమించి వస్త్రాన్ని తయారు చేశానని హరిప్రసాద్ తెలిపాడు. నవంబర్ 8న సీఎం పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసే అవకాశం కల్పిస్తే, ఆ వస్త్రాన్ని కానుకగా అందిస్తానని అన్నాడు.

కాగా ఇటీవల చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చేనేత సదస్సులో పాల్గొని, బుల్లి చేనేత మగ్గంపై రేవంత్ చిత్రం వచ్చేలా తయారు చేసిన జ్ఞాపికను రాష్ట్ర జౌళిశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించాడు.

ఆటంబాంబు పేలబోతోంది

(మొదటిపేజీ తరువాయి)

చుట్టం కాదు.. తప్పు చేశామనుకుంటే సరండర్ కావాలి. తప్పు చేయని వాళ్ల ఉలిక్కి పడాల్సిన అవసరం లేదు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. కేటీఆర్ పేరు ప్రస్తావించకుండానే ఆయన్ను పరోక్షంగా హెచ్చరించారు. గురువారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొని కేటీఆర్ తనపై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి దీపావళికి టపాసులు పేలుతాయని తాను అంటే, గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్న చందంగా మాట్లాడుతు న్నారని, తప్పు చేయనప్పుడు ఎందుకంత భయమని అన్నారు. కాగా, అంతకుముందు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేండ్లలో బీఆర్ఎస్ నాయకులు చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. అధికారం కోల్పోయామని మతిభ్రమించి మాట్లాడుతు న్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుంటే ఇష్టారీతిన మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. అదానీ కాళ్ల పట్టుకున్నానని కేటీఆర్ అనడంపై తీవ్రంగా స్పందించారు. శ్రీనివాస్‌రెడ్డి ఎవరి కాళ్ల పట్టుకోడని అన్నారు. ఖమ్మం జిల్లాలో తాను పార్టీలో చేరుతున్నప్పుడు లక్షలాది కార్యకర్తల సమక్షంలో 'నువ్వు పక్కన ఉండగానే, ఒక తండ్రిలా భావించి మీ తండ్రి కాళ్ల పట్టుకున్నా, కానీ నమ్మించి తడిగుడ్డతో గొంతు కోశారు' అని అన్నారు.

ఖమ్మం జిల్లా ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. పదేండ్లలో ప్రజలు, మీ కార్యకర్తలు, నాయకుల సమస్యలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మీ పాదయాత్ర, మోకాళ్ల యాత్రను స్వాగతిస్తున్నామని అన్నారు. పదేండ్లలో పింకు బినామీల పేరుతో సంపాదించుకున్న దాంట్లో సమస్యలు ఉన్న గ్రామపంచాయతీలో కోటి, రెండు కోట్లు డబ్బులు ఇచ్చి శుద్ధి చేసుకోవాలని హితవు పలికారు.

వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, మామునూరులో ఎయిర్ పోర్టుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, త్వరలోనే ప్రారంభం కాబోతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సర్వీసు, రూ.500కే గ్యాస్ అందిస్తున్నామన్నారు. తెలంగాణలో ఉన్న భూములను ధరణి పేరుతో కొల్లగొట్టిన వారే కాంగ్రెస్ ప్రభుత్వంపై గుడ్డ కాల్చి మీద వేసే పనిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల్లో స్మార్ట్ కార్డు అందించబోతున్నామని, ఆ కార్డు ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమమని చెప్పి లక్ష రూపాయల రైతు రుణమాఫీ దశలవారీగా చేయగా.. అది వడ్డీలకే సరిపోయిందని తెలిపారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, మిగిలిన వాటిని కూడా డిసెంబర్ లోగా మిగిలిన రూ.13వేల కోట్ల రైతు రుణమాఫీని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. దొరల కోసం తీసుకువచ్చిన ధరణి అండతో కబ్జాలు చేసిన వాటిని నెల రోజుల్లో ప్రక్షాళన చేస్తామని చెప్పారు. రైతుబంధు తీసివేయబోమని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, రాజయ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ బట్టు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మూసీ పునరుజ్జీవంపై ప్రణాళిక ఏమిటి ?

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌తోపాటు ఈ ప్రాంతంలో తప్పకుండా ఎస్‌టీపీలు పెట్టాలని కోరారు. మూసీ కాలుష్యానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. ఆర్థిక వనరులు, పంటలు, మత్స్య సంపద, పశుసంపద, క్షీర విప్లవ సంపదపై తీవ్రంగా ప్రభావం చూపుతోందన్నారు.

మూసీ ప్రాంతాన్ని స్పెషల్ జోన్‌గా ప్రకటించాలి

మూసీ పరివాహక ప్రాంతాన్ని స్పెషల్ జోన్‌గా పరిగణిస్తూ ముఖ్యమంత్రి ప్రకటించాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక సర్వే నిర్వహించాలని, వైద్య శిబిరాలు, వైద్యశాలను ఏర్పాటు చేయాలని కోరారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ప్రత్యేకమైన విభాగం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాలన్నారు.

రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలే ఎజెండా కావొద్దు

మూసీ ప్రక్షాళన ప్రజల ఆరోగ్యమే ఎజెండాగా ఉండాలే తప్ప, రాజకీయ ప్రయోజనాల ఎజెండాగా, ఆదాయ వనరుగా చూడొద్దని పేర్కొన్నారు. సమృద్ధిగా నిధులు కేటాయించడంతోపాటు వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. ట్రీట్‌మెంట్ చేయకుండా రసాయన వ్యర్థాలను మూసీలోకి వదిలిపెడుతున్న పరిశ్రమలపై పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

శాశ్వత పరిష్కారం గోదావరి జలాలు

మూసీ పునర్జీవనంలో భాగంగా మురుగు నీరు శుద్ధీకరణ చేయడంతో పాటు బస్వాపురం ప్రాజెక్టు కాలువ ద్వారా మూసీలోకి గోదావరి జలాలు తరలించడమే శాశ్వత పరిష్కారం అని జహంగీర్ చెప్పారు. మల్లన్నసాగర్ నుంచి హిమాయత్ సాగర్, గండిపేట్ చెరువులోకి నీరు తరలించి తద్వారా మూసీ కాలువలోకి పంపించాలని ప్రభుత్వం భావిస్తోందని, కానీ.. అది శాశ్వత పరిష్కారం కాదని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల తాగు, సాగు నీటి కోసం గోదావరి జలాలను తీసుకురావడమే పరిష్కారమన్నారు. బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. ఇంజినీర్లు రూ.500 కోట్లతో బస్వాపురం ప్రాజెక్టు పూర్తవుతుందని తెలిపారని, అందుకు సంబంధించిన తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు.

సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు

మూసీ నీటిని ప్రక్షాళన చేయాలని సీపీఐ(ఎం) దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలు చేస్తోందని జహంగీర్ తెలిపారు. బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఈ ప్రాంత ప్రజలకు మూసీ నీటిని శుద్ధీకరణ చేసి ఫిలాయిపల్లి, ధర్మారెడ్డి, బొల్లేపల్లి, భీమ లింగం కాల్వలను పూర్తిచేయాలని పోరాటాలు చేసిందన్నారు. వినతిపత్రాలు, ఆందోళన, సంతకాల సేకరణ, బస్సు చైతన్య యాత్రలు, పాదయాత్రలు 48 గంటలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వంటా వార్పుతో ప్రజలను చైతన్యవంతం చేసి పోరాడినట్టు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఐ(ఎం) ప్రశ్నలకు స్పందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వంలో కదలికలు వచ్చాయని బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

పత్తిలో తేమ నిబంధనలు సడలించాలి

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సీసీఐ కొనుగోలు కేంద్రం కోసం డిమాండ్

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా
- కనీస మద్దతు ధర లభించేలా వ్యవసాయ మంత్రి తుమ్మల కృషి చేయాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సీసీఐ పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలని, తేమ నిబంధనలు సడలించాలని, కనీస మద్దతు ధర లభించేలా మంత్రి తుమ్మల కృషిచేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. ఈ నామ్ పేరుతో జెండా పాట లేకుండా పత్తి కొనుగోళ్ల సమర్థనీయం కాదని తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, పత్తి కొనుగోళ్ల వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని పత్తి మార్కెట్‌లో కొనుగోళ్ల జరుగుతున్న తీరును యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు తదితరులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట రైతులు నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి పోతినేని మాట్లాడారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన అరకొర మద్దతు ధర క్వింటాలకు రూ. 7,521 కూడా లభించే పరిస్థితి లేదన్నారు. రూ.5000 నుంచి రూ.6700 లోపు ధరలకే అధిక మొత్తం పత్తిని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. సీసీఐ తేమ శాతం నిబంధనలు పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయని, తేమ శాతం నిబంధనలు సడలించి పత్తి కొనుగోళ్ల వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సమయంలో నిర్ణయం చేసిన ధర కూడా పత్తి కాటాలు సమయానికి కోత పెట్టటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నష్టం చేసే వారిపై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవసాయ సీజన్‌లో అధిక వర్షాలు, తెగుళ్లమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయిందని తెలిపారు. అరకొరగా పండిన పత్తి అమ్మకంలో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులకు మద్దతు ధర అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు, యర్రా శ్రీనివాసరావు, తాళ్ళపల్లి కృష్ణ, శీలం నరసింహారావు, ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, సుదర్శన్ రెడ్డి, చెరకుమల్లి కుటుంబరావు, కొల్లేటి ఉపేందర్, బోడేపూడి వీరభద్రం, పాపినేని రాంనర్సయ్య, బండారు యాకయ్య, హిమామ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.55 కోట్లు చెల్లించాం



(మొదటిపేజీ తరువాయి)

ఖజానా నుంచే రూ.55 కోట్లను నిర్వాహకులకు చెల్లించాలనీ, అవినీతే లేనిదానిపై సీబీఐ విచారణ ఎందుకని అన్నారు. ఈ విషయంలో అర్వింద్‌కుమార్ తప్పిదం ఏమీ లేదని స్పష్టం చేశారు. దమ్ముంటే సుంకిశాల గోడ కూలిన విషయంలో మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి సీబీఐని పంపే దమ్ము సీఎం రేవంత్‌రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. కక్షతో తనను అరెస్టు చేయిస్తే రెండు నెలలు జైల్లో ఉండి యోగా చేసుకుని వస్తాననీ, పునరుత్తేజంతో స్లిమ్ముగా తయారై రాష్ట్రంలో పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మోటార్ రేసింగ్‌ల గురించి సీఎం రేవంత్‌రెడ్డికి తెలియనట్టుందంటూ ఫార్ములా-1, ఫార్ములా-4, ఫార్ములా-ఈ రేసుల గురించి వివరించారు. గతంలో చంద్రబాబు జీనోమ్ వ్యాలీ పెడితే ఇప్పుడు దాని ఫలితాలు వస్తున్నాయనీ, ప్రపంచంలో మూడింట ఒకవంతు వ్యాక్సిన్‌లు ఇక్కడి నుంచే సరఫరా అవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా మార్చాలనే సదుద్దేశంతోనే ఫార్ములా-ఈను ఇక్కడ నిర్వహించామని తెలిపారు. ఆ రేసు తర్వాత ఈవీ పాలసీ తీసుకొచ్చామనీ, తద్వారా 16,331 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కీలకంగా ఉన్న చైనాకు చెందిన బీవైడీ సంస్థ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందనీ, కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో వెనక్కి తగ్గిందని చెప్పారు. ఫార్ములా-ఈ నిర్వహణ వల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందిగానీ తనకు పెద్దగా ఏం మిగలలేదని స్పాన్సర్‌గా వ్యవహరించిన ఏస్‌అర్బన్ పక్కకు తప్పుకుందని తెలిపారు. మరి అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. 24 రేసు నుంచి ఆ సంస్థ తప్పుకుంటే మరో స్పాన్సర్‌ను తర్వాత వెతుక్కోవచ్చుగానీ, ముందు నిర్వాహకులకు రూ.55 కోట్లు కట్టాలని హెచ్‌ఎండీఏ నిర్ణయించిందని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ఆ రేసును రద్దు చేశారని విమర్శించారు. దీనివల్ల రేసు నిర్వహించకుండానే ఆ కంపెనీకి అప్పనంగా రూ.55 కోట్లు పోయాయని తెలిపారు. ఆ రేసు రద్దు వల్ల తెలంగాణకు, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజికి నష్టం జరిగిందనీ, ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపైనా, మున్సిపల్ శాఖపైనా కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ రేసును చేపట్టలేనివారు 2036 ఒలింపిక్స్ గేమ్స్‌ను హైదరాబాద్‌లో ఎలా నిర్వహిస్తారని విమర్శించారు. వాటిని నిర్వహించాలంటే రూ.3 లక్షల కోట్ల దాకా అవసరమనీ, ఆ స్థాయిలో అంతర్జాతీయ ఈవెంట్ నిర్వహించే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా? అని ప్రశ్నించారు. హైడ్రా బ్లాక్‌మెయిల్ దందా అని విమర్శించారు. హైడ్రా, ఫార్మాసిటీ రద్దు, పేదల ఇండ్లను కూల్చడం వంటి ఘటనలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదనీ, అందుకే పెట్టుబడులు సరిగా రావడం లేదని చెప్పారు. సీఎం ఇలా దివాళాకోరు చేష్టలు చేస్తుంటే, ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతుంటే అప్పులెలా పుడతాయి? అని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు ఎక్కువ కాలం పని చేయవని సీఎంకు సూచించారు. తనను టార్గెట్ చేయడం మానుకుని హామీలు, గ్యారంటీల అమలుపై టార్గెట్ పెట్టి ముందుకెళ్లాలని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదనీ, ఆరుగ్యారంటీలు, 420 హామీల అమలు కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



వడ్డీ వ్యాపారుల తీరుపై భగ్గుమన్న ఆర్యవైశ్యులు

వేధింపులకు పాల్పడ్డ బీజేపీ నాయకుడు సస్పెండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ

వడ్డీ వ్యాపారుల వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. రోజురోజుకు వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల తీరును నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు గురువారం నగరంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ.. అధిక వడ్డీ వసూలు చేస్తూ కుటుంబంపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి తండ్రీకూతురు మృతికి కారకులైన వడ్డీ వ్యాపారులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అప్పు తీర్చేందుకు వారం రోజుల సమయం ఇవ్వాలని బతిమాలినా వడ్డీ వ్యాపారి భయభ్రాంతులకు గురిచేసి తనతో పాటు కూతురితో అసభ్యంగా మాట్లాడారని బాధితురాలు అనురాధ పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని అన్నారు. తండ్రి, కూతుళ్ళ మృతిపై పోలీస్ శాఖ వెంటనే పూర్తి విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు నగరంలో చోటు చేసుకోకుండా జిల్లా యంత్రా ఒగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

కూతురు మృతదేహం లభ్యం

వడ్డీవ్యాపారుల వేధింపులతో తీవ్ర మనస్తాపానికి గురై తల్లిదండ్రులు, కూతురు బాసర గోదావరిలో దూకగా.. తల్లిని స్థానికులు రక్షించిన విషయం విధితమే. తండ్రి మృతదేహం బుధవారమే లభించగా.. గురువారం కూతురు మృతదేహం గోదావరిలో పైకి తేలగా.. గజ ఈతగాళ్ల వెలికి తీశారు.



ఓ కుటుంబాన్ని వేధించి తండ్రీకూతురి ఆత్మహత్యకు కారణమయ్యాడనే ఆరోపణల నేపథ్యంలో బీజేపీ నాయకుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేశ్ కులచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిం చిన కారణంగా పార్టీ కంఠేశ్వర్ మండల అధ్యక్షులు రోషన్‌ను సస్పెన్షన్ చేస్తున్నామని, ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వాటి పట్ల నాయకులు దూరంగా ఉండాలని సూచించారు.

మూసీ మారేనా!

(మొదటిపేజీ తరువాయి)

మూసీ నది పునరుజ్జీవ సంకల్ప పాదయాత్ర చేయనున్నారు. రెండున్నర కిలోమీటర్లు ఆయన పాదయాత్ర చేస్తారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాలకుపైగా పంటలు సాగవుతున్నాయి. మూసీనది పరివాహకంలో ఆ నీరే సాగుకు ప్రధాన ఆధారం. ప్రజా ఆరోగ్యానికి హానికరమని తెలిసినా ప్రత్యామ్నాయం లేకపోవడంతో మూసీ నీటితోనే పంటలను పండించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీబీనగర్, పోచంపల్లి, చౌటుప్పల్, వలిగొండ, మోత్కూర్, ఆత్మకూర్, రామన్నపేట తదితర మండలాల్లో చాలామంది మూసీ నీటిపై ఆధారపడి సాగు చేస్తున్నారు. మూసీకి అనుబంధంగా ఉన్న పిలాయపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాలువ, భీమ లింగం కాల్వ, ఆసిఫ్ నహర్ ద్వారా మూసీ నీరు సాగుకు అందుతోంది. యాదాద్రిభువనగిరి జిల్లాలో సుమారు 70వేల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 115 వేల ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాల వరకు సాగవుతున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పారిశ్రామిక ప్రాంతాల నుంచి వ్యర్థాలు

మూసీ నది పరివాహక ప్రాంతం వెంట సుమారు 12 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయి. కేవలం జీడిమెట్ల ప్రాంతం నుంచే వెయ్యి మిలియన్ లీటర్ల మురికి నీరు మూసీలోకి వస్తున్నట్టు సమాచారం. అనేక ఫార్మా కంపెనీల నుంచి వస్తున్న విషపు నీరు, మందుల తయారీ నుంచి వచ్చిన సూపర్ బగ్స్ మూసీలోకి వదలడంతో కలుషితం అవుతున్నాయి. నాచారం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద చెరువు, పటేల్ చెరువులో శుభ్రపరచిన నీటిని పరిశ్రమల్లో యంత్రాలను చల్లబరిచేందుకు, కడిగేందుకు వినియోగిస్తున్నారు. దీనికితోడు ఇంటి వ్యర్థాలు, రసాయనాలతో కూడిన డిటర్జెంట్ మురికి నీరు కూడా మూసీలో కలుస్తున్నది. హైదరాబాద్ నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడిన వ్యర్థపదార్థాలను చిన్న చిన్న నాలాల్లోకి వదలడంతో.. అక్కడి నుంచి మూసీలో కలుస్తోంది. తద్వారా మూసీ మురికి కూపంగా మారింది. ప్రతిరోజూ జంట నగరాల నుంచి రెండేండ్ల కిందటి వరకు 350 మిలియన్ లీటర్ల మురికి నీరు కలిసేది.

క్రమంగా అది 1,625 మిలియన్ లీటర్లకు చేరుకుందని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. పారిశ్రామిక ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలకు అడ్డుకట్ట వేయకుండా మూసీ నది పునర్జీవం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. నది కాలుష్యానికి ప్రధాన కారణమైన పరిశ్రమల పై ఎలాంటి చర్యలూ లేకుండా నీటిని శుద్ధీకరణ చేస్తే ఏంటి ఉపయోగమని ప్రశ్నిస్తున్నారు.

మూసీ పునర్జీవం కోసమే సీఎం పాదయాత్ర
నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

మూసీ పరివాహక ప్రాంత రైతుల జీవనశైలి, ప్రజలు ఎదుర్కొంటున్న, సమస్యలు తెలుసుకొని నది పునరుజ్జీవానికి ప్రణాళిక రూపొందించడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర. సంగెం గ్రామం నుంచి రెండున్నర కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేస్తూ రైతులతో మాట్లాడటం, మత్స్య సంపద పెంపకం, మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కార దిశగా, మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలను స్వయంగా పరిశీలిస్తారు. మూసీ నది శుద్ధి ఎన్ని కిలోమీటర్లు చేయాలన్నది ఇంకా స్పష్టత రాలేదు. పరివాహక ప్రాంత పరిరక్షణే లక్ష్యంగా మూసీ పునరుజ్జీవం జరుగుతుంది.

పత్తి కొనుగోళ్ల వివరాల కోసం 'వెబ్ పోర్టల్'

- మంత్రి తుమ్మల వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పత్తి కొనుగోళ్ల వివరాలను ఇప్పటికప్పుడు రైతులకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం 'వెబ్ పోర్టల్'ను సిద్ధం చేసినట్టు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీని ద్వారా సీసీఐ ఇప్పటి వరకు ఎంత పత్తి కొనుగోలు చేసిందో, ఎన్ని క్వింటాళ్ల పత్తిని తిరస్కరించిందో ఈ వెబ్ పోర్టల్‌లో చూడవచ్చునని చెప్పారు. మార్కెటింగ్ అధికారులు, ప్రాంతీయ అధికారులు జిన్నింగ్ మిల్లులను ఆకస్మిక తనిఖీలు చేసి, రిపోర్టును డైరెక్టర్ మార్కెటింగ్ శాఖకు అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనమేరకు వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ అధికారులు పత్తి కొనుగోలు కేంద్రాలను కూడా పర్యవేక్షించాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో పత్తి కొనుగోళ్లపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధికారులు జిన్నింగ్ మిల్లులను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్రంలో మేజర్ మార్కెట్ కమిటీలను ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : జాక్టో



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లో జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో సెక్రెటరీ జనరల్ కె కృష్ణుడు, కోశాధికారి జి హేమచంద్రుడు, ప్రచార కార్యదర్శి ఎండీ అబ్దుల్లా, గౌరవ సలహాదారులు ఎం పర్వత్‌రెడ్డి, కోచైర్మెన్లు కె చైతన్య, పి చంద్రశేఖర్, డిప్యూటీ సెక్రెటరీ జి నగేష్ యాదవ్, దానయ్య, టి గీతాంజలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని ఉద్యోగ సంఘాలతో చర్చించి ఫిట్‌మెం ట్‌ను ప్రకటించాలని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి అన్ని రకాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని పేర్కొన్నారు. 317 జీవోపై మంత్రివర్గ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించి, పదోన్నతులు కల్పించాలని సూచించారు. అన్ని రకాల యాజమాన్యాల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. పారిశుధ్య కార్మికుల వేతనాలు అమ్మ ఆదర్శ పాఠశాల అకౌంట్‌లో జమ చేయాలని పేర్కొన్నారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమం టైంస్కే ల్‌ను ఇవ్వాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకూ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

కులగణనతో పేదల చదువుకు ఆటంకం లేకుండా చూడాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను కులగణన సర్వే విధులను నిర్వర్తించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద విద్యార్థులు విద్యపై తీవ్ర ప్రభావం పడుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. ఆ విద్యార్థుల చదువులకు ఆటంకాలు లేకుండా సర్వే చేపట్టాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఒకే టీచర్ రెండు, మూడు సబ్జెక్టులు బోధించే పరిస్థితి ఉందని తెలిపారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్న దగ్గర విద్యార్థులు చదువులు నష్టపోయే అవ కాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ ఏడాదిలో వర్షాల వల్ల ఎక్కువ రోజులు సెలవులు రావటం వల్ల విద్యార్థులకి ఇప్పటి వరకు సిలబస్ పూర్తి కాలేదని తెలిపారు. ప్రాథమిక విద్యలో ఫౌండేషన్ అత్యంత కీలకమనీ, ఒంటి పూట బడుల వల్ల తీవ్ర నష్టం పేదవిద్యార్థులకు జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే షిఫ్ట్ పద్ధతిలో అయినా ఉపాధ్యాయులను విడతల వారీగా వినియో గించుకుని ప్రాథమిక పాఠశాలలను పూర్తిస్థాయిలో నడపాలని సూచించారు.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు ఉద్యోగాలిచ్చేదెలా?

- నాడు పది జిల్లాలు, నేడు 33 జిల్లాలు
- స్థానికత ఆధారంగా కొన్ని జిల్లాల్లోనే కేటాయింపులుండే అవకాశం
- అన్ని జిల్లాలకు సర్దుబాటు చేయడంపై విద్యాశాఖ కసరత్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ-2008) అభ్యర్థుల నియామకాల ప్రక్రియ కొనసాగుతున్నది. అర్హులైన అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసేందుకు ఉన్నతాధికారులను ఉమ్మడి జిల్లాల వారీగా పరిశీలకులను పాఠశాల విద్యాశాఖ నియమించింది. శుక్రవారం నాటికి డీఎస్సీ-2008 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. డీఎస్సీ-2008లో నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలను ఇవ్వనుంది. అయితే ఆ ఉద్యోగాలను ఎలా ఇవ్వాలనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ-2008 నోటిఫికేషన్ వచ్చింది. నాడు తెలంగాణలో పది జిల్లాలే ఉన్నాయి. కానీ ఇప్పుడు పరిపాలనా సౌలభ్యం కోసం 33 జిల్లాలు అయ్యాయి. దీంతో డీఎస్సీ-2008 అభ్యర్థులను ఏ జిల్లాకు కేటాయించాలనే దానిపై విద్యాశాఖ అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. అందుకే ఆ అభ్యర్థులు ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదివారో పరిశీలిస్తున్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 ప్రకారం ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదివితే ఆ జిల్లాకు స్థానికులుగా మారతారు. దాన్నే ప్రాతిపదికగా తీసుకుంటే కొన్ని జిల్లాలకే కేటాయింపులుండే అవకాశమున్నది.

ఉదాహరణకు ఉమ్మడి రంగారెడ్డిలో ఎక్కువ మంది ప్రస్తుతం రంగారెడ్డి, మేడ్చల్ మల్కాగిజిరి జిల్లాలో చదివారు. ఆ రెండు జిల్లాలకు కేటాయించడానికి అవకాశమున్నది. కానీ వికారాబాద్‌కు కూడా కేటాయించాలంటే వారికి స్థానికత ఉండదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఐదు జిల్లాలుగా విభజించబడింది. ఇంకోవైపు పది మండలాలు ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో విలీనం అయ్యాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో స్థానికత ఉన్న వారిని ఏయే జిల్లాలకు కేటాయిస్తారనేది ఆసక్తికరంగా మారింది. వారి స్థానికత ఆధారంగా కేటాయిస్తే కొన్ని జిల్లాల్లో కేటాయింపులు జరుగుతాయి, కానీ మరో డీఎస్సీ ఎస్జీటీ పోస్టుల సంఖ్యపై ప్రభావం పడుతుంది. దీంతో చదువు ఆధారంగా స్థానికత, నివాసం ఆధారంగా స్థానికతలో అభ్యర్థులకు ఏ జిల్లాకు స్థానికులుగా ఉంటారన్న దానిపై ఆప్షన్ ఏమైనా విద్యాశాఖ అధికారులు ఇచ్చే అంశంపై పరిశీలిస్తున్నారు. డీఎస్సీ-2008లో నష్టపోయిన బీఈడీ అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా 2,367 మంది ఉన్నట్టు విద్యాశాఖ గుర్తించింది. వారిలో 1,241 మంది ప్రస్తుతం ఎస్జీటీ ఉద్యోగం పొందే అవకాశమున్నట్టు సమాచారం.



అబద్ధాల బీజేపీని ఓడించండి

- జార్ఖండ్ ఓటర్లకు బృందాకరత్ పిలుపు

రాంచీ : అసత్యాలు, వైషమ్యాలను పెంచే విష ప్రచారంతో కూడిన బీజేపీ బ్రాండ్ రాజకీయాలను ఓడించాలని జార్ఖండ్ ఓటర్లకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని బహరగొడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వపన్ మహతో తరపున గురువారం బృందాకరత్ ప్రచారం నిర్వహించారు. పాట్‌పురలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె మాట్లాడారు. స్వపన్ మహతో గిరిజనులు, దళితులు, ఇతర పేదల తరపున తాగు, సాగునీరు, భూహక్కులు, అటవీ హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. మహతోను గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్ బన్సూరి అధ్యక్షత వహించారు.

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లపై ఈడీ దాడులు

- ఫెమా చట్టం ఉల్లంఘించారని కేసులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

విదేశీ మారక ద్రవ్యం నియంత్రణ(ఫెమా) చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై ప్రముఖ ఈ-కామర్స్ కంపెనీలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు జరిపింది. గురువారం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, బెంగళూరులోని అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల కార్యాలయాలపై ఈ నాలుగు ప్రదేశాల్లోని మొత్తం 19 కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. ఫెమా చట్టాన్ని ఉల్లంఘించటమే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) నిబంధనలను కూడా ఉల్లంఘించారన్న ఆరోపణలపై అధికారులు ఈ దాడులను జరిపారు. ఈ సందర్భంగా సదరు కంపెనీల కార్యాలయాల్లో ఆ అకౌంట్ల నిర్వహణకు సంబంధించిన కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లను, ఇతర అకౌంట్స్ రికార్డులను ఈడీ అధికారులు స్వాధీనపర్చుకొని క్షుణ్ణంగా పరిశీలన జరిపినట్టు తెలిసింది.

అగ్రిగోల్డ్ స్కాంపై ఈడీ రెండో చార్జిషీట్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో డిపాజిటర్ల నెత్తిన వేల కోట్ల రూపాయల మేర కుచ్చుటోపీ తొడిగిన అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం నాంపల్లి ఎంఎస్‌జే కోర్టులో రెండో చార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌ను ఎంఎస్‌జే కోర్టు విచారణకు స్వీకరించింది. ఈ స్కాంకు సంబంధించి ఇప్పటికే ఈడీ అధికారులు అగ్రిగోల్డ్ యాజమాన్యానికి సంబంధించిన రూ.4,141 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. కాగా, తెలంగాణ, ఆంధ్ర, బెంగళూరు, ముంబయి తదితర ప్రాంతాల్లో కలిపి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించి రూ.6 వేల కోట్లకు పైగా డిపాజిట్లను యాజమాన్యం సేకరించి బోర్డు తిప్పేసినట్టుగా స్థానిక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైంది. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ అధికారులు తదుపరి దర్యాప్తును చేపట్టారు. 2020లోనే ఈ స్కాంకు సంబంధించి అగ్రిగోల్డ్ ఎండీ అవ్వా వెంకట రామారావుతో పాటు మరో ఇద్దరు మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వారు అవ్వావెంకట శేషు నారాయణరావు, అవ్వా హేమ సుందర వరప్రసాద్ లను దర్యాప్తు అధికారులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మొత్తం 14 మంది వ్యక్తులు, సంస్థలపై 2021లో హైదరాబాద్‌లోని పీఎంఎల్‌ఏ కోర్టులో మొదటి చార్జిషీటు దాఖలు కాగా.. 2023, సెప్టెంబర్‌లో కోర్టు విచారణ చేపట్టింది.

అగ్రిగోల్డ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్.. మొత్తం 19 లక్షల మంది కస్టమర్లు, 32 లక్షల మంది అకౌంట్ హోల్డర్ల నుంచి అధిక మొత్తంలో రిటర్న్ లేదా రెసిడెన్షియల్ ప్లాట్ ఆశజూపి రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో డిపాజిట్లు సేకరించిందన్న ఆరోపణలున్నాయి. ఇందుకోసం అగ్రిగోల్డ్ వేలాది మంది ఏజెంట్లను నియమించుకున్నదని తెలంగాణ, ఏపీ, కర్నాటక, ఒడిశా, అండమాన్ అండ్ నికోబార్‌లలో పలు ఎఫ్‌ఐఆర్‌లు దాఖలయ్యాయి. దాదాపు రూ.6380 కోట్లు వసూలు చేసినట్టు సమాచారం. అయితే, సదరు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ తన దర్యాప్తును ప్రారంభించింది.

ఇంటర్ బోర్డులో క్వశ్చన్ బ్యాంకు మాయం?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ బోర్డు కార్యాలయంలో క్వశ్చన్ బ్యాంకు మాయమైందన్న వార్త సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. అధికారుల నిర్లక్ష్యంతో లేదంటే కావాలనే క్వశ్చన్ బ్యాంకు మాయమైందా?అనే అనుమానాలు వస్తున్నాయి. ఇంటర్ వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాల్లో తప్పులు దొర్లకుండా ఉండేందుకు క్వశ్చన్ బ్యాంకు తయారు చేస్తారు. దాని ఆధారంగానే ఇప్పటి వరకు ఇంటర్ ప్రశ్నాపత్రాలు రూపొందించారు. ఇప్పుడు ప్రశ్నాపత్రం తయారు చేసే వారికే ప్రశ్నలు రూపొందించాలంటూ అధికారులు చెప్పినట్టు సమాచారం. దీంతో ప్రశ్నాపత్రంలో తప్పులు దొర్లే అవకాశముందని విద్యావేత్తలు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నట్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇంటర్ బోర్డు ఖండన

క్వశ్చన్ బ్యాంకు మాయమైందంటూ వచ్చిన వార్త అవాస్తమని ఇంటర్ బోర్డు ఖండించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణాధికారి (సీవోఈ) జయప్రదబాయి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రచార, ప్రసార మాధ్యమాల్లో ఆ వార్త ప్రసారం కావడం అవాస్తవమనీ, అది తప్పుడు వార్త అని తెలిపారు. కేఏ పాల్ అనే వ్యక్తి ఈ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేశారనీ, ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. సమాజంలో భయాందోళనల పరిస్థితిని సృష్టించడం సరైంది కాదని తెలిపారు.

మీడియా అవార్డులకు నామినేషన్లు ఆహ్వానించిన ఇసిఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓటర్లలో చైతన్యం, ఓటుపై అవగహన కల్పించడంలో మీడియా చేసిన కృషికి గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. అందులో భాగంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో, సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందించనుంది. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు ఆయా మీడియా సంస్థలు ప్రచురించిన కథనాలు, ప్రసారం చేసిన స్టోరీలను డిసెంబర్10లోగా బిఆర్‌కెఆర్ భవనంలోని సిఇవొ కార్యాలయంలో అందజేయాలని సిఇవొ సుదర్శన్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

18న జడ్చెర్ల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

ఈనెల 18న జడ్చెర్ల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మున్సిపల్ చట్టం నిబంధనల ప్రకారం 18న ఉదయం 11గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహిస్తారు. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు.

పాలక సంకీర్ణంలో రాజకీయ సంక్షోభం

- ముందస్తు ఎన్నికలకు వెళ్ళనున్న జర్మనీ

బెర్లిన్ : జర్మనీలో బుధవారం పెను రాజకీయ సంక్షోభం నెలకొంది. ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ పాలక సంకీర్ణం కుప్పకూలడంతో ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాలో ట్రంప్ తిరిగి అధికారంలోకి రావడం వల్ల వాణిజ్య, భద్రతా సం బంధాలపై ప్రభావం వుండగలదని జర్మనీ ఆందోళనలు చెందుతున్న వేళ... ఈ సంక్షోభం నెలకొంది. జనవరి 15కల్లా విశ్వాస ఓటును కోరాలని భావిస్తున్నట్లు షుల్జ్ తెలిపారు. తద్వారా ముందస్తు ఎన్నికలకు మార్గం సుగమం చేయాలా లేదా అనేది పార్లమెంట్ సభ్యులు నిర్ణయిస్తారని అన్నారు. అదే గనుక జరిగితే మార్చిలో ఎన్నికలు వుండవచ్చు. అంటే షెడ్యూల్ కన్నా ఆరు మాసాలు ముందుగానే ఎన్నికలకు వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

ఫిరాయింపుల కేసు విచారణ నేటికి వాయిదా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్‌లో చేరిన శాసనసభ్యులపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరుపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఈ వ్యవహారంపై గతంలో సింగిల్ జడ్జి, అనర్హత పిటిషన్లపై నాలుగు వారాల్లోగా విచారణ షెడ్యూలును నిర్ణయించాలన్న తీర్పును రద్దు చేయాలంటూ అసెంబ్లీ సెక్రటరీ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టేయాలని కోరారు. షెడ్యూల్ నిర్ణయించాలని స్పీకర్‌కు ఆదేశిస్తే ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని అసెంబ్లీ సెక్రటరీ అప్పీల్ దాఖలు చేయడం చెల్లదన్నారు. సింగిల్ జడ్జి తీర్పు వివరాలను అసెంబ్లీ సెక్రటరీ, స్పీకర్‌కి నివేదించడం వరకే ఆయన విధి అన్నారు. కాబట్టి సెక్రటరీ వేసిన అప్పీలు విచారణార్హం కాదన్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, దానంపై బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా వేసిన పిటిషన్లల్లో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని అసెంబ్లీ సెక్రటరీ వేసిన అప్పీళ్లను చీఫ్ జస్టిస్ బెంచ్ గురువారం విచారించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల



తరపు న్యాయవాదులు వాదిస్తూ, స్పీకర్ రాజ్యాంగ పదవిని నిర్వస్తారనీ, స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలు ఇవ్వడానికి వీల్లేదన్నారు. దీనిపై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

కల్లు దుకాణాలను కట్టడి చేయాలి

హైదరాబాద్ సిటీలో, దానికి ఐదు కిలోమీటర్ల దూరం వరకు కల్లు దుకాణాలు ఏర్పాటు చేయరాదన్న ప్రభుత్వ ఉత్తర్వుల అమలు కావడం లేదంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు గురువారం విచారించింది. ఇదే తరహాలో గతంలో దాఖలైన పిటిషన్‌తో కలిపి తదుపరి విచారణ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ బెంచ్ ప్రకటించింది. సరూర్‌నగర్‌కు చెందిన ఎస్.బాలరాజ్ వేసిన పిల్‌లో సిటీకి 50-60 కిలోమీటర్ల వరకు కల్లు చెట్లు లేవని, అయినా తాటి కల్లు అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. కల్తీ కల్లు వల్ల పలువురి ఆరోగ్యం దెబ్బతింటోందని పేర్కొన్నారు.

చందాదారుల వివరాలు ఇవ్వండి

మార్గదర్శి ఫైనాన్సియర్స్ చందాదారు వివరాలను పెన్‌డ్రైవ్‌లో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్‌కు ఇవ్వాలంటూ ఆ సంస్థను హైకోర్టు ఆదేశించింది. పెన్‌డ్రైవ్‌లో వివరాలు ఇస్తే జరిగిన అక్రమాలను వివరిస్తామని ఉండవల్లి చెప్పిన కారణంగా ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఆయా వివరాలను ఇతరులకు ఇవ్వరాదని ఉండవల్లిని ఆదేశించింది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు, ఆర్‌బీఐలు కౌంటర్లు వేయాలని నోటీసులు ఇచ్చింది. మార్గదర్శి ఫైనాన్షియర్లు చట్ట వ్యతిరేకంగా చందారుల నుంచి డిపాజిట్లను సేకరిస్తున్నారంటూ ఉండవల్లి వేసిన కేసు విచారణను జనవరి 3కు వాయిదా వేస్తూ జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు బెంచ్ గురువారం ఆదేశాలిచ్చింది.

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా క్షేత్రస్థాయి పోరాటాలు



- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు అప్పు పుట్టట్లేదు
- తెలంగాణలో హామీల అమలులో చతికిలపడ్డ రేవంత్‌రెడ్డి సర్కారు : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా క్షేత్రస్థాయి పోరాటాలను ఉధృతం చేయాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సికింద్రాబాద్‌లో సంస్థాగత ఎన్నికల పర్వం-2024 పేరిట రాష్ట్రస్థాయి వర్క్‌షాపును బీజేపీ నిర్వహించారు. అందులో జాతీయ సంస్థాగత ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ , రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ డీకే అరుణ, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రధాన నాయకులు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆయా రాష్ట్రాలో హామీల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పుడు చతికిలపడ్డాయన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి కూడా లేదనీ, ఆ ప్రభుత్వాలకు అప్పులు కూడా పుట్టట్లేదని వివరించారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కార్ వచ్చాక ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయిందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేలా 15వ తేదీ వరకు సభ్యత్వ సేకరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో 31 లక్షల సభ్యత్వం పూర్తయిందని చెప్పారు. జమ్మూకాశ్మీర్ నుంచి తమిళనాడు వరకూ కుటుంబ పార్టీలు పాలన సాగిస్తున్నాయనీ, దీనికి బీజేపీ పూర్తి వ్యతిరేకమని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు ఏ భూములను తాకట్టు పెట్టి అప్పు తీసుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో చివరి గింజ వరకూ కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. కానీ, ఇక్కడి ప్రభుత్వం మధ్యవర్తులు, మిల్లర్లు, దళారీలతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్న పరిస్థితి ఉందని చెప్పారు.

ఎత్తయిన స్వర్ణగోపురం యాదాద్రిదే కావడం గర్వకారణం

- బ్రహ్మోత్సవాల లోపే బంగారు తాపడం పనులు పూర్తి
- ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మహాకుంభాభిషేకం : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణకు గర్వకారణమని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. రాష్ట్రంలో దేవాలయాలను మరింత తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామన్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదాద్రి దేవాలయ అభివృద్ధి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ పనులపై సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో మంత్రి సురేఖ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్) కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్ కొండిబా, వైటీడీఏ వైస్



చైర్మెన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్లు కృష్ణవేణి, జ్యోతి, ఆర్జేసీ రామకృష్ణారావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటీడీఏ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, తదితరులు అందులో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను వైటీడీఏ వైస్ చైర్మెన్ కిషన్‌రావు వివరించారు.

దేవాలయ భవిష్యత్ అవసరాల నిమిత్తం సేకరించాలనుకున్న 101.10 ఎకరాల భూమికి సంబంధించిన ఫైలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఉందని తెలిపారు. వైటీడీఏకు కేటాయించిన మొత్తం బడ్జెట్, అందుబాటులో వున్న నిధులు, ఇప్పటికే నిర్ధారించి, పెండింగ్ లో వున్న పనులకు కావాల్సిన నిధులు తదితరాలను వివరించారు. గాలి గోపురం విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి పరిహారంలో భాగంగా అందించనున్న ప్రయోజనాలపై మంత్రి ఆరా తీశారు. షెట్టర్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి 162 మంది లబ్దిదారులకు అందించాలని సూచించారు. సీఎం సమీక్ష నేపథ్యంలో కచ్చితమైన వివరాలతో రావాలని మంత్రి సురేఖ వైటీడీఏ అధికారులను ఆదేశించారు.

విమాన గోపురానికి బంగారు తాపడం పనుల వివరాలను ఆరా తీశారు. మొత్తం 10 వేల చదరపు అడుగుల బంగారు తాపడం సంబంధిత పనులకు గానూ నేటి వరకు 1600 చదరపు అడుగుల పని పూర్తి చేసినట్టు మంత్రికి ఈవో వివరించారు. ఈ నెల 15 నుంచి విమాన గోపురానికి బంగారు తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. దీని నిమిత్తం 60 కిలోల బంగారం, గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ ఛార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లు ఖర్చవుతున్నదని వివరించారు. మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్రహోత్సవాల కంటే ముందే పనులు పూర్తిచేయించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి మహా కుంభాభిషేకం జరిపి తర్వాత బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు.

పాలస్తీనా అటాకర్ల కుటుంబాలను పంపేస్తాం

- చట్టాన్ని ఆమోదించిన ఇజ్రాయిల్
- గాజాలో 27మంది మృతి
- బీరుట్ విమానాశ్రయం సమీపంలో దాడులు

జెరూసలేం : దాడులకు పాల్పడిన, తీవ్రవాదులైన పాలస్తీనియన్ల కుటుంబ సభ్యులను గాజా, ఇతర ప్రాంతాలకు పంపించేసేందుకు అనుమతించే చట్టాన్ని గురువారం ఇజ్రాయిల్ పార్లమెంట్ ఆమోదించింది. ప్రధాని నెతన్యాహుకి చెందిన లికుడ్ పార్టీ సభ్యులు, నెతన్యాహ మితవాద మిత్రపక్షాలు ఈ చట్టాన్ని సమర్ధిస్తున్నాయి. 61-41 ఓట్ల తేడాతో పార్లమెంట్ సభ్యులు ఆమోద ముద్ర వేశారు. ఇజ్రాయిల్‌లోని పాలస్తీనా పౌరులకు, అలాగే తమ కుటుంబ సభ్యుల దాడుల గురించి ముందుగానే తెలిసిన లేదా తీవ్రవాద చర్యలకు మద్దతిచ్చే అనుబంధ తూర్పు జెరూసలేం నివాసులకు ఈ చట్టం వర్తిస్తుంది. వారందరినీ ఏడు నుండి 20ఏళ్ళ కాలానికి గాజాకు లేదా మరే ఇతర ప్రాంతాలకైనా తరలిస్తామని ఆ చట్టం పేర్కొంటోంది. తీవ్రవాదుల్లో ఇజ్రాయిల్ పౌరులు వున్నా వారి పరిస్థితి కూడా ఇదేనని తెలిపింది. ఇజ్రాయిల్ జనాభాలో దాదాపు 20శాతం మందిగా వున్న పాలస్తీనియన్లు ఆ దేశంలోనే జీవిస్తున్నారు. వారికి పౌరసత్వం, ఓటు హక్కు వున్నా, విపరీతమైన వివక్ష కూడా అమలవుతూ వుంటుంది. తీవ్రవాద చర్యలతో సంబంధముంటే వారు టీచర్లైనా ముందస్తు నోటీసుల్లేకుండానే ఉద్యోగాల్లోనుండి తీసేయడానికి కూడా ఈ చట్టం అనుమతినిస్తోంది. ఇక్కడి వారందరికీ గాజాలోని వారితో సన్నిహిత కుటుంబ సంబంధాలు వున్నాయి. అలాగే వీరు పాలస్తీనా ప్రయోజనాల పట్ల సానుభూతితో



వ్యవహరిస్తారు. ఇదిలా వుండగా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌కు ఈ చట్టం వర్తిస్తుందా లేదా అనేది ఇంకా తెలియరాలేదు. దాడులకు పాల్పడిన వారి కుటుంబ నివాసాలను ధ్వంసం చేయాలన్న విధానాన్ని సుదీర్ఘ కాలంగా వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ అమలు చేస్తూనే వుంది. ఇజ్రాయిల్ అత్యున్నత న్యాయస్థానంలో దీన్ని సవాలు చేసే అవకాశాలు కూడా తక్కువగానే వున్నాయని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఇజ్రాయిల్ డెమోక్రసీ ఇనిస్టిట్యూట్‌లో సీనియర్ పరిశోధకులు డాక్టర్ ఎరాన్ షామిర్ బోరర్ వ్యాఖ్యానించారు.

బీరుట్ విమానాశ్రయం సమీపంలో దాడులు

రాజధాని బీరుట్ దక్షిణ శివార్లలో, అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని ప్రాంతంలో ఇజ్రాయిల్ ఆర్మీ బుధవారం రాత్రి దాడులకు పాల్పడింది. అయినా గురువారం ఉదయం విమానాశ్రయం సాధారణంగానే పనిచేస్తోందని రవాణా మంత్రి తెలిపారు. ఎలాంటి సమస్య లేకుండా విమానాల రాకపోకలు జరుగుతున్నాయని చెప్పారు. విమానాశ్రయం సరిహద్దు గోడకు ఆనుకుని వున్న ఫ్యాక్టరీ దారుణంగా దెబ్బతిందని మీడియా వార్తలు పేర్కొన్నాయి. ఇజ్రాయిల్‌లోని ప్రధాన అంతర్జాతీయ రవాణా కేంద్రమైన బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో గల సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నామని హిజ్బుల్లా ప్రకటించిన నేపథ్యంలో ఆర్మీ ఈ దాడులకు పాల్పడింది. దాడుల వల్ల కొన్ని భవనాలకు స్వల్పంగా నష్టం జరిగినా టెర్మినల్ భవనానికి ఏం జరగలేదని విమానాశ్రయ అధికారి చెప్పారు. తూర్పు లెబనాన్‌లోని బెకా లోయ, బాల్‌బెక్ నగరంలో జరిగిన వైమానిక దాడుల్లో 40మంది మరణించారని, 53మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

గాజాలో దాడులు : 27మంది మృతి

గురువారం తెల్లవారు జాము నుండి గాజావ్యాప్తంగా జరిగిన దాడుల్లో 27మంది మరణించారు. వీరిలో 19మంది ఉత్తర గాజాలో దాడుల్లో చనిపోయారని వైద్య బృందాలు తెలిపాయి. ఉత్తర గాజాను పూర్తిగా దారుణమైన రీతిలో ఆర్మీ దిగ్బంధించడంతో పరిస్థితులు సన్నగిల్లుతున్నాయని, యావత్ ప్రపంచం చూస్తుండగానే ప్రజల ఆకలితో అలమటిస్తూ కన్ను మూయడం ఖాయంగా కనిపిస్తోందని ఐక్యరాజ్య సమితి మానవతా చీఫ్ జోయాస్ ఎంసూయ హెచ్చరించారు. మరోవైపు అమెరికాలో తయారైన అత్యంత అధునాతనతమైన ఎఫ్-15 విమానాలను 25 విమానాలను కొనుగోలుచేయడానికి ఇజ్రాయిల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఇజ్రాయిల్ రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఉత్తర గాజాలోని వారిని వారి ఇళ్లకు వెళ్లేందుకు అనుమతించేది లేదని ఆర్మీ స్పష్టం చేసింది.

కాంగ్రెస్ నేతల ఫోటోలతో ఫుడ్‌కిట్లు

- వాయనాడ్ ఉప ఎన్నికల్లో రాజకీయ దుమారం

వాయనాడ్ : కేరళలోని వయనాడ్ లోకసభ స్థానానికి ఉప ఎన్నికకు కొన్ని రోజుల ముందు కాంగ్రెస్ నాయకుల ఫోటోలతో ఉన్న దాదాపు 30 ఫుడ్‌కిట్లు లభ్యం కావడం రాజకీయ దుమారానికి కారణమయింది. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కర్నాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కె.శివకుమార్ వంటి కాంగ్రెస్ నాయకులు ఫోటోలు ఉన్న ఈ కిట్లలో టీపొడి, పంచదార, బియ్యంతో పాటు ఇతర కిరణా సామాగ్రి ఉంది. ఈ కిట్లను ఒక స్థానిక కాంగ్రెస్ నాయకుడు నివాసానికి సమీపంలో ఉన్న ఒక ఫోర్ల్ మిల్లులో ఎన్నికల కమిషన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ గురువారం స్వాధీనం చేసుకుంది. ఓటర్లకు పంపిణీ చేసేందుకు ఈ కిట్లను తీసుకొచ్చారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న వామపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ మాత్రం ఈ కిట్లను వాయనాడ్ కొండచరియలు విరిగిపడిన విపత్తు బాధితులకు పంపిణీ చేయడానికి తీసుకొచ్చినట్లు చెబుతోంది.

వాయనాడ్ లోక్‌సభ స్థానానికి 13న ఉప ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ, సీపీఐ అభ్యర్థిగా సత్యన్ మొకేరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీ చేస్తున్నారు.

జైశంకర్ సమావేశాన్ని ప్రసారం చేసినందుకు..

- ఆస్ట్రేలియా మీడియాను బ్లాక్ చేసిన కెనడా

న్యూఢిల్లీ : కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమవేశాన్ని ప్రసారం చేసినందుకు ఆస్ట్రేలియా మీడియాను కెనడా బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జైశంకర్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ పాల్గొన్న విలేకరుల సమావేశాన్ని ప్రసారం చేసినందుకు ఆస్ట్రేలియా టుడే అనే మీడియా సంస్థను కెనడా బ్లాక్ చేసిందని చెప్పారు. 'కెనడా చర్యతో మేం ఆశ్చర్యపోయాం. ఇది మాకు వింతగా ఉంది. వాక్ స్వాతంత్య్రం పట్ల కెనడా యొక్క వంచనను ఇలాంటి చర్యలు వెల్లడిస్తాయి' అని అన్నారు. కెనడా చర్యలతో జైశంకర్ ప్రస్తావించిన మూడు అంశాలు ఆ దేశ ప్రజలకు తెలియకుండా పోయాయని చెప్పారు. భారత్‌పై కెనడా చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, కెనడాలో భారతీయ దౌత్యవేత్తలపై నిఘా ఆమోదయోగ్యం కాదని మీడియా సమావేశంలో జైశంకర్ చెప్పినట్లు జైస్వాల్ తెలిపారు. అలాగే భారత్ వ్యతిరేక విషయాలకు కెనడా రాజకీయాల్లో స్థానం ఇచ్చారని జైశంకర్ పేర్కొన్నారని, ఇప్పుడు ఈ విషయాలు కెనడా ప్రజలకు తెలియకుండా పోయాయని అన్నారు.

బిష్ణోయ్, దావూద్ టీ షర్టులు

- విక్రయిస్తున్న ఆన్‌లైన్ సంస్థలపై కేసు

ముంబయి : గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంలను కీర్తిస్తూ ఉన్న టీ-షర్టలను విక్రయిస్తున్న కొన్ని ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై మహారాష్ట్ర పోలీసు సైబర్ విభాగం కేసు నమోదు చేసినట్లు అధికారులు గురువారం తెలిపారు. 'నేరస్థులను ఆరాధించే విధంగా ఉత్పత్తులు రూపొందించడం, యువ మనస్సులను ప్రతికూలంగా ప్రభావితం చేసే ప్రచారం సమాజానికి గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి' అని ఒక అధికారి తెలిపారు. సైబర్ సెక్యూరిటీ అధికారుల నిఘాలో ఫ్లిప్‌కార్ట్, అలీఎక్స్‌ప్రెస్ వంటి ఈ-కామర్స్ సంస్థలు, టీషాపర్, ఎట్సీ వంటి మార్కెట్ ప్లేస్‌ల్లోనూ బిష్ణోయ్, దావూద్‌లను కీర్తిస్తూ టీషర్టలను విక్రయిస్తున్నట్లు వెల్లడయిందని చెప్పారు. ఇలాంటి అభ్యంతరకరమైన ఉత్పత్తులను విక్రయిస్తున్నందుకు బిఎన్ఎస్‌లోని సెక్షన్ 192, 196, 353 కింద, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని నిబంధనల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రాజీ కుదిరితే.. లైంగిక వేధింపుల కేసు మూసివేయలేం


- స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల కేసులో ఇరు పక్షాలు రాజీని కుదుర్చుకున్నంత మాత్రాన ఆ కేసును మధ్యలోనే మూసివేయలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎందుకంటే ఇటువంటి హేయమైన నేరాలు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని కనబరుస్తాయని గురువారం వ్యాఖ్యానించింది. రాజస్థాన్‌లోని సవాయి మదోపూర్ జిల్లాలోని ఒక స్కూల్లో 16ఏండ్ల బాలికను టీచర్ లైంగికంగా వేధించారన్న ఆరోపణలపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను రాజస్థాన్ హైకోర్టు కొట్టివేసింది. ఈనేపథ్యంలో సుప్రీం కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. ఎఫ్‌ఐఆర్‌ను, ఇతర కార్యకలాపాలను కొట్టివేయడానికి రూపొందించిన చట్టాన్ని హైకోర్టు తప్పుగా అర్థం చేసుకుందని, తప్పుగా అమలు చేసిందని జస్టిస్ రవి కుమార్, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. చిన్నారులపై జరిగిన ఇటువంటి నేరాలను చాలా తీవ్రమైనవిగా, హేయమైనవిగా చూడాల్సి వుందని పేర్కొంది. ఇటువంటి నేరాలను సమాజానికి వ్యతిరేకంగా జరిగినవిగా భావించాల్సి వుంటుందని, అంతేకానీ తేలిగ్గా తీసుకోరాదని సూచించింది. అసలు హైకోర్టు, కేసును కొట్టేయాలనే నిర్ధారణకు ఎలా వచ్చిందో తమకు అర్థం కావడం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. టీచర్, బాధితురాలి తండ్రి చేసిన వాదనలను కూడా కోర్టు తిరస్కరించింది. హయ్యర్ సెకండరీ స్కూల్లో ఇటువంటి తీవ్రమైన సంఘటన చోటు చేసుకున్నప్పుడు అదేదో ప్రయివేటు వ్యవహారమని, సమాజంపై అదెలాంటి ప్రభావం చూపదని భావించరాదని పేర్కొంది.

సల్మాన్ రష్దీ సెటానిక్ వర్సెస్ పుస్తకం కొనుక్కోవచ్చు !

- ఢిల్లీ వ్యక్తికి హైకోర్టు అనుమతి



న్యూఢిల్లీ : రచయిత, బుకర్ ప్రైజ్ విజేత సల్మాన్ రష్దీ రచించిన సెటానిక్ వర్సెస్ పుస్తకాన్ని కొనుక్కునేందుకు ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తిని ఢిల్లీ హైకోర్టు అనుమతించింది. వివాదాస్పదమైన ఈ పుస్తకాన్ని దిగుమతి చేసుకోవడాన్ని నిషేధిస్తున్న 1988 నాటి నోటిఫికేషన్‌ను కోర్టుకు అందజేయడంలో కేంద్రం విఫలమైందని, దాంతో ఆ పుస్తకాన్ని పిటిషనర్ కలిగి వుండొచ్చునని కోర్టు తెలిపింది. ఈ పుస్తకం దిగుమతులను, అమ్మకాలను నిషేధించిన తొలి దేశాల్లో భారత్ వుంది. ఇందులోని సమాచారం ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా వుందనే ఆందోళనలతో కేంద్రం ఈ చర్య తీసుకుంది. 1988 అక్టోబరు 5న కేంద్ర పరోక్ష పన్నుల, సుంకాల బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్ కాపీని కోర్టుకు అందజేయడంలో కేంద్రం విఫలమైందని జస్టిస్ రేఖా పల్లి, జస్టిస్ సౌరభ్ బెనర్జీలతో కూడిన బెంచ్ పేర్కొంది. పుస్తకం కలిగివుండేందుకు అనుమతించాలని కోరుతూ దాఖలైన ప్రస్తుత పిటిషన్ 2019 నుండి పెండింగ్‌లో వుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అటువంటి నోటిఫికేషన్ ఏదీ అమల్లో లేదని భావించడం మినహా తమకు మరో ప్రత్యామ్నాయం లేదని బెంచ్ పేర్కొంది. ఈ మేరకు ఈ నెల 5న ఆదేశాలు జారీ చేసింది. ఈ పుస్తకానికి సంబంధించి చట్టంలో అందుబాటులో వున్న చర్యలన్నీ పిటిషనర్ సాందీపన్ ఖాన్ తీసుకోవచ్చని పేర్కొంది.

భారతీయులు కష్టజీవులు

- దేశాభివృద్ధిలోనూ కీలకపాత్ర : ఆస్ట్రేలియా 'మీట్ అండ్ గ్రీట్'లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారతీయులు ఎంతో కష్టజీవులనీ, తమ పని చేసుకుంటూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కొనియాడారు. బుధవారం ఆస్ట్రేలియా సిడ్నీలోని ఉడ్‌క్రాఫ్ట్ కమ్యూనిటీ సెంటర్‌లోతెలంగాణ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడారు. తెలంగాణ కమ్యూనిటీ ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి మన్యం, నవనీత్‌రెడ్డి కే, దేవిప్రసాద్ మేక, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్ .ఏ, డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీపావళి సంబురాల్లో స్పీకర్‌తోపాటు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్‌ముదిరాజ్,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలుగు వారు ఎక్కడున్నా నోటి నిండా ఆప్యాయంగా పలకరిస్తారని చెప్పారు. సీపీఏ కాన్ఫరెన్స్ కోసం ఆస్ట్రేలియా వచ్చిన తమను ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికి ఆహ్వానించారని తెలిపారు. భారతీయులు శాంతస్వభావులనీ, గొడవల జోలికి పోకుండా తమ పని తాము చేసుకుంటారని కొనియాడారు. అందుకే భారతీయులంటే ప్రపంచంలోని మిగతా దేశాల ప్రజలకు ప్రేమ, అభిమానం ఉందన్నారు. ఉద్యోగ, వ్యాపార అవకాశాల కోసం భారతీయులు ప్రపంచ నలుమూలలకు పోతున్నారని తెలిపారు. 'ఏ దేశ మేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవం' అని రాయప్రోలు సుబ్బారావు చెప్పిన విషయాన్ని ఆచరిస్తున్నారని చెప్పారు. తెలుగు ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినా అభివృద్ధిలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఫోర్త్ సిటీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. యువత కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. అన్ని వర్గాల పేద పిల్లలు ఒకే చోట చదువుకునేలా ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మూసీ పునరుజ్జీవనం, హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణ కోసం యుద్ధమే చేస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలో సమర్థవంతమైన పారిశ్రామిక విధానముందనీ, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. మన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యములు కావాలని ఆయన సూచించారు.

మహిళ మెడలోంచి పుస్తెలతాడు చోరీ

- చైన్ స్నాచింగ్‌తో ఉలిక్కిపడ్డ టేకుమట్ల
- భయాందోళనలో ప్రజలు

నవతెలంగాణ-టేకుమట్ల



ఓ మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును గుర్తుతెలియని ఇద్దరు యువకులు లాక్కెళ్ళిన ఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని రాఘవరెడ్డిపేట- ఉప్పలపల్లి గ్రామాల మధ్య బుధవారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పులి గోర్ల వనజ-చేరాలు వారి పత్తి పంటను కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని మార్కెట్ యార్డులో అమ్ముకున్నారు. తిరిగి వారి బంధువుల ఇంటి వద్ద జరగనున్న ఫంక్షన్‌కు వారి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఈ క్రమంలో టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని రాఘవరెడ్డిపేట-ఉప్పలపల్లి గ్రామ శివారులో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు పల్సర్ బైక్‌పై హెల్మెట్, మాస్కులు ధరించి వారి ద్విచక్ర వాహనం వద్దకు వచ్చి వనజ మెడలో నుంచి పుస్తెలతాడును లాక్కెళ్లారు. దాంతో వనజ - చేరాలు అరుపులు, కేకలు పెట్టగా గ్రామస్తులు ఉలిక్కిపడి నిందితులను ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకుని పరారయ్యారు. పుస్తెలతాడు.. సుమారు మూడున్నర తులాలు ఉన్నట్టు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గోగికారి ప్రసాద్ తెలిపారు.

ఏసీబీకి చిక్కిన విద్యాశాఖ అధికారి

- ఉపాధ్యాయురాలి నుంచి రూ.50వేల లంచం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారి రవీందర్ రూ.50 వేలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీకి పట్టుబడ్డారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ కృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కల్పించిన విషయం విదితమే. ఒకే సామాజిక తరగతికి చెందిన తన కన్నా చిన్న వయసు ఉన్న వారికి ప్రమోషన్స్ వచ్చాయని, తనకు సీనియార్టీ దక్కలేదని ఓ ఉపాధ్యాయురాలు విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారి రవీందర్‌ను సంప్రదించారు. తనకు న్యాయం చేయాలని పలుమార్లు కలిశారు. ఉద్యోగోన్నతుల విషయం కోర్టులో ఉందని, ముందుగా కోర్టుకు వెళ్లి అనుమతి తీసుకోమని ఆ అధికారి సూచించారు. ఆమె ఇటీవల కోర్టు నుంచి అనుమతి తీసుకొచ్చానని విద్యాశాఖ అధికారిని కలువగా.. రెండు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దాంతో ఆమె ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్‌ను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు.. ఆ ఉపాధ్యాయురాలు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న అధికారి ఇంటికెళ్లారు. రూ.50వేలు ఇస్తుండగా.. రవీందర్‌ను పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి)

దూరం పెరగనుంది. గుంటూరుపల్లి రైతుల మాత్రం గాడిపల్లి మీదుగా శంభునిపేటకు రహదారిని నిర్మిస్తే బాగుంటుందని, అవసరమైతే టన్నెల్ రహదారిని నిర్మించినా సౌలభ్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

ప్రత్యామ్నాయంగా లక్ష్మీపురంలో భూములు

విమానాశ్రయానికి భూములు ఇచ్చే రైతులకు ప్రత్యామ్నాయంగా నష్టపరిహారంలో భాగంగా భూమికి బదులు భూమి ఇచ్చేందుకూ మంత్రి సురేఖ హామీ ఇచ్చారు దాంతో తిమ్మాపూర్ శివారు లక్ష్మీపురం, ఫించన్‌పూర్‌లో ఉన్న ప్రభుత్వ భూములు ఇవ్వడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. రైతులకు ఇచ్చే ఆయా భూములను ప్లాటింగ్ చేసి రోడ్డు వసతి కల్పించి ఇచ్చేలా రైతులకు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. 4వ పోలీసు బెటాలియన్ భూములు తీసుకోవడానికి రైతులు కూడా సంసిద్ధత వ్యక్తం చేయడంతో ఇందుకనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్‌ను మంత్రి సురేఖ ఆదేశించారు. కాగా, గత ప్రభుత్వం తిమ్మాపూర్ సమీపంలోని భూమిని వరంగల్ సెంట్రల్ జైలు నిర్మాణం కోసం కేటాయించడం గమనార్హం.

భూమికి భూమే కావాలె : మహ్మద్ షాన్, రైతు, నక్కలపల్లి

విమానాశ్రయం కింద భూమి కావాలని ప్రభుత్వం అడుగుతాంది.. భూమికి భూమిస్తనే ఇస్తం అని చెప్పినం. డబ్బులేం చేసుకుంటం.. నాకు 1.20 ఎకరాలుంది. ఈ భూమి మొత్తం విమానాశ్రయంలో పోతాంది.. ధరణిలో కేవలం 14 గుంటలే నమోదు చేసింన్రు.. 1.06 ఎకరాలు నమోదు చేయాలంటే విమానాశ్రయం కింద ఉంది కాబట్టి నమోదు చేయమని అప్పుడు అధికారులు చెప్పింన్రు. 1 ఎకరానికి రూ.70-80 లక్షల ధర ఉంది. ప్రభుత్వం నష్టపరిహారం ఎంతిస్తదో మాకు తెలుసు.. భూమికి భూమిత్తనే మా భూమిని విమానాశ్రయానికి ఇస్తం..

సైన్సుతోనే ప్రగతి, సౌకర్యవంతమైన జీవితం

- ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు
- చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం విడుదల చేసిన డీఈవో రోహిణి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సైన్సుతోనే ప్రగతి, సౌకర్యవంతమైన జీవితం సమకూరుతాయని జన విజ్ఞాన వేదిక ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాధికారిణి రోహిణి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. సైన్సు ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సైన్సు సామాన్యుల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నది? దాంతో మానవ జీవితం ఎంత సౌకర్యవంతంగా వృద్ధి చెందుతుందనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. సీ.వీ.రామన్ నోబుల్ బహుమతిని సైన్సులో సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని చెప్పారు. సైన్సు ఫలితాలతో మనిషి జీవితంలో వేగం, ఆరోగ్యం, వసతులు, ఆయు:వృద్ధి లాంటివి ఎన్నో జరిగాయని తెలిపారు. సైన్సు అందరూ తెలుసుకుని, తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.

జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు ఆర్.వరప్రసాద్ మాట్లాడుతూ విదేశీ వస్తువుల దిగుమతులతో మన ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతున్నదని తెలిపారు. అదే మన దేశ తయారీ వస్తువులను ఎక్కువగా ఎగుమతి చేసుకోగలిగితే ఆర్థికంగా బలపడతామని తెలిపారు. పేటెంట్స్ విషయంలో భారతదేశం చాలా వెనుకబడి ఉందనీ, దాన్ని అధిగమించాల్సిన అవసరముందని చెప్పారు. ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి డాక్టర్ రజనీ మాట్లాడుతూ దేశంలో ఉద్యోగులున్నా ఆ ఉద్యోగాలకు సరిపడిన నైపుణ్యం ఉన్నత విద్యావంతుల్లో కొరవడిందని తెలిపారు. దీనిని అధిగమించేందుకు సైన్సు అవగాహనతో, వాస్తవిక దృక్పథంతో ముందుకెళ్లాలని సూచించారు. జిజ్ఞాస ఉంటే తపనతో ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించి, తర్కించి ప్రపంచ జ్ఞానం నేర్చుకుంటారని చెప్పారు. ఏది ఆకాశం నుంచి ఊడిపడదనీ, ప్రతి ఆవిష్కరణ తెలివి నుంచే పుట్టుకొచ్చిందని తెలిపారు.

ప్రొఫెసర్ బీ.ఎస్.రెడ్డి మాట్లాడుతూ టాలెంట్ టెస్టును రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 లక్షల మంది రాస్తున్నారని తెలిపారు. హైస్కూలు విద్యార్థులతో 8, 9, 10 తరగతుల వారీగా, పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శాస్త్ర, సాంకేతికతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం జీడీపీలో 1.5 శాతం నుంచి 2 శాతం వరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ జిల్లా కోశాధికారి భీమేశ్, జేవీవీ ఆఫీస్ కార్యదర్శి విద్యాసాగర్, ఖైరతాబాద్ డిప్యూటీ డీఈవో సామ్యేల్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు హైదరాబాద్ అబిడ్స్‌లోని మహబూబియా గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లో కోయ వెంకటేశ్వరరావు ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వరప్రసాద్, హైదరాబాద్ జిల్లా కోశాధికారి భీమేశ్, జేవీవీ ఆఫీస్ కార్యదర్శి విద్యాసాగర్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

రేవంత్‌రెడ్డి సర్కార్ తన వైఖరిని మార్చుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కార్మికవర్గ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదనీ, ప్రజాతంత్ర హక్కులకు భంగం కలిగిస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఆ యూనియన్ అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీలో యూనియన్లకు అనుమతిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చి ఇప్పటివరకూ ఆంక్షలు ఎత్తేయకపోవడం దారుణమని విమర్శించారు. ఆర్టీసీలో ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డులను కొనసాగించాలనీ, కొత్తవారితో ఆ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల కాలంలో ఒక్కసారి కూడా ఆర్టీసీ కార్మిక సంఘా లతో ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం సమావేశం నిర్వహించలేదని పేర్కొన్నారు. ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలనీ, కార్మికోద్యమంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు. ఆర్టీసీలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ రంగంలో వస్తున్న సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశానికి సీఐటీయూ అనుబంధ సంఘాన్ని పిలవకపోవడం అప్రజా స్వామికమని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరిని మార్చుకోవాలని సూచించారు. పోరాటా లను, ఆందోళనలను అణచివేయడంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో నెల పాటు 144 సెక్షన్ విధించిందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆందోళనలకు పోలీసులు అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి జిల్లాల్లోనే వేల మందిని అరెస్టులు చేస్తూ ఆందోళనలను అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. 73 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతనాల జీవోలు సవరించకుండా అప్పటివరకూ పొందుతున్న వేతనాలనే పరిగణనలోకి తీసుకుని జీవోలు జారీ చేయడం దారుణమని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి సమస్యను పరిష్కరించలేదనీ, అలవెన్సులపై ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండో పీఆర్సీ అమలులో జాప్యం తగదని సూచించారు. ఉద్యోగులకు బకాయి ఉన్న 5 డీఏలలో కేవలం ఒక్కదాన్నే చెల్లిస్తామని ప్రకటించడం సరిగాదని పేర్కొన్నారు. పారిశ్రామిక విధానం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతూ కార్మికులకు అన్యాయం చేయడాన్ని తప్పుబట్టారు. 11 నెలల కాలంలో కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా ఎందుకు సమావేశం నిర్వహించలేదని ప్రశ్నించారు. వీఆర్ఏ వారసులకు జీవో నెం.81 ప్రకారం 3,797 మందికి ఉద్యోగాలివ్వకుండా నిర్లక్ష్యం వహించడం తగదని పేర్కొన్నారు.

ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనాలి

అర్హులైన ప్రతి రైతుకూ బోనస్

- ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చూడాలి
- మద్దతు ధర చెల్లించేందుకే 'సీసీఐ' : ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం కొండంపేట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సన్న రకం ధాన్యం కింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని, అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు విధించొద్దని అన్నారు. సన్న రకం ధాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాకు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. రైతులు విక్రయాలకు వచ్చేటప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

అనంతరం మల్హర్‌రావు మండలంలో మార్కెట్ యార్డు, కాటారం మండల కేంద్రంలో సీసీఐ ఆధ్వర్యంలో మీనాక్షి ఆగ్రో కాటన్ మిల్లును ప్రారంభించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ చేయడం వల్ల ధర తగ్గి రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్టును పూర్తిస్థాయిలో బంద్ చేయాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర కల్పించాలని రైతులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నారని చెప్పారు. రూ.7.521 క్వింటాలకు తీసుకునే తరుణంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి కనక శేకర్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీఎస్‌ఓ శ్రీనాథ్, డీఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్‌నాయక్, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మెన్ ప్రకాష్‌రావు, మాజీ ఎంపీపీ మలహల్‌రావు, సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు

మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి

- జంగంపల్లి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి నీటి విడుదల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ప్రతి ఎకరాకూ సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. యదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి గురువారం దిగువ గ్రామాలకు నీటిని నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల, రైతుల మీద ప్రేమతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తుందన్నారు. రైతు భరోసా ఇస్తామని, మిగిలిపోయిన రైతు రుణమాఫీ తప్పకుండా చేస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. గంధమల్ల కోసం గత ప్రభుత్వాలతో ఎంతో కొట్లాడామన్నారు. గతంలో నష్టపోయిన ఈ ప్రాంతానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నీరు అందించి సస్యశ్యామలం చేస్తుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి రోడ్లు తెస్తున్నామన్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఈ నాలుగేండ్లలో అభివృద్ధి చేస్తామన్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బస్వాపూర్‌కు పోయే కాలువలను, ఇక్కడ డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఏర్పాటు చేసి చెరువులకు నీరు అందించే సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. జలయజ్ఞంలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి ఇప్పటికే నలు మూలలకు నీరు అందించామన్నారు. మరో 20 గ్రామాల చెరువులు, కాల్వలకు నీరు అందించనున్నామని చెప్పారు. జంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ద్వారా యాదగిరి గుట్ట మండలం జంగంపల్లి, ధాతర్‌పల్లి, రాళ్ళ జనగం, మల్లాపూర్, సైదాపూర్, మాసాయిపేట, తాళ్ల గూడెం, మైలర్‌గూడెం తదితర గ్రామాలకు నీరు చేరుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, నాయకులు గుడిపాటి మధు సూదన్ రెడ్డి, కర్రె వీరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎడ్ల రామ్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్ డెయిరీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పుప్పల నరసింహులు పాల్గొన్నారు.

డబ్బుల కోసం 'అమ్మ' కిడ్నాప్

కూలీల కాంట్రాక్టు విషయంలో వివాదం

నవతెలంగాణ -వేములవాడ




మహారాష్ట్ర వెళ్లిన వేములవాడ పోలీసులు

కొడుకుకు సంబంధించి వృత్తిపరమైన వ్యవహారంలో జరిగిన వివాదం మానవత్వం మరిచేలా చేసింది. కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని అతని తల్లిని కిడ్నాప్ చేసిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన పల్లపు శ్రీను బండ పని మేస్త్రీగా పని చేస్తున్నాడు. మహారాష్ట్రకు చెందిన లాలు దేవకర్ అండ్ టీం కర్నాటకలో చెరుకు తోటలను కోసే పనులను కాంట్రాక్టు తీసుకుంది. ఇందుకోసం కూలీలు అవసరం ఉండగా కొడుముంజకు చెందిన పల్లపు శ్రీను, అతని సోదరుడిని సంప్రదించారు. ప్రస్తుతం శ్రీను, అతని సోదరుడు ఛత్తీస్‌గఢ్‌లో కూలి పనులు చేస్తున్నారు. దాంతో లాలు దేవకర్‌కు సంబంధించి కర్నాటకలో చెరుకు తోట కొట్టడానికి ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కూలీలతో శ్రీను ఒప్పందం కుదిర్చాడు. దీనికి మధ్య వర్తిత్వంగా శ్రీను బాధ్యత తీసుకున్నాడు. ఇందుకోసం కూలీలకు లాలు దేవకర్ రూ.3.80 లక్షలు చెల్లించాడు. అయితే, కూలీలు పనులకు రాకపోవడంతో లాలు దేవకర్‌కు, కొడుముంజకు చెందిన శ్రీను, అతని సోదరునికి మధ్య వివాదం ఏర్పడింది. తన డబ్బులు ఇవ్వాలని లాలు దేవకర్ వారిపై ఒత్తిడి చేశాడు. ఈ విషయంలో పలుమార్లు చర్చలు జరిగాయి. ఈ క్రమంలో గురువారం లాలు దేవకర్, మరికొంత మంది కొడుముంజ ఆర్అండ్ఆర్ కాలనీలోని శ్రీను ఇంటికి వచ్చారు. శ్రీను, అతని సోదరుడు ఇంటి వద్ద లేకపోవడంతో డబ్బుల కోసం కుటుంబ సభ్యులతో వాగ్వావాదానికి దిగారు. శ్రీను తల్లి పల్లపు భీమాబాయిని బలవంతంగా కారులోకి ఎక్కించి తీసుకెళ్లారు. డబ్బులు ఇచ్చి తల్లిని తీసుకెళ్లాలంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనారోగ్యంతో ఉన్న భీమాబాయిని ఎత్తుకెళ్లడంతో కుటుంబ సభ్యులు రోదిస్తూ వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా వారు వినకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేములవాడ సీఐ వీర ప్రసాద్ కేసు నమోదు చేసి స్పెషల్ టీంను రంగంలోకి దింపారు. పల్లపు భీమాబాయిని తీసుకెళ్లిన వారు మహారాష్ట్ర వెళ్లినట్టు సమాచారం సేకరించి పోలీసులు వారిని పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

కన్న కొడుకును హత్య చేసిన తండ్రి

పెద్ద కొడుకుతో కలిసి దారుణానికి ఒడిగట్టిన వైనం

- 25 రోజుల క్రితమే వ్యవసాయ పొలంలో పూడ్చివేత
- మాడ్గుల పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన నిందితులు
- గుడితండా గ్రామపంచాయతీలో ఘటన
- ఆలస్యంగా వెలుగులోకి..



(ఫైల్)

నవతెలంగాణ- మాడ్గుల

కన్న కొడుకును తండ్రే అతి కిరాతకంగా హత్య చేశాడు. పెద్ద కొడుకుతో కలిసి దారుణానికి ఒడిగట్టాడు. తమ వ్యవసాయ పొలంలో శవాన్ని పూడ్చిపెట్టాడు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం గుడితండా గ్రామ పంచాయతీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాడ్గుల సీఐ జగదీష్, స్థానికులు వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుడితండా గ్రామానికి చెందిన రాత్లావత్ లక్ష్మణ్‌కు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు నరేష్, చిన్న కొడుకు సురేష్(29). 40 ఏండ్లుగా వీరి కుటుంబం జీవనం కోసం హైదరాబాద్ వచ్చి బాగ్ లింగంపల్లిలో ఉంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తోంది. గత నెల అక్టోబర్ 11న దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామానికి వచ్చారు. అక్టోబర్ 13న లక్ష్మణ్, నరేష్ ఇద్దరూ మద్యం మత్తులో సురేష్‌పై మటన్ కొట్టే కత్తితో పలుసార్లు దాడి చేసి కిరాతకంగా చంపారు. మృతదేహాన్ని ఆటోలో తీసుకెళ్లి పొలంలో గుంత తీసి పూడ్చిపెట్టారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా నిందితులిద్దరూ హైదరాబాద్‌కు వెళ్లారు.

బుధవారం తండాలో ఈ నోట ఆ నోట పుకార్లు, షికార్లు లేవడంతో, అదే రోజు సాయంత్రం తాము ఆస్తి కోసం వ్యక్తిని హత్య చేశామని లక్ష్మణ్, నరేష్.. మాడుగుల పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయారు. గురువారం తహసీల్దార్ వినయ్‌సాగర్ సమక్షంలో శవాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించారు. ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com



నాగోల్ డివిజన్ పరిధిలోని బీహార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నాగోల్ కోనేరులో నిర్వహించిన ఛాట్ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర భారత రాష్ట్రమైన బీహార్, ఉత్తరప్రదేశ్, నేపాల్‌లోని కొన్ని ప్రాంతాలకు ఒక ప్రముఖ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్, బీహార్ అసోసియేషన్ వారు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - నాగోల్

తోటి ఉద్యోగికి సహకారం :డిపో ఉద్యోగులు

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ 2 డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మోహన్ అనే వ్యక్తి గత నెల రోజుల కిందట తల నొప్పితో బాధపడుతూ చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు వెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి వచ్చిందని, జీవిత కాలం ఇలానే ఉంటాడని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఉద్యోగులు అతని కుటుంబ పోషణకు, వారి ఇద్దరి అబ్బాయిల విద్య కోసం ఒక లక్ష యాభై ఐదు వేల(1,55,000) రూపాయలను వసూలు చేసి గురువారం డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు, సహాయ మేనేజర్ రమాదేవి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. రాబోయే రోజులలో కూడా వారికి చేదోడు వాదోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌సీ రెడ్డి, బీఎంఎస్ రెడ్డి, శెట్టయ్య పాల్గొన్నారు.



బడంగ్‌పేట్‌ను
అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడ 7వ డివిజన్ టీచర్స్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గురువారం స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగే శంకర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ వినీల్ గౌడ్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, ఐలమని, రామిడి వీరకర్ణ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించడం
మనందరి బాధ్యత



టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్
ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ - నాగోల్

కళాకారులను ప్రోత్సహించడం మన అందరీ బాధ్యత అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో సెవెన్ హిల్స్ మరియు గాయకులు సినీ డబ్బింగ్ ట్రైనర్, వ్యవస్థాపక అధ్యక్షుడు వెంద ఏడుకొండల్ రావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శివ నంది అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా ఆదుకుంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కవులను, రచయితలను గౌరవిస్తూ వారికి అన్ని విధాలా కృషి చేస్తున్నాడని అన్నారు. సెవెన్ హిల్స్ సినీ గీతాల కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కొనసాగించాలని సూచించారు. అనంతరం అవార్డులు అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లంక లక్ష్మి నారాయణ, ప్రభాకర్ రావు, వడ్లకొండ వెంకట్ రావు, ఫేమస్ ఎమో ఆర్టిస్ట్ పద్మావతి, సిటీ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు పురుషోత్తం రావు, మోటివేషన్ స్పీకర్ రజినీ రమ, సీనియర్ మిమిక్రీ ఆర్టిస్ట్ సుబ్రమణ్యం ఐవీఎఫ్ నాయకులు నరేష్ గుప్త, శ్రీధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

- సహకార సంఘం చైర్మెన్ భరత్ కుమార్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రైతు సంక్షేమ అభివృద్దే సహకార సంఘం లక్ష్యం అని బాట సింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ అన్నారు. బాటసింగారం రైతుసేవా సహకార సంఘం పరిధిలోని తారామతిపేట గ్రామానికి చెందిన అచిని శ్రీశైలం 2019 అక్టోబర్ 23న మృతి చెందిన ఘటన విధితమే. ఈ మేరకు సహకార సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ గురువారం మృతి చెందిన రైతు అచిని శ్రీశైలం భార్య అచిని సుక్కమ్మకి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం చైర్మెన్ భరత్ కుమార్ మాట్లాడుతూ.. బాట సింగారం రైతు సేవా సంక్షేమం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. అకాల మరణం చెందిన రైతుల కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తూ వస్తుందన్నారు. ఇక మున్ముందు కూడా రైతు సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, అకౌంటెంట్ రాకేష్, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హయత్‌నగర్

ఇటీవల హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు మీద పడి అజయ్ అనే బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా డీఈఓ ఘటనాస్థలానికి చేరుకొని బాలుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేసియా ప్రకటించారు. హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులతో గురువారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని తన నివాసంలో కలిశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డీఈఓతో ఫోన్లో మాట్లాడారు. సత్వరమే బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు మంజూరు చేయాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ రెండు రోజుల్లో బాధితులకు చెక్కు అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాధితులు డబల్ బెడ్ రూం ఇవ్వాలని సుధీర్ రెడ్డిని కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లీదండ్రులు చందు, సరోజ, ముదిరాజ్ కాలనీ యువజన అధ్యక్షుడు మధు, యువజన నాయకులు లక్ష్మణ్, ఇంద్ర కరణ్ రెడ్డి, రాజు, గోపి కాలనీవాసులు పాల్గొన్నారు.

బాలాపూర్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక
నూతన కన్వీనర్‌గా నరేందర్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ మండల బాలల హక్కుల పరిరక్షణ వేదిక నూతన కన్వీనర్‌గా బడంగ్‌పేట్ గ్రామానికి చెందిన నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడ్ షరీఫ్‌లోని కమ్యూనిటీ హాల్లో బాలాపూర్ మండల బాలల హక్కుల పరిరక్షణ వేదిక ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని పాఠశాలలకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల భవనం, పాఠశాలల పర్యటన నిర్వహించి..పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచాలన్నారు. అలాగే షిఫ్ట్ పద్ధతిలో నడుస్తున్న పాఠశాలల సమస్యలను



గమనించి, పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, నిర్ణయాలను జిల్లా కలెక్టర్, డీఈవో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వేదిక తీర్మానం చేసినట్లు తెలిపారు. నరేందర్ ఆధ్వర్యంలో మండలంలోని బాలల హక్కుల పరిరక్షణ కోసం మరింత క్రియాశీలంగా పని చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. ఆయన నియామకంపై వేదిక సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంవీ ఫౌండేషన్ సభ్యులు వెంకటస్వామి, సరిత, ముకుందం, బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు బర్కత్ అల్లి, లక్ష్మీనారాయణ, రాములు, మహేందర్, భారతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదం పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

నవతెలంగాణ-హయత్‌నగర్

బీజేపీ దేశ వ్యాప్తంగా మతోన్మాద రాజకీయం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి అన్నారు. గురువారం పార్టీ హయత్ నగర్ మండల నిర్మాణం కౌన్సిల్ సమావేశాన్ని మండల సహాయ కార్యదర్శి శ్రీదేవి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కూడా చాలా హామీలు ఇచ్చారు... కానీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఘనత కూడా సీపీఐ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నిలదీస్తాం అని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యుల ఆలోచనలు ప్రతి పేదవాడికి కూడు, గూడు, నీడ అందించేవిధంగా ఉంటాయని కొనియాడారు. రానున్న రోజుల్లో ఎల్బీనగర్ నుండి శాసనసభకు పోటీచేయాలని, వచ్చే జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లో అన్ని డివిజన్లలో పోటీకి సమాయత్తం కావాలన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ శతజయంతి ఉత్సవాలను నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అరుణ్ కుమార్, శోభన్, శాఖ కార్యదర్శులు సుజాత, పారిజాత, యమునా, అనిత, సౌజన్య, వెంకట్, వీరస్వామి, అరుణ, జ్యోతి, సౌజన్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నాగరాజు, సోషల్ మీడియా వెంకట్, బాలరాజు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కులగణన సర్వే బాధ్యతాయుతంగా నిర్వహించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన కుల గణన సర్వేను ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా నిర్వహించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్‌లోని సాయి ప్రభు కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర కుటుంబ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గురువారం కమిషనర్ సరస్వతి, సీపీవో పి.సౌమ్య, డీఈఈలు జ్యోతి, నర్సింగరాజ్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఆర్ఓ. వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేతో ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలందర్నీ ఆదుకోవడం కోసమే ఈ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేర్వేరు చోట్ల ఇద్దరి అదృశ్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

నారాయణ జూనియర్ కాలేజ్‌లో మెస్ సూపర్ వైజర్‌గా ఉన్న దేవి రెడ్డి నాగేశ్వర్ రెడ్డి అదృశ్యమయ్యాడు. ఇతను కుంట్లూర్‌లోని తెలంగాణ నగర్ రోడ్ నెంబర్2లో నివాసం ఉంటున్నాడు. కుంట్లూర్‌లో ఉన్న నారాయణ జూనియర్ కాలేజ్‌లో మెస్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా ఈ నెల 2న కళాశాలకు వెళ్తున్నానని చెప్పాడు. కానీ ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని కుమారుడు హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కర్రీస్ కోసం వెళ్లిన మహిళ..



ఇంట్లోకి కర్రీస్ తీసుకురావడానికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్‌లోని బీడీఎల్ కాలనీలో నివాసం ఉంటున్న పసులది సునీత గృహిణిగా ఉంటున్నది. ఈ నెల 6న ఇంట్లో తినడానికి కర్రీస్ తెస్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కుల గణన రాజకీయాలకు అతీతం

చిలుక ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

కుల గణన రాజకీయాలకు అతీతంగా పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలో సరూర్ నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత పర్యవేక్షణలో గురువారం ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..కుల గణనపై ప్రతి పక్షాల విమర్శలు అర్థరహితంగా ఉంటున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సర్వేలో ప్రజలు వారి యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ తదితర అంశాలను అధికారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమగ్ర సర్వే ఆధారంగా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల్లో లబ్దిదారులుగా పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో జరిగే సర్వే వివరాలను ప్రభుత్వ అధికారులు కంప్యూటరీకరిస్తారని పేర్కొన్నారు. సర్వేలో 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలుంటాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. కుల గణన సర్వే దేశానికి త్వరలో మార్గదర్శకం కాబోతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సహకార సంఘాల పాత్ర అనే అంశంపై
అవగాహనా సదస్సు

ఫోటో 9

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాలు సహకార శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న నాయక్... కామర్స్ విభాగం, సామాజిక శాస్త్రాలు, గ్రంథాలయ శాస్త్రం, తెలంగాణ సహకార విద్య శిక్షణ సంస్థ తెలంగాణ సహకార ఉద్యమ ప్రస్థానంపై ప్రత్యేకంగా వివరించారు. తర్వాత సహకార సూత్రాలు, సహకార సంఘాల పనితీరు, ప్రభుత్వ మద్దతు గురించి వాటి భవిష్యత్‌పై, ముఖ్యంగా సహకార సంఘాల ఏర్పాటు, రైతులు, మత్స్య , పాల సహకార ఉత్పత్తిదారులు, చేనేత సహకార సంఘాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం హయత్‌నగర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ సహకార ఉద్యమ తీరుతెన్నులపై వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ పి. రమాదేవి, డాక్టర్ ఎస్. సుబ్రమణ్యం, డాక్టర్ గీతా నాయక్ డాక్టర్ వి. నాగరాజ్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ యస్ శారదా దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



'రోడ్డు విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి'

నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ రోడ్డు విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్, వివేకనంద పార్క్ సహారా రోడ్డు మార్గంలో, వివేకానంద నగర్ కాలనీలోని స్థానిక సమస్యలను కొప్పుల నర్సింహా రెడ్డి విజ్ఞప్తి మేరకు ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిగ్ బజార్ రోడ్డు నుండి సుష్మా వరకు రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులను త్వరగా చేపట్టాలని జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వ్యాపారాలకు సంబంధించిన డబ్బాలు, బోర్డులు, రాంపులను తొలగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రోజురోజుకూ కాలనీలు, పెరుగుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే శానిటేషన్ సిబ్బందిని పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, వివేకానంద నగర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నగరంలోని శివసాయి గార్డెన్స్‌లోనిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ ధ్రువీకరణ పత్రాలు యల్లారెడ్డి గూడ, కాప్రా, గాయత్రి నగర్‌కు చెందిన చిటంబ్ తైక్వాండో ఆకాడమి వ్యవస్థాపకుడు డైరెక్టర్ టి.నంద కిషోర్ మాస్టర్ చేతుల మీదుగా కాప్రా మల్లా రెడ్డి ఫంక్షన్ హాల్‌ల్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ చంద్రశేఖర్, గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కండెకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్‌లోని వెంకటాపురంలో జరుగుతున్న సమగ్ర సర్వే కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సూపర్డెంట్ స్వామి, పిఓ మదన్‌మోహన్‌తో కలిసి సర్వే పనులను పరిశీలించారు. సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి, చరణ్, గిరి, సురేందర్ రెడ్డి, సునీత, కృష్ణారెడ్డి, పెంటా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అల్వాల్

17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు

- జిల్లాలో మొత్తం 115 పరీక్షా కేంద్రాలు
- 65,361 మంది అభ్యర్థులు

నవతెలంగాన-సిటీబ్యూరో

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-3 పరీక్ష ఈ నెల 17,18 తేదీలలో నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 115 పరీక్షా కేంద్రాలలో 65,361 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు రెండు సెషన్‌లు ఉంటాయని, పేపర్-1 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, పేపర్-2 మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 05:30 వరకు ఉంటుంది అని తెలిపారు. ఈ నెల 18న పేపర్ 3 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం12:30 వరకుఉంటుంది అని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి కమిషన్ వెబ్‌సైట్ www.tgpsc.gov.in నుంచి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. మెదటి సెషన్‌కు ఉదయం 08:30 గంటల నుంచి, సెకండ్ సెషన్‌కు మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులనకు పరీక్షా కేంద్రం లోపలికి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 09:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 2:30 గంటలకు మూసి ఉంటుంది అని తెలిపారు. గేట్లు మూసి వేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. పరీక్షలకు మొదటి సెషన్‌కు ఉపయోగించిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్‌లకు ఉపయోగించాలని సూచించారు. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్, అన్ని సెషన్‌ల ప్రశ్నా పత్రాలను భద్రపరచుకోవాలని సూచించారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే అభ్యర్థులు టీజీపీఎస్‌సి టెక్నికల్ హెల్ప్ డెస్క్‌ని సంప్రదించాలన్నారు. క్రింది ఫోన్ నంబర్లకి 040-23542185 లేదా 040-23542187 సంప్రదించవచ్చు లేదా helpdesk@tspsc.gov.inకు ఇమెయిల్ చేయవచ్చు. హెల్ప్ డెస్క్ కాల్ టైమింగ్స్ ఉదయం 10:30 నుండి 1 వరకు , మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పని దినాలలో సంప్రదించవచ్చని కలెక్టరు తెలిపారు.

మహిళా ఉపాధ్యక్షురాలుగా సుధారాణి



- హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలుగా సుధారాణి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా గ్రేటర్ హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలుగా నేరేడ్ మెట్‌కు చెందిన సుధారాణి నియమితులయ్యారు. గురువారం వరంగల్‌లోని శాయంపేటలో జరిగిన ఆర్గనైజేషన్ ప్రోగ్రాంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఫౌండర్, నేషనల్ అధ్యక్షులు అయ్యప్ప, నేషనల్ ఫౌండర్ చైర్మన్ రాజా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోమిన్ భాషా చేతుల మీదగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. తనను గుర్తించి మహిళా ఉపాధ్యక్షురాలుగా పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో సమాజ సేవతో పాటు, హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎన్ కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ అక్బర్, కోటేశ్వరి, మల్కాజిగిరి నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షురాలు ఎం దుర్గ, చైతన్య, చైనా రాణి, ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- కార్పొరేటర్ శ్రవణ్
- నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్, అధికారులు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలో బస్తీలలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లోని విష్ణుపురి ఎక్స టెన్షన్‌లోని రైల్వే ట్రాక్ పక్కగా నూతన బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలను శాంక్షన్ చేయించడం కోసం నాలాను గురువారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాక్సు డ్రైన్ నిర్మాణానికి అవసరమైన చోట రైల్వే వారి సహకారం కూడా తీసుకుంటామన్నారు. స్థానికులకు ఇచ్చిన మాట విధంగా బజంగా స్టోర్స్ నుంచి వందేమాతరం లైబ్రరీ మీదుగా వెళ్లే రోడ్డును చదును చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్ మెడికల్, ఆఫీసర్ మంజుల ప్రదీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలిచిన నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఉప్పల్



ఎన్నికలు వచ్చాయి అంటే చాలు ప్రతి రోజు చాలా మంది నాయకులు వస్తువుంటారు. కానీ ప్రజలకు కష్టం వచ్చినప్పుడు వచ్చి వారికీ అండగా వుండి వారి మనుసులను పొందిన మహా నాయకుడు గంధం నాగేశ్వర్‌రావు అని డివిజన్ ప్రజలు కొనియాడారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు జన్మదిన వేడుకలు కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగేశ్వర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, అనారోగ్యంతో ఇబ్బందులు ఎదురుకుంటున్న బీఆర్ఎస్ నాయకులకు, ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీరామ్‌కు రూ.10,000, జంగయ్య తమ్ముడు విజయ్‌కు రూ.10,000, బాలాజీనగర్ స్వరూప కొడుకుకు రూ.20,000, నేతాజీ నగర్ ప్రకాష్‌కు రూ.10,000 కష్టాలో ఉన్న కార్యకర్తల ఇళ్లలకు వెళ్ళి ఆర్థిక సహాయం అందించి మరొ సారి తన దానగుణాన్ని చాటుకున్నారని డివిజన్ ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు, సురం శంకర్, చాంద్ పాషా, శ్రీకాంత్ గౌడ్, చంబు సాయి, ఆలే రమేష్, మద్దూరి శ్రీనివాస్, రవి, బాబురావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా.. పచ్చదనంగా శానిటేషన్ పనులు



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలో పరిశుభ్రంగా.. పచ్చదనంగా శానిటేషన్ పనులు చక్కదిద్దుతానని కొండల్ రెడ్డి తెలిపారు. ప్రతాప్ సింగారం, చౌదరిగుడా, వెంకటాపురం, కాశివాని సింగారం, కొర్రెముల తదితర గ్రామాలలో మున్సిపల్ చైర్మన్ కొండ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు ఇందులో భాగంగా పరిసర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పరిసరాల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్మికులకు సూచించారు.

శామిర్‌పేట పెద్ద చెరువులో ఛట్ పూజలు



నవతెలంగాణ-శామిర్ పేట

గురువారం హైదరాబాద్‌లో స్థిరపడ్డ బిహారీ, ఉత్తరప్రదేశ్ వాసులు అత్యంత భక్తి శ్రద్దలతో శామిర్ పేట పెద్ద చెరువులో ఛట్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మాజీ ఎంపీపీ బి.చంద్రశేఖర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ తర్వాత 7వ రోజు బీహార్, ఉత్తరప్రదేశ్ వాసులు సూర్యాస్తమయం సమయంలో మరుసటిరోజు సూర్యోదయానికి ముందు నదిలోకి దిగి సూర్యభగవానుడికి పూజలు చేస్తారని ఈ పూజలను ఛట్ పూజలు అంటారని తెలిపారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ బీహార్, ఉత్తరప్రదేశ్ వాసులు పెద్దఎత్తున తరలివచ్చి శామిర్ పేట పెద్ద చెరువులో ఛట్ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదు



- మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

మున్సిపల్ ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చెత్తను సేకరించే వాహనాదారులకు అందజేయాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో గురువారం పర్యటించారు. వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ మున్సిపాలిటీ 16వ వార్డులో పర్యటిస్తు వార్డు ప్రజలకు ప్రయివేట్ చెత్త సేకరణ వాహనాన్ని ఏర్పాటు చేశామని కావున ప్రతి ఒక్కరు తడి చెత్త-పొడి చేత వేరు చేసి చెత్త సేకరణ వాహనానికి అందించాలని తెలిపారు. చెత్త సేకరణ వాహనానికి ఏ ఒక్కరు డబ్బులు ఇవ్వకూడదని, వాహననికి వార్డు ప్రజల తరపున అయ్యే ఖర్చు తాము సొంతంగా ఇస్తామని తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలు ప్రతి ఒక్కరు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని మన ఇంటి ముందుకి వస్తున్న చెత్త సేకరణ వాహనాలకు అందించాలని, చెత్త సేకరణ వాహనం రాని వారు, సంబంధత కౌన్సిలర్‌కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. వార్డులో ఉన్న బస్తీ దవాఖానలో సందర్శించి షుగర్ టెస్ట్‌కి కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఏదైనా సుస్థి చేస్తే వారికి ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లే స్తోమత ఉండదని మంచి వైద్య అధికారులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించి వారికి మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో బస్తీ దవాఖాన ఏర్పాటు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఉచిత వైద్యం పొందాలని, అనంతరం ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించలని కోరారు.

దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి



- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్
- కార్పొరేటర్‌ను కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు

నవతెలంగాణ-చర్లపల్లి

సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ పరిదిలోని సోనియా గాంధీ నగర్ కాలనీ ఫేస్-2 సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ప్రధానంగా సిసి రోడ్లు, ఐమాక్స్ లైటు, డ్రైనేజీ తదితర సమస్యలు అమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. దశలవారీగా కాలనీ సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాలనీవాసులు ఐక్యంగా ఉండి, కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు దాసరి కనకయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, కోశాధికారి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు నరేష్, బాల్ రాజ్, మాజీ అధ్యక్షులు తాటికంటి సంపత్, ఉపేందర్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ పార్కింగ్ వసూళ్లు

- అక్రమ వసూళ్లతో వాహన దారుల ఇబ్బందులు

నవతెలంగాణ-ఉప్పల్



ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పార్కింగ్ వసూలు చేయడం ఏంటని ప్రశ్నించిన ప్రయాణికులు. అడ్డగోలుగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న పార్కింగ్ సిబ్బందిపై నాగోల్ మెట్రో ప్రయాణికులు తిరగబడ్డారు. రుసుం చెల్లించేది లేదంటూ వాపోయారు. వీరికి ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీవైఎల్) మద్దతు తెలిపారు. ఎందుకు చెల్లించాలో చెప్పాలంటూ సూపర్ వైజర్‌ను నిలదీశారు. గొడవ పెద్దది కావడంతో బాధ్యులు వంశీ హుటాహుటిన ఘటనా స్థలంకి చేరుకున్నారు. ప్రయాణికులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ ప్రదీప్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలంలో పార్కింగ్ ఫీజులు వసూళ్ల చేయడం అన్యాయం అన్నారు. ఫీజులు చెల్లిస్తున్న తమ వాహనాలకి రక్షణ ఎందుకు ఇవ్వడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్న జవాబు లేదన్నారు. బైకులకి గాలి తీస్తున్నారని, బైకుల్ని డ్యామేజ్ చేస్తున్నారని, పెట్రోల్ తీయడం, పైపులు కోయడం లాంటివి జరుగుతున్నాయని అనేకసార్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి సమాధానం చేప్పలేదు. ప్రయాణికులు పార్కింగ్ చార్జీలు ఎందుకు చెల్లించాలని అన్నారు. టాయిలెట్స్ మంచినీళ్ల పేరుకు మాత్రమే ఏర్పాటు చేశారు కానీ అవి ఏమాత్రం పని చేయడం లేదు. తక్షణమే ఉచిత పార్కింగ్ కొనసాగిస్తూ.. కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రతిరోజు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఫీజులు వసూలు చేస్తుంటే ఈరోజు లాగానే అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి బీఎస్ కృష్ణ, డాక్టర్ వెంకటేష్, సహదేవ్, హబీద్, బాలాజీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం



నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్ సంబరాలు 2024లో భాగంగా కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో కాప్రా మండలంలో గురువారం నిర్వహించారు. ఈ పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు కుషాయిగూడ, బాలాజీ నగర్, జవహర్ నగర్, చర్లపల్లి ప్రాంతాలలో గల ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ టెస్ట్‌ల సందర్భంగా జన విజ్ఞాన వేదిక కాప్రా మండల కార్యదర్శి చింతమల్ల ప్రభాకర్, మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్ని మాట్లాడుతూ.. గత 36 సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామని, మండల పరిధిలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో దాదాపు 6000 మంది విద్యార్థులు ఈ టెస్ట్ రాస్తున్నారని, ప్రతి స్కూల్లో 8, 9, 10 వ తరగతి విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి స్కూల్‌ల్లో 8వ తరగతి, 9వ తరగతి నుంచి ప్రథమంగా నిలిచిన ముగ్గురిని నవంబర్ 21న జరిగే టెస్ట్‌కు పంపించాలని స్కూల్ యాజమాన్యాలను కోరారు. టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వారిలో దాగివున్న ప్రజ్ఞా పాటవాలను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి తన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా, ఆసక్తిగల రంగాలను ఎంచుకుని ఆ రంగంలో ఉన్నత స్థితికి చేరుకోవాలనే స్ఫూర్తిని కల్పించడమే ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యా వ్యవస్థ ర్యాంకులు మార్కులు ప్రాతిపదికన చూడడంతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడులు పెరుగుతున్నాయని ఒక్క మార్కు రెండు మార్కులు తక్కువ వస్తేనే ఆత్మహత్యలకు పాల్పడే అనేక ఘటనలు మనం చూశామని, ఈ ఒత్తిడిని తగ్గించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తదనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని వారు కోరారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి సహకారం అందించిన స్కూల్ యాజమాన్యాలకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.


రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలి



- ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయని, అంతర్గత రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామంతపూర్‌లోని తారక రామా కాలనీ, శ్రీనగర్ కాలనీలో కాలనీ వాసులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్, కాలనీవాసులు మాట్లాడుతూ.. శ్రీనగర్ కాలనీ అంతర్గత ప్రధాన రహదారిపై రాళ్లు వేయడంతో వాహనదార ఇబ్బందిగా మారాయని, అసలే ఇరుకైన రోడ్లతో, ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు మాత్రం సమస్యను పరిష్కరించడం లేదంటూ కాలనీ బస్సులో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సత్యనారాయణ, వినోద్, అనిల్ మాధవ్, శ్రీను, చంద్రకాంత్, గోపాల్, రామకృష్ణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శోభారాణి, డాక్టర్ యాకందర్ రెడ్డి పరిశీలించారు. ఈనెల 18న జరగనున్న ప్రారంభోత్సవం నేపథ్యంలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-అల్వాల్

సాయి సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ సత్యకు మాతృ వియోగం

నవతెలంగాణ-జవహర్ నగర్



సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ కల్లూరి వీరవెంకట సత్యనారాయణ తల్లి సత్యవతి గురువారం సాయంత్రం పరమపదించారు. అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న సత్యవతి గురువారం గుంటూరులోని స్థానిక నివాసంలో కన్నుమూశారు. సత్యనారాయణ తండ్రి వెంకటేశ్వరరావు గతంలోనే కన్నుమూశారు. సత్యవతి మృతికి సాయి సిద్ధార్థ యజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శుక్రవారం గుంటూరులోని స్థానిక శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు యజమాన్యం శుక్రవారం సెలవు ప్రకటించింది.

కాంగ్రెస్ ప్రభుత్వంలో సుస్థిర పాలన

నవతెలంగాణ-పోచారం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సుస్థిర పాలన కొనసాగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత మేరకు ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చోరువతో మేడ్చల్ నియోజవర్గానికి 10 కోట్ల ప్రత్యేక నిధులు మంజురైనాయి. అ నిధుల నుంచి 30 లక్షలు వ్యయంతో గురువారం పోచారం మున్సిపల్‌లోని ఎన్‌టీపీసీసీ బీట్ రోడ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రెడ్డి నాయక్ కౌన్సిలర్‌లు సింగిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బాలా గౌడ్, వెంకటేష్ గౌడ్, ఘట్కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్ ,పోచారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు మాధవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-శామీర్‌పేట



మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని శామిర్ పేట విద్యుత్ ఏఈ రాఘవేందరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తుంకుంట మున్సిపాలిటీ, దేవరయాంజల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పోతాయిపల్లి 11కెవి ఫీడర్ మరమ్మతుల కారణంగా.. పోతాయిపల్లిలోని గృహాలకు, దేవరయాంజల్ గ్రామంలోని గృహాలకు, గోదాములకు, జెన్సీ ఫంక్షన్ హాల్, వెలమ సంఘం, ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. వినియోదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ సబీర్ అలీని, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ రవి కిరణ్ వాకాలపూడి, బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



ఎన్ఎంసీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని గురువారం కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన కెఎస్ఆర్ ను శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్

పార్కులను అభివృద్ధి చెయ్యండి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్
- ఉప కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో గల పార్కును అభివృద్ధి చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం గాజులరామారం ఉప కమిషనర్ మల్లారెడ్డికి సీపీఐ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల ప్రజావాణిలో పార్కులను అభివృద్ధి చెయ్యాలని సీపీఐగా వినతిపత్రం ఇస్తే ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించలేదని డీసీ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేసి వెంటనే అభివృద్ధి అయ్యేలా చూడాలని వినతిలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డితో మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ గృహకల్ప కాలనీలోని పార్కులు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. అందులో మట్టి, వ్యర్థాలు వేస్తున్నారని తెలిపారు. రాత్రి సమయంలో గంజాయి, మందు బాబులకు అడ్డగా మారి సంఘ విద్రోహశక్తులకు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందని వివరించారు. అధికారులు సత్వరమే స్పందించి.. వెంటనే మరమత్తులు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. అదే విధంగా రాజీవగృహకల్పలో రోడ్డుకు ఇరువైపుల డబ్బాలు వేసుకొని.. ఆ వ్యాపారం మాటున వెనుక ఉన్న స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తున్నారన్నారు. ఇదే విషయం పత్రికలో వచ్చాయని దింట్లో జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ హస్తం ఉందని కూడా వచ్చిందన్నారు. దీన్నికి మున్సిపల్‌కు ఎలాంటి సంబంధం ఉన్నా వెంటనే వారి పై చర్య తీసుకోవాలని కోరారు. లేకపోతే దీన్నే అదునుగా చూసుకొని ఇతర మున్సిపల్ వారు కూడా పనిచేసే అవకాశం ఉన్నదన్నారు. రోడ్ నెంబర్ 1లో సీసీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోయి.. ప్రయాణికులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా రోడ్డు వెయ్యాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు వంగాల శ్రీనివాస్,సహదేవ్ రెడ్డి, ఇమామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్ డివిజన్‌లో 'ఛత్ పూజ'

- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్‌లో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు ఎంతో వైభవంగా నిర్వహించే.. ఛత్ పూజ కార్యక్రమానికి 130 సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరుకు గడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. ఛత్ పూజని మహా పర్వ్ అని కూడా పిలుస్తారన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరుపుకునే ముఖ్యమైన హిందూ పండుగ అని తెలిపారు. ఈ పండుగను ప్రధానంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో జరుపుకుంటారని తెలిపారు. ఈ రోజున భక్తులు అస్తమించే సూర్యునికి నీరు (అర్ఘ్య) సమర్పించి,



ఆహారం, నీరు లేకుండా భక్తితో ఉపవాసం ఉంటారు అని ఆయన అన్నారు. మిమ్మల్ని అందరిని మా అన్న, తమ్ములు, అక్కచెల్లమ్మల లాగ, మా కుటుంబంలోని ఒకరిగా చూస్తాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌రెడ్డి నగర్, సుభాష్ నగర్ ఛత్ పూజ నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కమిటీ నాయకులు, స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రమ్యా గ్రౌండ్‌లో చెత్తా చెదారాన్ని తొలగించాలి



- కాంగ్రెస్ యువజన నాయకులు శివ చౌదరి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ రమ్యా గ్రౌండ్లో పెరుకపోయిన చెత్త చెదారాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ యువజన నాయకులు శివ చౌదరి అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ రమ్య గ్రౌండ్‌లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడతున్నారానీ ఫిర్యాదు రావడంతో.. గురువారం కాంగ్రెస్ యువజన నాయకులు శివ చౌదరి, బచ్చు మల్లి మూసాపేట్ సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి రమ్య గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ రమ్య గ్రౌండ్ పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యత జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం చేపట్టాల్సి ఉండగా.. స్పోర్ట్స్ విభాగం అధికారులు అలసత్వం వహిస్తుండటంతో గ్రౌండ్‌లో చెత్త చెదారం పేరుకు పోయిందన్నారు. గ్రౌండ్ చుట్టూ పరిసరాలు అధ్వాన్నంగా తయారయ్యాయి అని అన్నారు.. స్పోర్ట్స్ విభాగం అధికారి ఆనంద్‌తో మాట్లాడి గ్రౌండ్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు. కేపీహెచ్‌బీ థర్డ్ ఫేస్ రమ్య గ్రౌండ్ వద్ద ప్రజల సౌకర్యార్థం ఒక పబ్లిక్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే అధికారులు స్పందించి... అక్కడ ఒక నూతన టాయిలెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలియజేశారు. యువ నాయకులు చేస్తున్న కృషికి గాను కాలనీవాసులు, మార్నింగ్ వాకర్స్, చిరు వ్యాపారులు, క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రౌండ్‌లో చెత్తను పారిశుధ్య విభాగం అధికారి డాక్టర్ కార్తీక్, ఎస్ఆర్పి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చు మల్లి పాల్గొన్నారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం



- కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన ఎం.నూకరాజు కుడి కాలుకు ఇన్ఫెక్షన్ వల్ల నీరు చేరడంతో.. చికిత్స కోసం కేపీహెచ్‌బీలోని ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్‌లో చికిత్స చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించగా.. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ద్వారా.. ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన అధికారులు రూ.18. 500 లు మంజూరయ్యాయి. అదేవిధంగా పి.ఇందుకు రూ.24.500 మంజురు కాగా.. చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ లక్ష్మయ్య ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, అస్లాం, అరుణ్, అశోక్ పాల్గొన్నారు. లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్‌కు, గోట్టుముక్కల వెంకటేశ్వర రావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

భర్తతో గొడవపడి పిల్లలను తీసుకుని ముగ్గురు పిల్లలతో తల్లి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన చింతల్ పరిధిలోని నాగపూరి రాజు పద్మానగర్ ఫేజ్లో నివాసముంటూ వాచ్ మెన్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య లావణ్యతో పాటు ఇద్దరు కుమారులు శ్రీవర్ధన్, భువన్ కుమార్, కూతురు అభినందన ఉన్నారు. కాగా ఈనెల 2న పిల్లల చదువు విషయంలో రాజు, లావణ్య దంపతులు గొడవపడ్డారు. మరుసటి రోజు లావణ్య తన ముగ్గురు పిల్లలను తీసుకుని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రాజు భార్య, పిల్లల ఆచూకీ కోసం తెలిసిన వారిని, బంధువులను, స్నేహితులను విచారించినా వారి ఆచూకీ లభించలేదు. ఈ విషయమై రాజు ఫిర్యాదు మేరకు.. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

నూతన మార్గదర్శకాలను రూపొందిస్తున్న ఎన్నికల కమిషన్

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమత్ అలీ



నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా స్వచ్ఛమైన, పవిత్రమైన ఎన్నికలను నిర్వహించేందుకు జాతీయ ఎలక్షన్ కమిషన్ గత అనుభవాలతో ఎప్పటికప్పుడు నూతన మార్గదర్శకాలను రూపొందిస్తుందని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమ్మత్ అలీ అన్నారు. గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మల్కాజిగిరి మర్రి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రుతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలికులు హాజరై మాట్లాడారు. గత ఎన్నికలలో జరిగి లోటు పాట్లను, చిన్న చిన్న అంశాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషన్‌కు అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు సవరిస్తూ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహించేందుకు గాను తనను ఈ జల్లాకు పరిశీలకులుగా నియమించినట్టు తెలిపారు. దశల వారీగా ఈ స్పెషల్ సమ్మరీ రివిజన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలో 2,435 పోలింగ్ బూతులు ఉన్నప్పటికీ ఓటింగ్ శాతం తక్కువగా ఉందని, పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తే సాధ్యం అవుతుంది అన్నారు. ఓటరు ఎన్రోల్మెంట్ ప్రక్రియను తీవ్రంగా పరిగణించి సవరణలు, డెత్ కేసులను ఎప్పటికప్పుడు సవరించేలా సంబంధిత ఫారాలలైన 6, 6ఎ, 7ఎ, 8లలో నమోదు చేసుకునేలా బిఎల్ఎలు, బిఎల్ఒలు ప్రజలకు తెలియజేసి ఓటరు జాబితాను అప్ డేట్ చేయాలన్నారు. సవరణ జాబితలో పెండింగ్‌లో ఉన్న 6,642 నమోదులను డిసెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ ఆర్ఓలు, పార్టీ ప్రతినిధులు, బిఎల్ఓలు, బిఎల్ఎలు బూతు, గ్రామీణ, మండల స్థాయిలలో క్రమం తప్పకుండా సమావేశాలను ఏర్పాటు చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. ఎలక్షన్ల సమయంలోనే కాకుండా బిఎల్ఒలతో పాటలు బిఎల్ఎలను నియమిస్తే ఎలాంటి లోపాలు జరుగకుండా ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలు పారదర్శకంగా జరుగుతాయని సూచించారు. ఇందులో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరుగకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకునేలా బిఎల్ఓలు, బిఎల్ఎలు యువతలో అవగాహన పెంపొందించాలని అన్నారు. అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకొని బూతు, గ్రామీణ, మండల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి యువతను చైతన్యపరచాలన్నారు. అంతే కాకుండా జిల్లాలో ఓటరు జాబితాలో లింగ సమస్య అధికంగా ఉందని, మహిళా ఓటర్ల శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధులు వారి వారి సలహాలను, సూచనలను ఇవ్వాలని పరిశీలకులు కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 60 శాతం జిహెచ్ఎంసి పరిధిలో ఉందని, అందుకు గాను జనాభా ఎక్కువగా ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో ఓటరు శాతం తగ్గుతుందన్నారు. ఎంఎల్ఎ తెలిపిన సమస్యలకు సమాధానమిస్తూ కలెక్టరు ఆన్ లైన్‌లో నమోదు ప్రక్రియలో సాఫ్ట్ వేర్ సర్వర్ సమస్యను కేవలం ఎలక్షన్ కమీషన్ వారు మాత్రమే సవరించగలరని తెలపారు. జాబితాలో సవరణలను సకాలంలో సవరిస్తామని కలెక్టరు తెలిపారు. ఓటర్లు స్థల మార్పిడి జరిగినప్పుడు వారు ఫారం 8లో దరఖాస్తు చేసుకునేలా బిఎల్ఎలు అవగాహన కల్పించాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహించాలని స్వీప్ అధికారికి కలెక్టరు సూచించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఆన్ లైన్ లో నమోదు చేసుకునే వారికి సాఫ్ట్ వేర్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, చాలా సమయం కేటాయించినప్పటికి రిజిస్ట్రేషన్ కావడం లేదని తెలిపారు. జియే ట్యాగింగ్ సకాలంలో జరుగనందున ఓటరు లిస్టులో ఒక కుటుంబంలోని వారికి వేరే వేరే బూతులలో కేటాయించడ జరుగుతుందని, ఓటింగ్ శాతం తగ్గడానికి ఇది ఒక కారణమన్నారు. బిఎల్ఓల రెమ్యూనరేషన చాలా తక్కువగా ఉందని, రెమ్యూనరేషన్ పెంచేందుకు, హాస్టల్స్‌లలో ఉండే విద్యార్థులకు ఓటరు నమోదు ప్రక్రియలో చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి పరిష్కారానికి గాను ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకుపోవాలని ఎంఎల్ఎ పరిశీలకులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓ సైదులు, స్వీప్ అధికారి సాంబశివరావు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండో రోజూ ఇంటింటి సర్వే





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే.. ఇందులో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఎన్యూమరేటర్లు గోడకు స్టిక్కర్‌ను అతికించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు.

కులగణన సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలి : కార్పొరేటర్‌లు..

జగద్గిరిగుట్ట: కులగణన సర్వేలో ఎన్యుమరేటర్స్ బృందానికి ప్రతిఒక్కరు భాగస్వాములై సహకరించాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిలు సూచించారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో సర్వే బృందంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పిస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల ప్రజలకు మేలు జరగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబ సమగ్రమైన సమాచారం సిబ్బందికి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే గ్రూపుల బృందాల వాలంటీర్లతో పాటు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సందర్శించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా..

దుండిగల్: దుండిగల్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే" (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని బహుదూర్‌పల్లి వార్డ్ నందు గురువారం అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, సందర్శించి.. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేపటి వరకు ఇండ్ల జాబితా "హౌస్ ఓల్డ్ లిస్ట్" ఇంటింటికి వెళ్లి అడిగే తెలుసుకొని వివరాలు రాసుకోవాలనీ ఇంటింటికి సర్వే స్టిక్కర్ అంటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యానారాయణ రావు, స్పెషల్ ఆఫీసర్ బాబు మోసెస్ పాల్గొన్నా రు. ఈ సర్వే నందు మున్సిపాలిటీనీ 239 ఏన్యూ మరేటర్ బ్లాక్ కులుగా చేయడం జరిగింది. 10 ఏన్యూమరేటర్‌లకు ఒక సూపర్‌వైజర్ అనగా మొత్తం 24 మంది సూపర్‌వైజర్ నియమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సునంద సూపర్‌వైజర్, ఏన్యూమరేటర్స్ పాల్గొన్నారు.



నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-దుండిగల్

బహదూర్‌పల్లి లక్ష్మీ నగర్ ఫీడర్ లో కొత్త సర్వీస్ కనెక్షన్లు మెయింటెనెన్స్ పనుల కారణం గా ఉదయం 11.00 గం॥ నుంచి మధ్యాహ్నం 1.30 గం॥ ని వరకు .అలాగే మధ్యాహ్నం 2.30 గం॥ నుంచి మధ్యాహ్నం 4.30 గం॥ ని వరకు లక్ష్మీనగర్, సూరారం గ్రామం, అయ్యప్ప సొసైటీ, విశ్వకర్మ కాలనీలలో అలాగే.. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జ్యోతి మిల్క్ ఇండస్ట్రీ ఏరియా, హటుసన్ ఆగ్రో, సాన్వీ ఇంజి, వైష్ణవి ఇండస్ట్రీ, మీనాక్షి ఫార్మా మొదలైన ప్రాంతాలలోవిద్యుత్ అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి. సాయి కిరణ్ తెలిపారు.

టీజీఎయిమ్స్ లైన్ నిర్వహణ పనుల కారణంగా గాగిల్‌పూర్ %బారా% నుండి ఉదయం 11 :00 గంట నుంచి మధ్యాహ్నం 01.30 వరకు అలాగే మధ్యాహ్నం 3 :00 గంటల నుండి 04.30 ॥ని ల వరకు గాగిల్లాపూర్ ఎక్స్ రోడ్డు, గాగిల్లాపూర్ చర్చి,చైతన్య కాలనీ,214 ప్రాంతం లలో విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డి.పోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి తెలిపారు.

గాంధీ విగ్రహం ధ్వంసం ఘటనలో నిందితులు అరెస్ట్



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనర్ బాలానగర్ జోన్ పరిధిలోని ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని ఇటీవల ధ్వంసం చేసిన ఘటనలో నలుగురు దుండగులను బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఘటనలో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 4న అర్ధ రాత్రి సమయంలో ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని జెగ్గా మధు సుధన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అదేవిధంగా ఈ నెల 7న బాచుపల్లిలో బాలానగర్ జోన్ ఎస్ఓటీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి... కేసులో నిందితులైన నలుగురిని అరెస్ట్ చేశారు. కొప్పడి నవీన్, వరలక్ష్మి నరసింహ, తన్నీరు బ్రహ్మయ్య, కూరాల ప్రవీణ్ ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితులు అందరూ బాచుపల్లి పరిధిలోని 191 కాలనీ, ప్రగతినగర్‌కు చెందిన వాళ్లే.. ఈ నలుగురు నిందితులు విగ్రహం సమీపంలో తరచుగా రాత్రి సమయంలో మద్యం సేవించడానికి వచ్చేవారు. గాంధీ విగ్రహం ఏర్పాటు తరువాత, అక్కడ మద్యం సేవించడానికి ఇబ్బందిగా ఉందని భావించి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు విచారణలో తేలింది. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసినందుకు బాలానగర్ జోన్ డీసీపీ, బాచుపల్లి పోలీసు అధికారులు, ఏసీపీ కూకట్‌పల్లి, బాచుపల్లి ఇన్‌స్పెక్టర్, బాలానగర్ జోన్ ఎస్ఓటీ సిబ్బందిని డీసీపీ సురేష్ కుమార్ అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

ఎన్ఐఈపీఏలో ప్రొఫెసర్‌గా శంకర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో విద్యా కళశాల విద్యా విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొ. పారిపెల్లి శంకర్ గురువారం న్యూఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఐఈపీఏ)లో అసోసియేట్ ప్రొపెసర్‌గా చేరారు. శంకర్ గతంలో ఓయూ ఔట ట్రెజరర్‌గా 2 మార్లు గెలుపొందారు. ఎడ్ సెట్ కో కన్వీనర్ గా 3 సార్లు సేవాలు అందజేశారు. శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ యూనివర్సిటీ లకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ గా విశేష సేవాలు అందజేశారు. ప్రస్తుతానికి ఎన్‌సీటీఈఎస్ఆర్‌సీ మెంబర్‌గా కొనసాగుతున్నారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన జలమండలి తార్నాక మేనేజర్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్‌కు నూతనంగా జలమండలి మేనేజర్‌గా నియమి తులై పదవి బాధ్యతలు స్వీకరించిన కుషాల్ కుమార్ గురువారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ డివిజన్‌లో మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే, డివిజన్‌లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.



ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం ఎర్రగడ్డ డివిజన్‌లో ఇద్దరు లబ్దిదారులకు రూ. 99000/- విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ. 32,03,712/- విలువ గల షాది ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను 32 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్.ఐ నాగమణి, దేవా, సంతోష్,అమీర్ పేట్ మండల్ సీనియర్ అసిస్టెంట్స్ కుమార్ స్వామి, కిరణ్ కుమార్, ఎర్రగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్, షైక్ షరీఫ్ కురేషి, జావీద్, శ్రీకాంత్ దాసి, బాలకష్ణ, సైయాద్ రసూల్, తరుణ్, రాంచందర్, విజయ్, శేఖర్, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ట్రామ్ వాటర్ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నుంచి జోషి కాంపౌండ్ వరకు జరిగే స్ట్రామ్ వాటర్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ డాక్టర్ హేమ గురువారం పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ట్రాఫిక్ పోలీస్ అధికారులతో,వాటర్ వర్క్స్ అధికారులతో, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ తో కలిసి సమన్వయంగా చర్చించారు. రోడ్డు పనులలో భాగం గా రోడ్ తవ్వాల్సి వస్తుంది కాబట్టి ట్రాఫిక్ అంతరాయం కాకుండా ఇబ్బం దులూ లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ వారిని కోరారు త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రూ. 17 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్టు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్ర మంలో చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు, వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రభు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులుగా డాక్టర్ దువ్వూరు ద్వారకానాధరెడ్డి

- 9న బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రముఖ వైద్యనిపుణులు,డాక్టర్ దువ్వూరు ద్వారకానాధరెడ్డి తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులుగా ఈనెల 9వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నట్టు ఐఎంఏ నార్త్ బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేంద్రనాధ్ వెల్లడించారు. నగరంలోని గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్‌లో ఐఎంఏ నార్త్ బ్రాంచ్ ఎంతో అట్టహాసంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరవుతారని చెప్పారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా అంతర్జా తీయ స్థాయి సైంటిఫిక్ సెషన్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కుంటున్న గ్యాస్ట్రిక్ సంబం ధమైన వ్యాధులకు మూలకారణమైన హెచ్ పైలోరి బ్యాక్టీరియాను కనుగొన్న శాస్త్రవేత్త,నోబుల్ ఆరేటర్ ప్రొఫెసర్ బారీ జేమ్స్ సైంటిఫిక్ ప్రసంగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

లకావత్ సరోజకు డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకు రాలిగా విధులు నిర్వర్తిస్తున్న లకావత్ సరోజకు ద్రావిడియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. సరోజ 'ఫైనాన్షియల్ ఫర్ఫామెన్స్ ఆఫ్ న్యూ ప్రయివేటు సెక్టార్ బ్యాంక్స్ ఇన్ ఇండియా - ఏ కంపారిటివ్ స్టడి' అనే అంశంలో పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఈ డాక్టరెట్‌ను ప్రకటించారు.ఈ పరిశోధనకు పర్యవేక్షకులుగా (గైడ్) ప్రస్తుతా నికి ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. గడ్డం నరేష్ రెడ్డి వ్యవహరించారు. తాను పీహెచ్డీ చేయడానికి తన భర్త బి. శంకర్ ఎంతగానో ప్రోత్సహించారని సరోజ అన్నారు.ఒకపక్క బోధన నిర్వర్తిస్తు మరోపక్క ఇంటి బాధ్యతలు నెరవేరుస్తూ పీహెచ్డి పూర్తిచేసిన తమ తల్లి కృషి ఎంతో స్ఫూర్తినిచ్చిందని సరోజ పిల్లలు, శరద్ చంద్ర, నందితలు హర్షం వ్యక్తం చేశారు. సరోజకు కామర్స్ లో డాక్టరేట్ రావడం పట్ల సీతాఫల్ మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రామచంద్రం అభినందనలు తెలియశారు. తమతోటి అధ్యాపకురాలికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపక బృందం , విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.



9,10 తేదీలలో ఎన్‌సీఆర్‌డబ్ల్యుఏ జాతీయ సదస్సు

నవతెలంగాణ - బంజారాహిల్స్

హైదరాబాద్ మహానగరంలో నివసిస్తున్న రెసిడెన్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించుకునేందుకు ఈనెల 9 10 తేదీలలో గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ భవన్‌లో జాతీయ సాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వీవీ రావు తెలిపారు.ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం మాజీ పోలీస్ అధికారి బద్రీనాథ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు వారు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో పేకాట జోరుగా జరుగుతోందనీ పక్క సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులుకు గురువారం రెక్కీ నిర్వహించి దాడులు చేశారు. ఈ మేరకు మొత్తం ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. మధురానగర్‌కు చెందిన వి,మల్లారెడ్డి అనే వ్యక్తి గత కొంతకాలంగా ఫిలింనగర్ రోడ్ నెం 8లోని ఓ భవనంలో నిత్యం కొందరు వ్యక్తులతో ఫ్లాట్‌లో పేకాట శిబిరం నడిపిస్తున్నాడనే పక్క సమాచారంతో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాడుతున్న నిర్వాహకుడు మల్లారెడ్డితో మరో నలుగురూ ఫల్గుణరావు, శ్రీనివాసరావు, నాగరాజు, మాల్యాద్రిలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1.06లక్షల నగదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షల అనంతరం ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.

అంగన్వాడి సేవలు

అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

- సీడీపీఓలు, సూపర్వైజర్లు ప్రతినెలా నిర్దిష్టమైన తనిఖీలు చేయాలి
- పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్వాడి సేవలు అందరికీ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమగ్ర శిశు అభివృద్ధి సేవ ఐసిడిఎస్ సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం కోసం ఒక నిర్దిత దినంను కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి స్వంత భవనాలలో మరియు కమ్యూనిటీ భవనాలలో నిర్వహిస్తున్న వాటిలో తాగునీరు, మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని వాటి వివరాలు సమర్పిం చాలని ఆదేశించారు. అంగన్వాడీలను అక్రిడేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్పెషల్ గ్రోత్ మానిటరింగ్ నిర్వహించిన డేటా శాతాన్ని సమర్పించాలని ఆయన అన్నారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ప్రతినెలా నిర్దిష్టమైన తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. పిల్లల బరువు, తీవ్ర లోపపోషణ, సరిగా బరులేని పిల్లల సంఖ్య ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన

నవతెలంగాణ-ఓయూ

నాచారం డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మి కంగా పర్యటించారు. డ్రయినేజీ వ్యవస్థ గురించి కార్పొరే టర్ అడగగా వెంటనే పనులను ప్రారంభించాలని అధికారు లను ఎమ్మెల్యే ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచిం చారు.తన దష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఉప్పల్ నియోజకవర్గ అభివద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలోనే ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తాననిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజీఎం సతీష్ ,అధికారులు, బీఆర్ఎస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

సర్వే అధికారులకు కుటుంబ వివరాలు చెప్పండి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు సంబంధించి గురువారం బోరబండ డివిజన్‌లో నిర్వహించిన సైట్ వన్ కాలనీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్, యూసుఫ్ గూడా సర్కిల్- 19 డిప్యూటీ కమీషనర్ జాకీయ సుల్తానా, జీహెచ్ఎంసీ అధికారులు, ఎన్యూమనేటర్స్ ,బోరబండ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ, ప్రతి ఒక్కరూ సమగ్ర కుటుంబ సర్వే లో తమ పేర్లు, కుటుంబ సభ్యుల పేర్లు, అన్ని వివరాలు నమోదు చేయించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకటకష్ణ రావు, వార్డ్ ఇంచార్జ్ విశ్వపతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

యాదవ, కురుమలకు మంత్రి పదవి కేటాయించాలి



- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ - బంజారాహిల్స్...

స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచి ఎప్పుడూ యాదవ, కురుమలకు మంత్రి పదవులలో అన్యాయం జరగలేదని కానీ తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో 11 నెలలు గడిచినా తమకు మంత్రి పదవి దక్కలేదనీ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు, వంశీ మోహన్, శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి మాట్లా డారు... ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి యాదవ, కురుమలకు మంత్రి పదవి కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవా లని డిమాండ్ చేశారు.అలాగే మూడు ఎమ్మెల్సీలు,ఐదు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇవ్వాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యాదవ కురుమల పట్ల ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాలని సూచించారు. 20 రోజులలోగా యాదవ, కురుమలకు మంత్రి పదవి కేటాయించకపోతే తాను ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని, అందుకు సంబంధించిన సమావేశన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదవ కురుమలందరం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తదుపరి జరగబోయే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మంజుల, లక్ష్మీ వెంకటరమణ రాములు జి. శ్రీనివాస్,శ్రీశైలం,ఎడ్ల కిరణ్,రామకష్ణ,రవీందర్యాదవులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నాయకుడు నిఖిల్



నవతెలంగాణ - బంజారాహిల్స్

ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని భువనగిరికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నిఖిల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి పార్టీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో పాటు ప్రజల పక్షాన ఉంటారని నమ్మకంతో ఆయనను గెలిపిస్తే వివిధ సమావేశాల్లో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజా నాయకుడిగా ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసమో విజ్ఞుడైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చెప్పాలన్నారు. బీసీలకు అన్యాయం జరిగిందంటూ వివిధ సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన రాష్ట్ర మంత్రులతో పాటు ముఖ్య నాయకులను వాడు,వీడు అంటూ సంభోదన చేస్తూ నోరు పారేసుకుంటున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. అసలు గతంలో ఏ ఉద్యమంలో పాల్గొనని తీన్మార్ మల్లన్నను బీసీలు ఎలా నమ్ముతారో ఆయనే చెప్పాలని రోజుకు ఒక్క దుకాణం పెట్టే తీన్మార్ మల్లన్న బీసీలను మభ్యపెడుతూ కొత్త దుకాణం తెరిచాడంటూ విమర్శించారు. ఈ దుకాణం కూడా ఎత్తేస్తాడు బీసీలు తస్మాత్ జాగ్రత్త అన్నారు. మాట్లాడే ప్రతి మాట ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కానీ ఆయన ఒక వర్గాన్ని దూషిస్తూ మాట్లాడడం సరైనది కాదన్నారు. పార్టీ ఆదేశిస్తే తీన్మార్ మల్లన్న తన్ని తరమడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్లన్న ఇటువంటి వ్యాఖ్యలు పునరావృత్తం చేస్తే పార్టీ అధిష్టానంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని లేదా పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా 75వ బీఎస్‌జీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్(బీఎస్‌జీ) 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గురువారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్, గైడ్ విద్యార్థులకు మార్చ్ పాస్ట్, డ్రాయింగ్, హండిక్రాఫ్ట్స్, క్విజ్, వకత్వ పోటీలు నిర్వహించగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వివిధ పాఠశాలల స్కౌట్, గైడ్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. స్కౌట్స్, గైడ్స్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను రంజింప చేశాయి. ఈ సందర్భంగా గైడింగ్‌లో 24 సంవత్స రాల పాటు తన సేవలను అందించిన ప్రేమలతను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్కౌట్స్ జిల్లా కమిషనర్, డిప్యూటీ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన తనకు ఈ స్కార్ఫ్ చిన్ననాటి స్కౌట్ రోజులను గుర్తు చేశాయన్నారు. స్కౌట్స్, గైడ్స్ ను సోషల్ సోల్జర్స్ గా అభివర్ణించారు. కార్యక్రమంలో జిల్లా చీఫ్ కమిషనర్ కేవి దేవదత్, అధ్యక్షుడు డి.మాధవ రావు, కార్యదర్శి రమేష్ చందర్, కోశాధికారి రాజ శేఖర్ రెడ్డి, జిల్లా కమిషనర్ స్కౌట్స్ (అడల్ట్ రెసోర్స్) కమిషనర్ ఎం.హెచ్. బటేనా, జిల్లా కమిషనర్ గైడ్స్ వరలక్ష్మీ (అడల్ట్ రెసోర్స్) సహ కార్యదర్శి రీటా ల్యాకే, ట్రెనింగ్ కమిషనర్ విజయ భాస్కర్, గైడ్స్ ట్రెనింగ్ కమిషనర్ ఇందుమతి, స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ గౌరీనాద్, గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ సంగీత పాండే, రోవర్స్ కమిషనర్ విష్ణు ప్రసాద్ ల తో పాటు పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, పలు స్కూల్స్ స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు.

డా.హిప్నో పద్మా కమలాకర్‌కు నవభారత లయన్స్ క్లబ్ భాధ్యతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సేవలోనే నిజమైన ఆనందం ఉంటుందని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హల్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటివలే సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లో ఇంటర్నేషనల్ లయన్స్ మీటింగ్‌లో నవభారత లయన్స్ క్లబ్ బాధ్యతలను అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, ప్రధాన కార్యదర్శి బి.వనిత, కోశాధికారి కె.శోభారాణిలకు లయన్స్ క్లబ్ 320 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.డి.కోటేశ్వరరావు, 1వ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, సి.హెచ్.గోపాలకష్ణ, రామ్ ప్రసాద్, లియో చైర్మన్ మోహన్ దాస్,జిల్లా జిఈటి కోఆర్డినేటర్ యాదయ్య గౌడ్, పి.స్వరూపారాణి అందజేశారు. ఈ విషయాన్ని వారు వెల్లడించారు.

కుల గణనలో నో క్యాస్ట్ నో రిలీజియన్ కాలం చేర్చాలి

- కుల నిర్మూలన పోరాట సమితి...



నవతెలంగాణ-బంజారా హిల్స్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణనలో నో క్యాస్ట్ నో రిలీజియన్ అనే కాలం సైతం చేర్చాలని కుల నిర్మూలన పోరాట సంఘం కోరింది. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం తరపున అధ్యక్షులు వాహీద్, గౌరవాధ్యక్షురాలు గుట్ట జ్యోస్నా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం వేసినట్టు తెలిపారు. తమ వ్యాజ్యాన్ని పరిశీలించిన న్యాయస్థానం దీని పరిగణంలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించినట్టు చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలుగా చెప్పుకుంటున్న అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా ఇలాంటి మతాన్ని అనుసరించని వారి డేటాను సేకరిస్తున్నారని అన్నారు జంతువుల జనాభా సైతం సేకరిస్తున్న ప్రభుత్వాలు తమలాంటి వారి లెక్కలు ఎందుకు సేకరించరని ప్రశ్నించారు. కుల మత భేదం లేకుండా మనుషులంతా ఒక్కటే నన్ను భావనను పెంపొందించేందుకు కృషి చేస్తున్న వారి సంఖ్యను సైతం తీసుకొని బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసమే తాము రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్లు సిఎల్ఎం గాంధీ,వి లక్ష్మీ నాగేశ్వరరావు,వై జ్యోతి,స్వరాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నందకుమార్ కృష్ణ లు పాల్గొన్నారు.

ఓయూ వీసీకి ఘన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ 26వ వీసీగా పదవీబాధ్యతలు చేపట్టిన ప్రొ. కుమార్ మొలుగారంను ఓయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఘనంగా సత్కరించారు. తమ విభాగం నుంచి విశ్వవిద్యాలయానికి నాయకత్వం వహించే అవకాశం ప్రొ. కుమార్ కు రావటం గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆయన సహచర అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. వీసీ ప్రొ. కుమార్ సివిల్ ఇంజినీరింగ్‌లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్, సీనియర్ ప్రొఫెసర్‌గా తన ప్రస్తానాన్ని పంచుకున్నారు.మూడు దశాబ్దాల పాటు బోధన వత్తి ఎంతో సంతప్తినిచ్చిందని గుర్తు చేసుకున్నారు. అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తే ఎప్పటికైనా ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చనేందుకు తన కేరీరే ఉదాహరణగా చెప్పుకొ చ్చారు. ఉస్మానియా మనందరికీ అన్నీ ఇచ్చిందన్న కుమార్.. డిపార్ట్ మెంట్, కళాశాల, విశ్వవిద్యాలయ అభివద్ధికి కలిసికట్టుగా పనిచేసి వారసత్వాన్ని నిలబెడదామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హెడ్ ప్రొ. కె.ఎల్ రాధిక నేతత్వంలో సీనియర్ ఆచార్యులు వి. భిక్ష్మ, ఎం గోపాల్ నాయక్, ప్రొ. రాజశేఖర్, అధ్యాపకులు ప్రొ. కుమార్ కు హదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం కార్ఖానాలోని శ్రీ మహంకాళి దేవాలయ ప్రాంగణంలో పలు యాగాలు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం పురోహితులు పూజారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి అలయాన్ని పరిశీలించారు.100 మంది పురోహితులతో లక్ష్మి గణపతి , మృత్యుంజయ చండీ నవ చండి యాగం, శత రుద్ర యాగం నిర్వహిస్తున్నట్టు వివరించారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

గ్రూప్-4 ఫలితాలు విడుదల చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావీద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రూప్-4 పరీక్షల ఫలితాలు విడుదల చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-4 పరీక్షలు నిర్వహించి సంవత్సరం కావస్తున్న నేటికీ ఫలితలు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. టీజీపీఎస్సీ అధికారులకు ఎన్ని సార్లు వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. సెలక్షన్ లిస్ట్ ప్రకటించిన ఫలితాలు విడుదల చేయకపోవడంతో వేలాది మంది అభ్యర్థులు నిరాశ చెందుతున్నారని పేర్కొన్నారు. ఫలితాలు విడుదల చేయకపోవడం కారణంగా ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ కాలేకపోతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటున్నారే తప్ప.. అన్ని ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. అభ్యర్థులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న గ్రూప్-4 ఫలితాలను వెంటనే విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో అభ్యర్థులతో కలిసి ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.





విజయవంతంగా కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

- ఇప్పటి వరకు 50 వేల మ్యాన్ హెూల్స్ శుభ్రం
- 700 కిలో మీటర్ల పైపు లైన్‌కు డీ-సిల్టింగ్ పనులు
- అధికారులు, సిబ్బందికి ఎండీ అభినందన

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీవరెజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్ లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్ సక్సెస్‌గా కొనసాగుతోంది. సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణం లక్ష్యంగా జలమండలి 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ స్పెషల్ డ్రైవ్ లో హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలికంగా ఉన్న సీవరేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు, భవిష్యత్తులో నీటి కరవు రాకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 50 వేల మ్యాన్ హెూల్స్ శుభ్రం చేశారు. దీంతో పాటు 6140 ప్రాంతాల్లో 700 కిలో మీటర్ల మేర సీవరెజ్ పైపు లైన్‌ను డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఈ ఘనత సాధించినందుకు అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అందరూ నిబద్ధతతో పని చేస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా గత 15 రోజులుగా పనితీరు బాగుందని కొనియాడారు. ఇదే





స్ఫూర్తి రాబోయే రోజుల్లోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు.

ప్రతి చుక్కు ఒడిసిపట్టుకోవాలన్న సంకల్పం..

-12కిలోమీటర్లకుపైగా కాలి నడకన ఏండీ పరిశీలన

హైదరాబాద్ నగర ప్రజలకు తాగునీరు అందిస్తున్న చరిత్రాత్మక గండిపేట్ కాండూట్‌కి గత పదేండ్లుగా సరైన మరమ్మతులు లేకపోవడంతో లీకేజీ సమస్య తీవ్రమైన విషయం తెలిసిందే. గండీపేట్ నుంచి ఆసీఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్ వరకు 14.5 కిలోమీటర్ల వరకు కాండూట్ ఉంటుంది. గండిపేట్ నుంచి నగరానికి మొత్తం 26 ఎంజీడీల తాగునీరు సరఫరా చేసే సామర్థ్యం ఉందని. ప్రస్తుతం 20 ఎంజీడీలు సరఫరా చేస్తే, అందులో దాదాపు 8 జీడీల నీరు ఈ లీకేజీల వల్ల వృథా అవుతోందన్నారు. చివరికి 12 ఎంజీడీలు మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయగలుగుతున్నారు. ఈ క్రమంలో నీళ్ల వృధాను అరికట్టడానికి మరమ్మతులు చేపడితే నీటి సరఫరాలో నెల రోజుల పాటు అంతరాయం ఏర్పడనుంది. దాంతో మరమ్మతుల పనుల్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇదిలావుండగా ఇబ్బందులు లేకుండా లీకేజీలను అరికట్టేందుకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఎలాగైనా నీటి వృధాను అరికట్టి, ప్రతి చుక్కనూ ఒడిసిపట్టుకోవాలన్న ఆయన సంకల్పంతో చర్యలు చేపట్టారు. దాదాపు 14.5కిలోమీటర్ మేరవున్న గండిపేట్ కాండూట్‌ను 12కిలోమీటర్ల దూరం వరకు కాలి నడకన వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. మరమ్మత్తుల కోసం నీళ్లను ఆపకుండానే ప్రయోగాత్మకంగా కాండూట్‌కి 10 మీటర్ల మేరకు గ్రౌటింగ్ ద్వారా మరమ్మతులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. తక్కువ ఖర్చుతో జర్మనీ టెక్నాలేజీతో లీకేజీలను అరికట్టువచ్చని పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రిపేర్ పూర్తయితే మరో 14 ఎంజీడీల నీరు వినియోగదారులకు సరఫరా చేయడంతోపాటు జలమండలికి ఖర్చుతగ్గనుంది.



అనుమానస్పద రీతిలో

బట్టల షాపులో భారీ అగ్ని ప్రమాదం

- షాపులో చెదలు పట్టాయని మందు కొట్టిన మూసివేసిన ఐదు నిమిషాల్లోనే ప్రమాదం
- ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేసిన సిబ్బంది
- భారీగా ఆస్తి నష్టం

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం లోని రాంనగర్ చౌరస్తా నుంచి అజామాబాద్ వీఎస్‌టీ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై కుడివైపున గల వైష్ణవి మ్యాచింగ్ అండ్ సారీ సెంటర్ లో గురువారం సాయంత్రం సమయంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భారీ స్థాయిలో మంటలు ఎగిసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే ఫైర్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో గంటల తరబడి శ్రమించి మంటలను అదుపు చేశారు. ఆటోమేటిక్ ఎలక్ట్రికల్ షీటర్ కావడంతో షట్టర్ త్వరగా తెరవలేకపోయారు మంటలను ఆర్పడానికి జేసీబీ సహాయంతో షాప్ షట్టర్ పగలగొట్టి మంటలని అదుపులోకి తీసుకొచ్చారు. దుకాణంలో ఉన్న స్టాక్ పూర్తిగా దగ్ధం కావడంతో భారీగా నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు.

షాపు యజమాని ఈ ఘటనపై మాట్లాడుతూ. గత కొన్ని రోజులుగా షాపులో చెదలు పట్టాయని వాటి వలన చాలా ఇబ్బందులు ఎదుర్కోవడంతో సాయంత్రం 6 గంటల సమయంలో షాప్ మొత్తం చెదల మందు స్ప్రే చేసినట్టు తెలిపారు. అనంతరం వాసన రావడంతో షాప్ షటర్ వేసి వెళ్ళిపోయినట్టు చెప్పారు. వెళ్లిపోయిన నిమిషాల వ్యవధి లోని భారీ మంటలు చెలరేగాయని, షట్టర్ మూసే ముందు ఎలక్ట్రికల్ మెయిన్ కూడా ఆఫ్ చేసినట్టు తెలి పారు.

చిక్కడపల్లి ఏసీపీ రమేష్ మాట్లాడుతూ. రాంనగర్ ప్రాంతంలో సాయంత్రం సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని సమాచారం అందగానే ముషీరాబాద్ చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్లు తమ సిబ్బందితో కలిసి ఈ ప్రాంతానికి చేరుకొని ఫైర్ సిబ్బంది సహాయంతో మండల అదుపు చేశారన్నారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిగా దర్యాప్తు చేసి నివేదిక తయారు చేస్తామని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించి ఉండొచ్చని ప్రాథమిక అంచనా అని.. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి చుట్టుపక్కల బిల్డింగ్‌ల వాళ్లను ఖాళీ చేయించి సహాయక చర్యలు చేపట్టడంతో భారీ ప్రమాదం తప్పిందని తెలిపారు.



ఛట్ పూజలో స్థానిక కార్పొరేటర్



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న ఛట్ పూజలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీక మాసంలో జరుపుకునే పూజ పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారు. దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తచారు. ఈ కార్యక్రమంలో 191ఎన్టీఆర్ నగర్ ఛట్ పూజ నిర్వాహకులు రాజేష్, జితేంద్ర, శంభు, ఓం ప్రకాష్,191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ , జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ అనుకూల స్థలాలను ఫ్రీడమ్ పార్క్ సృష్టిస్తుంది..

- జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సమాజం విభిన్న అవసరాలను తీర్చగల సమ్మిళిత, పర్యావరణ అనుకూల స్థలాలను ఫ్రీడమ్ పార్క్ సృష్టిస్తుందని జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి అన్నారు. ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెల తయారీదారులు, జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా 'ఫ్రీడం పార్క్' ని అక్షయ్ చౌదరి, జీఈఎఫ్ ఇండియా సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి .చంద్ర శేఖర రెడ్డిలు పాల్గొని గురువారం కూకట్‌పల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి , చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలకు విశ్రాంతి తీసుకోవడానికి, వ్యాయా మం చేయడానికి, ఆడుకోవడానికి, బంధాలను పెంచుకోవటానికి ప్రత్యేకంగా రూపొందించిన హరిత ప్రాంగణమన్నారు. జీఈఎఫ్ ఇండియా ఈ ఫ్రీడం పార్క్‌ను రూ. 2.76 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసింది. ఇది జాగింగ్/వాకింగ్ ట్రాక్, ఒక యాంఫీథియేటర్, కమ్యూనిటీ సమావేశాల కోసం కవర్ జోన్, ప్రకాశవంతమైన, రంగురంగుల



స్వింగ్‌లతో కూడిన ప్రత్యేక పిల్లల ఆట స్థలం, బహిరంగ వ్యాయామశాల కోసం పరికరాలు, యోగా జోన్, బెంచీలు, వాష్‌రూమ్, పార్కులో ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేపింగ్ కలిగి వుందన్నారు. ఇది కాంక్రీట్ జంగిల్ మధ్య స్వాగతించే ఏకాంత ప్రదేశంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం తాము నివసించే , పని చేసే కమ్యూనిటీల నడుమ ఆరోగ్యకరమైన , చురుకైన జీవనశైలిని ప్రోత్సహించాలనే జీఈఎఫ్ ఇండియా అంకితభావాన్ని ఇది ప్రతిబింబిస్తుందన్నారు. విస్తారమైన సౌకర్యాలతో, వినోదం, ఆరోగ్యం , సామాజిక అనుసంధానిత కోసం ప్రతిష్టాత్మకమైన వనరుగా ఈ పార్క్ మారిందన్నారు. నిర్మలమైన ఆకుపచ్చ వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి, ప్రకృతితో మమేకం కావడానికి నివాసితులను ఆహ్వానిస్తుందన్నారు. బాహ్య కార్యకలాపాలు, కుటుంబ సమావేశాలు, ఫిట్‌నెస్ ను ప్రోత్సహించే సురక్షితమైన స్వాగతించే వాతావరణాన్ని సృష్టించడం మా లక్ష్యమన్నారు. ఫ్రీడమ్ పార్క్ వినోదం, సామాజిక అనుసంధానిత కోసం ఒక ముఖ్యమైన వనరుగా ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ కమ్యూనిటీని మరింత దగ్గరకు తీసుకురావడానికి సహాయపడుతుందన్నారు. నివాసితులు విశ్రాంతి తీసుకోవడానికి, ప్రకృతితో కనెక్ట్ అయ్యే స్వర్గధామంగా మేము దీనిని భావిస్తున్నామన్నారు. జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, ఫ్రీడమ్ ఆయిల్ వద్ద , ప్రజలు ఆరోగ్యంగా తినడానికి, ఆరోగ్యంగా జీవించడానికి ప్రోత్సహించడాన్ని మేము విశ్వసిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీతో మా భాగస్వామ్యం ద్వారా కూకట్‌పల్లి నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా సమాజం, శ్రేయస్సు యొక్క భావాన్ని పెంపొందించే ప్రాంగణం ఏర్పడిందన్నారు. ఫ్రీడమ్ ఆయిల్ పార్క్ అందరికీ ప్రియమైన గమ్యస్థానంగా అభివృద్ధి చెందడం, ఆరోగ్యకరమైన జీవనశైలి దిశగా వారిని ప్రోత్సహించడం పట్ల సంతోషించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) నుండి ప్రతినిధులు , స్థానిక నివాసితుల హాజరయ్యారు.

పలు వ్యాధుల చికిత్సకు పరిశోధన చేసిన ఎల్లాప్రగడ సుబ్బారావు



- సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ-కల్చరల్

భారత దేశంలో చరకుడు వంటి పలువురు వైద్య విద్యలో ఎన్నో పరిశోధనలు చేసినా వాటికి పేటెంట్ హక్కు లేనందున ప్రాచుర్యంలోకి రాక పోవటం దురదృష్టం అని శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. అదే కోవలో ఎల్లాప్రగడ సుబ్బా రావు వైద్య శాస్త్రం పలు రుగ్మతలకు పరిశోధనలు చేసినా ఆయనకు రావలసినంత గుర్తింపు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు యాదిలో సంస్మరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న మధుసూదనా చారి మాట్లాడుతూ ఎల్లాప్రగడ సుబ్బారావు వివిధ రసాయ నాలు సమ్మేళనాలుతో ప్రయోగాలు చేసి ఫోలిక్ ఆమ్లం కని పెట్టారు అనీ ఇది రక్తం లోని హిమోగ్లోబిన్ క్షీణత ను అరికట్టటం దోహద పడుతుంది అన్నారు. సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బా రావు మాట్లాడుతూ ఎల్లాప్రగడ సుబ్బారావు తెలుగు వారు కావటం మనకు గర్వకారణం కాగా ఆయనకు దురదృష్టం అన్నారు. తెలుగు వారు ఇనందునే తగిన గుర్తింపునకు ఆయన నోచుకోలేదన్నారు. టి బి, డయేరియా వంటి రుగ్మతలకు చికిత్స విధానం సుబ్బారావు కనిపెట్టినా అయన పేరు ప్రఖ్యాతులు పొందలేదని చెప్పారు. సంప్రదాయ కుటుంబంలో పుట్టినా అభ్యుదయ భావాలతో మూఢ ఆచారాలను వ్యతిరేకించారు. అని వివరించారు. యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రచారాలకు దూరంగా వున్న ఎల్లాప్రగడ సుబ్బారావు ఆదర్శ నీయుడు అని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గరిమెళ్ళ సీత పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 కేసులు నమోదు



నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట్ డివిజన్ చౌరస్తా, యాదిరెడ్డి గార్డెన్ వద్ద మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీసులు గురువారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సౌత్ జోన్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ అదనపు డీసీపీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ లక్ష్మణ్, సిఐ మహమ్మద్ నాయిముద్దీన్ ఆదేశం మేరకు ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందిపై కేసులు నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ చౌక్ ట్రాఫిక్ ఏఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

14న అండర్-16 చెస్ టోర్నమెంట్



నవతెలంగాణ-ధూల్‌పేట్

జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న అండర్-16 చెస్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నామని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ హై ఖాద్రీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఆల్ ఇండియా జవహర్ లాల్ నెహ్రూ ఓపెన్ స్కూల్ చెస్ టోర్నమెంట్ బాల బాలికల కోసం అండర్-16 విభాగంలో ఈ పోటీలు నిర్వ హిస్తున్నా మన్నారు. ఈనెల 12వ తేదీ ఆఖరని ఆయన స్పష్టం చేశారు. నగరంలో జరిగే ఈ పోటీలలో ఆటగాళ్లం దరూ గెలిచినా, ఓడినా అన్ని రౌండ్లు ఆడవచ్చని తెలిపారు. విజేతలకు ప్రశాంస పత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. 2008 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వారు ఈ టోర్నమెంట్‌కు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8500212306 వాట్సాప్ www.apjedu2001.com లో సంప్రదించాలన్నారు.

గోషామహల్ సర్కిల్-14లో కుటుంబ సర్వే షురూ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గోషామహల్ నియోజకవర్గం పరిధిలో ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ-14 సర్కిల్‌లో 94,000 కుటుంబాలు ఉండగా ఆయా కుటుంబాల్లో సర్వే నిర్వహించేందుకు గాను 520 మంది ఎన్యుమరేటర్ల ద్వారా ఈ సర్వే నిర్వ హించనున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు ఇంటింటికీ తిరిగి ఈ సర్వేను చేపట్టనున్నారు. గోషా మహల్ సర్కిల్-14 డిప్యూటీ కమిషనర్ విద్యా ధర్, నోడల్ అధికారి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి ఎన్యుమరేటర్లు స్టిక్కరింగ్ వేసే కార్యక్రమాన్ని చేప ట్టారు. ఇంటింటికి తిరిగి 56 ప్రధాన ప్రశ్నలతో పాటు అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు ప్రజలు సమాధానం ఇవ్వాల్సింటుందని నోడల్ అధికారి శైలజ ప్రజలకు సూచించారు. ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఓ సూపర్‌వైజర్ ఉంటారని వివరించారు. గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సర్వేకు సంబంధించిన వివరాల గురించి వివరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది సర్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'15 శాతం ఫిట్మెంట్‌తో కూడిన పెన్షన్‌ను సవరించాలి'

- ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్, డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మూడవ పిఆర్సి ప్రకారం 15 శాతం ఫిట్మెంట్ తో కూడిన పెన్షన్‌ను సవరించాలని ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్, డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ డిమాండ్ చేసింది. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఫోరం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఆదర్శనగర్‌లోని హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు బిఆర్.వీరస్వామి, సర్కిల్ సెక్రెటరీ రామచంద్రుడు, ఉపాధ్యక్షులు డి.శంకర్, కోశాధికారి కె.నరసింహారావు తదితరులు మాట్లాడుతూ వేతన సవరణను డి-లింకింగ్ చేయడం వల్ల 8 ఏండ్లలో వేలాది మంది బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పెన్షనర్లు, రిటైరీలు పెన్షన్ రివిజన్ చట్టబద్ధమైన హక్కును పొందకుండానే వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఏర్పాటు సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏ.బీ డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, డిపార్టుమెంట్ ఆఫ్ టెలికాం సర్వీసెస్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు, ప్రభుత్వ పెన్షన్లు లభిస్తాయని గతంలో వాజ్ పేయి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లో పదవి విరమణ పొందిన వారికి పెన్షన్ కేంద్ర ప్రభుత్వం ద్వారా కన్సాలిడేట్ ఫండ్ నుండి చెల్లిస్తుందన్నారు. ఉద్యోగుల వేతన సవరణ 3వ తేదీ ప్రకారం వేతన సవరణ తర్వాత మాత్రమే పెన్షన్ రివిజన్ సాధ్యమవుతుందని, నరేంద్రమోడీ ప్రభుత్వం మొదట ఒక వైఖరిని తీసుకుందని, తర్వాత ఆర్థిక స్థోమత కారణంగా పీఆర్సీ అమలు కావడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ అన్యాయానికి వ్యతిరేకంగా 4 లక్షల మంది బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పెన్షనర్ల ఆగ్రహం, వేదనను ప్రతిబింబిస్తూ త్వరలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఇంద్రసేనారెడ్డి సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-అంబర్‌పేట

స్వామి వివేకానంద కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నల్లకుంటలో మాజీ ఎమ్మెల్సీ దివంగత ఎస్. ఇంద్రసేనా రెడ్డికి సంతాప సభ నిర్వహించారు. సభకు హాజరైన స్వామి వివేకానంద కేంద్రం ప్రతినిధి రామలింగేశ్వరరావు అక్కడ ఏర్పాటు చేసిన ఇంద్రసేనా రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద కేంద్రం ప్రతినిధులు రంగాచార్యులు, పతంజలి సత్యనారాయణ, వినయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. హరినాథ్ రెడ్డి, జి. సత్యనారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, సంగీతపు రాజలింగం, గంగాధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, లంబాడ తండాల పరిరక్షణ సమితి (ఎల్టీపీఆర్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కిషన్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

13,35,673 ఇండ్లకు స్టిక్కరింగ్

ముమ్మరంగా కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే





ఫలక్‌నుమా సర్కిల్‌లో సర్వేను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (హౌసింగ్ అండ్ లేక్స్) కే.శివకుమార్ నాయుడు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జీహెచ్ఎంసీలో ముమ్మరంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయతో పాటు కుల సర్వే నవంబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీలో మొదటి దశలో ఎన్యూమరేటర్ బ్లాక్‌లో ప్రతి ఇంటిలో గల కుటుంబాల వివరాలను నమోదు చేస్తూ వాటికి సంబంధించిన ఇంటి నంబర్, కుటుంబ యజమాని పేరుతో కూడిన జాబితా స్టిక్కర్ ఇంటి గోడలపై అతికిస్తున్నారు. గురువారం నాటికి 13,35,673 ఇండ్లను లిస్ట్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ వేశారు. శుక్రవారం స్టిక్కర్ వేసే ప్రక్రియ ముగియనున్నది. రెండో దశలో 9 తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టనున్నారు. క్షేత్ర స్థాయిలో సర్వేలో కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను కంప్యూటరైజ్ చేసి గోప్యంగా ఉంచుతారు. ఈ సర్వే ప్రకారంగా ప్రభుత్వం అమలు చేసే పథకాలలో అర్హులైన వారిని గుర్తించి ఈ నేపథ్యంలో సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షణకు డిప్యూటీ, జోనల్ కమిషనర్లు పరిశీలిస్తారు. వీరితో పాటు 10 మంది నోడల్ అధికారులను నియమించారు.

ఒత్తిడిని జయించి లక్ష్యాన్ని సాధించినవారే మార్గదర్శకులు

- సైకాలజిస్ట్ డాక్టర్. లక్ష్మణ్



నవతెలంగాణ-ధూల్‌పేట్

జీవితంలో రకరకాల ఒత్తిళ్లను జయించి తమ లక్ష్యాన్ని సాధించినవారే తరువాతి తరాలకు మార్గదర్శులవుతారని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్. లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సైన్సెస్ విభాగాలు, కెరీర్ గైడెన్స్ సెల్ ఏర్పాటు చేసిన 'వ్యక్తిత్వ వికాసం-ఒత్తిడి నిర్వహణ' అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన వక్తగా పాల్గొన్నారు. విద్యార్థులు, యువత చాలా చిన్న, చిన్న విషయాలకే ఒత్తిడికి లోనవుతూ ఉత్తమ ఫలితాలు సాధించలేకపోతున్నారన్నారు. సరైన ఆలోచనా విధానం, ఉన్నత లక్ష్య నిర్దేశం, క్రమశిక్షణతో కూడిన జీవితం, నిబద్ధతతో కూడిన పరిశ్రమ అనే నాలుగు అంశాలపైనే ఎవరి విజయమైన ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు జల్సాలకు అలవాటుపడి, క్రమంగా చదువుకు దూరమవుతూ, ఒత్తిడిలోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారని వాపోయారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బాల భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి సదస్సుల ద్వారా చిన్న చిన్న అంశాలకు డిప్రెషన్‌కు గురికాకుండా మనోధైర్యంతో విద్యపైన దృష్టి పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్. నీరజ మాట్లాడుతూ.. సిటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కౌన్సెలింగ్ కోసం మెంటార్ మెంటీ విధానం ఉందన్నారు. డాక్టర్.శంకర్ కుమార్ సమన్వయం చేసిన ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్. కృష్ణవేణి, డాక్టర్.కోటేశ్వరరావు, లతా రాణి, డాక్టర్.తిరుపతి, డాక్టర్.అవినాష్, డాక్టర్. లక్ష్మీనారాయణ, డాక్టర్. భూపాల్, అనిల్, డాక్టర్. మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొని తమకు కలిగిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

'జలమండలి కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా'

- టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జలమండలి కార్మికుల సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాద్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ అనుబంధ జలమండలి కాంగార్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను యూనియన్ నేతలు, కార్మికులు కలిసి జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలు ముఖ్యంగా జలమండలి ఉద్యోగుల ప్రభుత్వ హెల్త్ కార్డ్స్ జారీ, ఖాళీగా ఉన్న 3,000 పోస్టుల భర్తీ, అప్‌గ్రేడ్ ప్రమోషన్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పందించి మాట్లాడుతూ త్వరితగతిన జలమండలి కార్మికుల సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2013 సంవత్సరంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం 650 మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. జలమండలిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని తద్వారా ఐఎన్‌టీయూసీ బలోపేతం చేస్తూ వచ్చే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో జలమండలి కాంగార్ యూనియన్ గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ భూమయ్య, కార్యదర్శి సురేష్ బాబు, ట్రెజరర్ సురేష్, నేతలు ఆర్.సీతయ్య, బిల్డర్ శ్రీనివాస్, జంగారెడ్డి, గణేష్, రఘు, నరేంద్ర, కుమార్, అరుణ్, శ్రీనివాస్, బాలరాజ్, వెంకట సుబ్బయ్య, జగన్మోహన్, ప్రసాద్, సుగుణాకర్ రెడ్డి, సంజీవ, మహమ్మద్ గౌస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'జనగణనలో బీసీ కులగణన చేపట్టాలి'

- పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రయివేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే జడ్జిల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాధికారంలో బీసీలకు వాటా కల్పించకుండా పాలకులు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అగ్రకులాలకు ఒకే రోజులో ఆగమేఘాల మీద 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారని, బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని మూడు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం ఎన్.చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్ లో బీసీలకు రూ.2 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా బీసీల కులగణన లెక్కలు తీయాలని, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డిసెంబర్ నెలలో 'చలో ఢిల్లీ' పేరుతో పార్లమెంట్ ఎదుట భారీ నిరసన ప్రదర్శన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది బీసీలు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు నూకాలమ్మ, కన్వీనర్ వై.నాగేశ్వరరావు, నాయకులు వంప్రసాద్, గురుమూర్తి, చక్రధర్, లక్ష్మణ్ రావు, మద్దిలేటి, శ్రీనివాసులు, ప్రసన్న, శ్రీవాణి, లీల తదితరులు పాల్గొన్నారు.

భారత్ స్కౌట్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత్ స్కౌట్ గైడ్స్ 75 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చీఫ్ కమిషనర్ బుర్ర వెంకటేశం ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎడ్యుకేషన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా బుర్ర వెంకటేశం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ ఆర్గనైజేషన్ కుంటుబడిందని ఇకపై బలోపేతం సర్వసిద్ధమని తెలియజేశారు. ఈ 75 సంవత్సరాల సందర్భంగా డైమండ్ జూబ్లీ 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగుతుందని మూడు రోజులు జరుగు ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, ఎంపీ ఈటల రాజేందర్, వివేకానంద గౌడ్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ముఠా గోపాల్, భవాని శంకర్ తదితరులు హాజరవుతారన్నారు. ఈ ర్యాలీలో దాదాపు 500 మంది పాల్గొం టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రాజగోపాల్, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కమిషనర్ పరమేశ్వర్, అసిస్టెంట్ సెక్రటరీ జ్ఞాన స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఐక్య పోరాటాల నిర్మాణం ద్వారానే ఫాసిజాన్ని ఎదుర్కొంటాం

కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ కన్వీనర్‌లు కామ్రేడ్స్ మంగత్ రాం పాస్లా, మద్దికాయల అశోక్ ఓంకార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజా ఐక్య పోరాటాల నిర్మాణం ద్వారానే ఫాసిజాన్ని ఎదుర్కొంటామని కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ కన్వీనర్‌లు కామ్రేడ్స్ మంగత్ రాం పాస్లా, మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అధ్యక్షతన గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్ జరిగింది. ఈ సెమినార్ కు జాతీయ కన్వీనర్‌లు కామ్రేడ్స్ మంగత్ రాం పాస్లా, మద్ది కాయల అశోక్ ఓంకార్‌లు హాజరై మాట్లాడు తూ దేశంలో మతం అనేది వందలాది సంవత్సరాల నుంచి ఉందని కానీ దేశంలో 1925లో ఆర్ఎస్ఎస్ ఏర్పడ్డ తర్వా త విభజన విధానం హిందుత్వ ఏజెండా ప్రవేశ పెట్టడం ద్వారా రాజకీయ అధికారం కోసం కులం, మతం అంశాలు తెరపైకి తెచ్చి 2014 నుంచి హిందుత్వ రాష్ట్రం ఏర్పాటు పేరుతో హిందుత్వం పైననే దాడి చేస్తున్న తీరు అందరూ గమనించాలని తెలిపారు. సెమినార్ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా ఐక్య ప్రత్యామ్నాయ ప్రజా ఉద్యమం నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్‌లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సీపీఐ యంయల్ కేంద్ర కమిటీ గుర్రం విజయ్ కుమార్, మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కేజి రాంచందర్, రెడ్ స్టార్ జాతీయ కార్యదర్శి పిజె జేమ్స్, ఎం ఎల్ పిఐ రెడ్ ఫ్లాగ్ జాతీయ కార్యదర్శి ఎంఎస్ జయ కుమార్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కే.గోవర్ధన్, ఆర్ఎస్‌పి కేంద్ర కమిటీ సభ్యులు జూపాక జానకి రాములు, ఎస్ యుసీ ఐ(సి) నాయకులు గోవింద రాజులు, ఆర్ఎంపి చైర్మెన్ గంగాదరన్, ఎంసిపిఐ (యు) పొలిట్‌బ్యూరో సభ్యులు కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, ఎంసిపిఐ(యు) తదితరులు ప్రసంగించారు. ఈ సెమినర్ లో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ వనం సుధాకర్, గోనె కుమారస్వామి, వసుకుల మట్టయ్య, కుం భం సుకన్య, ఎన్‌రెడ్డి హంసరెడ్డి, వెంకన్న, పెద్దారపు రమే ష్, వి తుకారం నాయక్, ఎస్.కె నజీర్, రాష్ట్ర కమిటీ సభ్యు లు జిల్లా కమిటీల సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

శిశు కిడ్నాప్‌కు యత్నించిన మహిళ అరెస్ట్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నవ జాత శిశువును అపహరించేందుకు యత్నించిన మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో గురువారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస చారి, ఎస్ఐ నరేష్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. రేయిన్ బజార్, నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన అస్కారి బేగం ఇండ్లలో పనిమనిషిగా చేస్తూ జీవనం సాగిస్తుంది. కాగా తన కూతురు ఫాతిమా బేగం ప్రసవం నిమిత్తం కోఠిలోని సుల్తాన్ బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి కూతురికి సహాయకురాలిగా అస్కారి బేగం వచ్చింది. ఇదిలా ఉండగా అస్కారి బేగంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి తమ మగ బిడ్డను ఇస్తే రూ.50 వేలను ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. దీంతో ఈ నెల 5న రాత్రి 11.30 గంటల సమయంలో ఆస్పత్రిలోని నూతన భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లోని లేబర్ రూమ్ వద్ద రహమతున్నిసా బేగంకు జన్మించిన శిశువును అపహరించడానికి ప్రయత్నించారు. విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, టీజీఎస్‌పీఎఫ్ పోలీసులు శిశువును కిడ్నాప్ బారి నుండి కాపాడారు. కిడ్నాప్ యత్నించిన మహిళ నుండి శిశువును స్వాధీనం చేసుకొని వదిలి పెట్టారు. కాగా ఈ నెల 6న ఉదయం 10.30 గంటల సమయంలో అస్కారి బేగం తిరిగి శిశువును అపహరించడానికి ఆస్పత్రికి రాగా అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డు గుర్తించి ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు, టీజీఎస్‌పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే నిందితురాలిని పట్టుకొని సుల్తాన్ బజార్ పోలీసులకు అప్పగించారు.

బీజేపీ కుల గణనకు వ్యతిరేకం కాదు

- బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన, కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ కులగణనకు కుటుంబ సర్వేకు వ్యతిరేకం కాదని, కానీ మీరు కుటుంబ సర్వే పేరిట సేకరిస్తున్న వివరాలపైనే మాకు అనుమానాలు ఉన్నాయన్నారు. వారు ఈ ప్రక్రియ ఎందుకు చేస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం ఏ మాత్రం అవగాహనతో జవాబు చెప్పడం లేదని రాష్ట్రం లో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తామని మీ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీతో చెప్పించారు. కానీ మీరు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏవైనా అమలుకు ప్రయత్నం చేశారా, మీరు కుల గణన పేరిట రాష్ట్రంలో అవసరం లేని అనేక ప్రశ్నల రూపంలో కుటుంబంలో అవసరముంటే తప్ప ఎవరికి తెలియపరచని అనేక రహస్య విషయాలను కూడా మీరు తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కుల విషయా లు తప్ప వేరే విషయాలు చాలా తెలుసుకుంటున్న ప్రభుత్వం ఏ విధంగా వారికి లాభం చేయాలను కుంటున్నారో వివరంగా తెలియజేయాలన్నారు. ఈ కులగణన, కుటుంబ సర్వే పేరిట ప్రజల్ని తికమక పెట్టి ఎగవేయడానికి మాత్రమే, ప్రజల నుంచి సేకరించిన వివరాల ద్వారా తిరిగి ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూరుస్తారో వివరించాల్సిన అవసరముంది. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే మీరు కూడా రాష్ట్ర ప్రజలని వంచించడానికి చేస్తున్న నాటకం, కులగణన చేసుకుంటూనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుకుంటున్నామన్నారు.

మంచి నీటి లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలి

- గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

మంచి నీటి లోప్రెషర్ సరఫరా సమస్యను పరిష్కరించాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గాంధీనగర్ డివిజన్‌లోని డప్పు ఎల్లయ్య బస్తీలోని ప్రజలు మంచి నీటి లోప్రెషర్ సమస్యతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తీక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ వారి సిబ్బందితో కలిసి కార్పొరేటర్ సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా అనేక బస్తీల్లో మంచి నీటి లోప్రెషర్, కలుషిత నీటి సరఫరా సమస్యలు అధికమయ్యాయని, తమకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయని. జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పటిష్టమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించి, ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని సమూలంగా నిర్మూలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఉమేష్, బాలకృష్ణ, రాజయ్య (వైట్ రాజు) బస్తి వాసులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. అందులోనూ మహిళలకు మరీ ముఖ్యం. కుటుంబ బడ్జెట్‌లు, ఆర్థిక వ్యవహారాలను సమర్ధవంతంగా నిర్వహించడంలో మహిళలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. చాలా మంది మహిళలు తమ ఇళ్లలో బడ్జెట్, ఆర్థిక నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తారు. అయినప్పటికీ ఆర్థిక విషయాల్లో లింగ వివక్ష, వృత్తిపరమైన అంతరాయాలు, సామాజిక కట్టుబాట్లు వంటి కారణాల వల్ల కొన్ని ప్రత్యేక సవాళ్లనూ ఎదుర్కొంటారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవడం వల్ల తమ కుటుంబ ఆర్థిక వ్యవహారాలపై నియంత్రణ సాధించడానికి, భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవడానికి, మరింత ఆర్థిక భద్రతను సాధించడానికి అవసరమైన జ్ఞానం, విశ్వాసాన్ని పొందవచ్చు.

ఆర్థిక అక్షరాస్యతతో ఆత్మవిశ్వాసం



కొన్ని అధ్యయనాల ప్రకారం మగవారి కంటే మహిళలు ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నట్టు నిర్ధారణ అయింది. అంతే కాదు ఇంటి బడ్జెట్‌ను నిర్వహించడంలో మంచి నైపుణ్యం కలిగి ఉన్నారు. అయితే దీర్ఘకాలిక ప్రణాళిక, పదవీ విరమణ విషయాలను మాత్రం మగవారికి వదిలివేస్తారు. దీనికి ప్రధాన కారణం ఆర్థిక పరిజ్ఞానం లేకపోవడమే. మహిళలు ఈ అంశాలపై సరైన శిక్షణతో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరుచుకుంటే తమ ఆర్థిక నిర్వహణను మరింత మెరుగ్గా నిర్వహించడానికి తోడ్పడుతుంది.

ఇంటి బడ్జెట్

ఆర్థిక అక్షరాస్యత మహిళలకు ఆదాయాన్ని విశ్లేషించడం, ఖర్చులను నిర్వహించడం, ఖర్చులకు ప్రాధాన్యం ఇవ్వడం ఎలాగో నేర్పుతుంది. వారి డబ్బు ఏ విధంగా ఖర్చు అవుతుందో అర్థం చేసుకోవడం వల్ల మహిళలు తమ కుటుంబ అవసరాలను తీర్చడానికి, వనరులను కేటాయించుకోవడానికి మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతారు. పొదుపు కోసం కొత్త మార్గాలను అన్వేషించవచ్చు. అత్యవసర పరిస్థితుల కోసం పొదుపు వంటి ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించడానికి, వాటిని చేరుకోవడానికి అవసరమైన వ్యూహాలను రూపొందించడానికి కూడా బడ్జెటింగ్ మహిళలకు సహకరిస్తుంది.

అప్పుల నిర్వహణ

అప్పు అనేది కుటుంబ ఆర్థిక స్థితిపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుంది. కానీ ఆర్థిక పరిజ్ఞానం ఉన్న మహిళలు ఈ స్థితిని సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. వడ్డీ రేట్లు, క్రెడిట్ రేటింగ్‌లు, రుణ-ఆదాయ నిష్పత్తులు వంటి అంశాలపై అవగాహన ఉన్న మహిళలు తెలివైన రుణాలు, తిరిగి చెల్లింపు నిర్ణయాలు తీసుకోవచ్చు. రుణ ఏకీకరణ, తక్కువ వడ్డీ రేట్లను చర్చించడం, అధిక వడ్డీ ఉన్న రుణాల చెల్లింపులకు ప్రాధాన్యం ఇవ్వడం, రుణ తగ్గింపు పద్ధతులను అనుసరించడం వంటి వాటిని పరిశీలించగలుగుతారు. రుణ బాధ్యతల గురించి స్పష్టమైన అవగాహనతో ఆర్థిక ఆపదలను నివారించవచ్చు. ఆర్థిక స్వేచ్ఛను సాధించే దిశగా పని చేయవచ్చు.

భవిష్యత్తు కోసం

పెట్టుబడి అనేది దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలో ముఖ్యమైన భాగం. అయితే చాలా మంది మహిళలు సమాచారం, తమపై తమకు విశ్వాసం లేకపోవడం వల్ల పెట్టుబడులకు దూరంగా ఉంటారు. అయితే ఆర్థిక అక్షరాస్యత మహిళలకు స్టాక్‌లు, బాండ్‌లు, మ్యూచువల్ ఫండ్‌లు లేదా రిటైర్‌మెంట్ ఖాతాలలో పెట్టుబడిని నిర్వహించడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుంది. మహిళలు రిస్క్, డైవర్సిఫికేషన్ వంటి పెట్టుబడి ప్రాథమిక అంశాలపై అవగాహన పెంచుకున్నట్లయితే సంపద సృష్టి, ఆర్థిక భద్రతకు సంబంధించిన విషయాల్లో మరింత మెరుగ్గా నిర్ణయాలు తీసుకోవచ్చు. పెట్టుబడి తమ పొదుపులను విస్తరించుకోవడానికి, గతంలో సాధించలేని ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి అవసరమైన సహకారం అందిస్తుంది.

చివరగా...

ఆర్థిక అక్షరాస్యత అనేది మహిళలకు తమ ఇంటి బడ్జెట్‌లను నియంత్రించడానికి, డబ్బును విజయవంతంగా నిర్వహించడానికి, బడ్జెట్‌ను శక్తివంతం చేయడానికి ఒక బలమైన సాధనం. బడ్జెట్, రుణ నిర్వహణ, పెట్టుబడి, జీవిత మార్పు ప్రణాళిక వంటి అంశాలను అవగాహన చేసుకోవడం ద్వారా వారి ఆర్థిక లక్ష్యాలను చేరుకోవచ్చు.

విద్య, మద్దతు, వనరులు అందిస్తే అన్ని వయసుల, అన్ని నేపథ్యాల మహిళలు తమ కుటుంబాలను నమ్మకంగా, ధైర్యంగా నడపగలుగుతారు. ప్రస్తుతం ప్రభుత్వాలతో పాటు కార్పొరేట్ రంగాలు కూడా సామాజిక అభివృద్ధిలో భాగంగా మహిళల ఆర్థిక శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అందుకు అనుగుణంగా కొన్ని పథకాలను తీసుకొస్తున్నాయి. వాటిని ఉపయోగించుకొని కూడా మహిళలు తమ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవచ్చు. ■

మార్పు కోసం ప్రణాళిక

ఉద్యోగ మార్పులు, వివాహం, విడాకులు, మాతృత్వంతో సహా అనేక ఊహించని మలుపులతో మహిళల జీవితం నిండి ఉంటుంది. ఆర్థిక అక్షరాస్యత ఈ మార్పులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు, అవసరమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేందుకు మహిళలకు వీలు కల్పిస్తుంది. అందుకు అనుగుణంగా వారి కుటుంబ బడ్జెట్‌లు, ఆర్థిక లక్ష్యాలను సర్దుబాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. విడాకుల తర్వాత కుటుంబ నిర్వహణ, పిల్లల కోసం ప్రణాళికలు రూపొందించడం వంటి విషయాల్లో ఎలాంటి భయం లేకుండా నిర్ణయాలు తీసుకోగలుగుతారు.



పుట్ట గొడుగుల గురించి...

పుట్ట గొడుగులు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదన్న విషయం తెలిసిందే. ఇందులో అనేక పోషకాలు ఉండడంతో అనేక రోగాలను దూరం చేస్తాయనే పేరుంది. మార్కెట్‌లో షిటేక్, బటన్ మష్రూమ్, పోర్టోబెల్లో, రీషి వంటి రకాల పుట్టగొడుగులు దొరుకుతున్నాయి. ఈ విభిన్నమైన రకాల పుట్ట గొడుగుల్లో విభిన్నమైన ప్రయోజనాలున్నాయి. అయితే ఈ పుట్ట గొడుగులు తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది

పుట్టగొడుగుల్లో యాంటీ యాక్సిడెంట్లు, బీటా-గ్లూకాన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. దీని కారణంగా ఏదైనా వ్యాధిని తట్టుకొని నిలబడే విధంగా రోగ నిరోధక శక్తి పని చేస్తుంది. ఇందులో లభించే సెలీనియం అనే శక్తివంతమైన యాంటీ యాక్సిడెంట్.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తుంది. అలాగే శరీరంలోని మంటను నివారించడంలో సహాయపడుతుంది.

బరువును తగ్గిస్తుంది..



బరువు తగ్గేందుకు ఫైబర్ అనేది ప్రధాన మూలకంగా పని చేస్తుంది. అలాగే తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకుంటే సులువుగా బరువు తగ్గొచ్చు. అయితే ఈ పుట్టగొడుగుల్లో అధిక మొత్తంలో ఫైబర్, చాలా తక్కువ క్యాలరీలు ఉంటాయి. దీని కారణంగా జీర్ణక్రియ సక్రమంగా జరగడంతో పాటు ఆకలిని చాలా సేపు నియంత్రించుకోవచ్చు. క్రమంగా బరువు తగ్గేందుకు కూడా ఇది సహాయపడుతుంది. అలాగే పుట్టగొడుగుల్లో ప్రోటీన్ కంటెంట్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది కండరాల బలానికి, వాటి పెరుగుదలకు ఉపయోగపడతాయి.

క్యాన్సర్ నివారణకు..

పుట్టగొడుగుల్లో యాంటీ యాక్సిడెంట్లతో పాటు పాలీశాకరైడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. దీని ద్వారా మనం క్యాన్సన్‌ను జయించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అలాగే షిటేక్, రీషి వంటి పుట్టగొడుల్లో క్యాన్సర్‌ను అడ్డుకునే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ మేరకు పలు పరిశోధనల్లో తేలింది కూడా. రొమ్ము, ప్రోస్టేట్, పెద్దప్రేగు క్యాన్సర్ ఉన్నవారు ఈ పుట్టగొడుగులను తినడం ద్వారా మంచి ఫలితాలను పొందొచ్చు.

వీటిని రోజు వారీగా డైట్‌లో చేర్చుకోవడం వల్ల.. పైన పేర్కొనబడిన ప్రయోజనాలతో పాటు ఇంకా ఎన్నో ప్రయోజనాలు దక్కనున్నాయి. వాటిలో ముఖ్యమైనవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు మెదడును చురుగ్గా ఉంచుకోవచ్చు. అలాగే కండరాల బలహీనతను నివారించుకోవచ్చు. అయితే పుట్టగొడుగుల ఎంపిక అనేది చాలా ముఖ్యమైన విషయం. మంచి ప్రయోజనాలు ఉన్న పుట్టగొడుగులు ఎంచుకుంటేనే మంచి ఫలితాలను పొందగలం. ■



ఉగ్రవాదంపై పోరుకు త్వరలో విధివిధానాలు

(మొదటిపేజీ తరువాయి)

ఫైనాన్సింగ్, క్రిప్టో వంటి కొత్త సవాళ్లను ఎదుర్కోవటానికి, పోలీసు స్టేషన్ల నుంచి డీజీపీ కార్యాలయం వరకు సమన్వయ విధానాన్ని అనుసరించాలన్నారు. టెర్రర్-ఫైనాన్సింగ్‌ను ఆపడానికి 25 పాయింట్ల సమగ్ర ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. జిహాదీ ఉగ్రవాదం నుంచి ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు, నక్సల్స్, నకిలీ కరెన్సీ, మాదకద్రవ్యాల వరకు అనేక చర్యలు వంటివి ఇందులో భాగమని వెల్లడించారు. అవసరమైనప్పుడు సంకోచం లేకుండా యూఏపీఏ ఉపయోగించాలని, దర్యాప్తులో ఎన్ఐఏ సహాయం తీసుకోవాలని సూచించారు. ఉగ్రవాదానికి సరిహద్దులు లేవని, కానీ రాష్ట్ర దర్యాప్తు సంస్థలకు వాటి స్వంత సరిహద్దులు ఉన్నాయని తెలిపారు. కాబట్టి అన్ని రాష్ట్రాలు ఎన్ఐఏ ఉపయోగాన్ని నొక్కి చెప్పడంతో పాటు, ఉగ్రవాదంపై పోరాడే సంస్థలతో సమన్వయాన్ని పెంచుకోవాలని సూచించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తోందని, అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటి వరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి విషయంలో మోడీ ప్రభుత్వం జీరో టాలరెన్స్ నినాదంతో ముందుకెళ్తోందని, ప్రస్తుతం ప్రపంచమంతా ఈ విధానాన్నే అనుసరిస్తోందన్నారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, అయితే ఉగ్రవాదులు ఎలా దాడి చేసినా దాన్ని మనం ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. అందుకు యువ అధికారులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం అవసరమని నొక్కిచెప్పారు. భవిష్యత్తులో వారి శిక్షణలోనూ దీన్ని భాగం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ (ఐబీ) తపన్ కుమార్ దేకా, డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ పంకజ్ సింగ్, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ డేట్ సహా పలువురు పాల్గొన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సీనియర్ పోలీసు అధికారులు, ఉగ్రవాద వ్యతిరేక సమస్యలతో వ్యవహరించే కేంద్ర ఏజెన్సీలు, విభాగాల అధికారులు, లా, ఫోరెన్సిక్స్, సాంకేతికత మొదలైన సంబంధిత రంగాలకు చెందిన నిపుణులు హాజరయ్యారు.

అలా అంగీకరించం..

(మొదటిపేజీ తరువాయి)

మేరకు రూలింగ్ ఇచ్చింది. ప్రస్తుతమున్న నిబంధనలు అనుమతించినా లేదా ఆ నిబంధనలకు విరుద్ధంగా లేని ప్రకటనలు అనుమతిస్తే తప్ప అభ్యర్థుల ఎంపిక జాబితాలో, రిక్రూట్‌మెంట్ క్రమం ప్రారంభించినపుడు పేర్కొన్న అర్హతా ప్రామాణికాలు ఏవైతే వున్నాయో వాటిని మధ్యలో అస్సలు మార్చలేమని బెంచ్ తరపున తీర్పును రాసిన జస్టిస్ మనోజ్ మిశ్రా స్పష్టం చేశారు. ఈమేరకు ఏకగ్రీవంగా 44 పేజీల తీర్పును వెలువరించింది. కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ సర్వీసుల్లో నియామకాలకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు అన్నీ కూడా ప్రాథమిక హక్కులైన సమానత్వం, వివక్ష రహిత నిబంధనలకు కట్టుబడి వుండాల్సిందేనని బెంచ్ స్పష్టం చేసింది. ఒకవేళ అర్హతా ప్రామాణికాలు మార్చాల్సి వస్తే, ఆ మార్పు రాజ్యాంగంలోని 14(సమానత్వపు హక్కు), 16 అధికరణ(ప్రభుత్వ ఉపాధిలో సమాన అవకాశాలు, వివక్షా రహిత) ల అవసరాలను తీర్చేలా వుండాలని కోర్టు స్పష్టం చేసింది. ఏకపక్షంగా వ్యవహరించడం లేదనే షరతును కూడా నెరవేర్చాల్సి వుంటుందని పేర్కొంది. ఇక్కడ నిబంధనలు అనేవి రెండు కేటగిరీలుగా వుంటాయి. ఉపాధినికోరే అభ్యర్థుల అర్హతకు సంబంధించిన ప్రామాణికాలు లేదా తప్పనిసరిగా వుండాల్సిన అర్హతలు ఒక కేటగిరీ కిందకు రాగా, అర్హులైన అభ్యర్థుల్లో ఎంపికకు అనుసరించే పద్ధతి, తీరు రెండో కేటగిరీ కిందకు వస్తాయి.

జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో డిష్యుం డిష్యుం

(మొదటిపేజీ తరువాయి)



దూసుకొచ్చారు. దీంతో వారిని బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. స్పీకర్ అబ్దుల్ రహీం రాథెర్ ఆదేశాల మేరకు మార్షల్స్ ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలను బయటకు ఎత్తికెళ్లారు. ఈ చర్యను ప్రతిపక్ష సభ్యులు ప్రతిఘటించడంతో ఘర్షణ చోటుచేసుకుంది.

ఉదయం సభ సమావేశం కాగానే బీజేపీ సభ్యులు ప్రత్యేక హోదా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ గందరగోళం సృష్టించారు. తీర్మానంపై బీజేపీ ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత సునీల్ శర్మ మాట్లాడుతుండగా అవామీ ఇత్తెహాద్ పార్టీ నాయకుడు లంగటే షేక్ కుర్షీద్ వెల్‌లో ప్రవేశించి ఆర్టికల్ 370, ఆర్టికల్ 35-ఏను పునరుద్ధరించాలని డిమాండ్ చేసే బ్యానర్‌ను ప్రదర్శించారు. దీనికి ప్రతిగా బీజేపీ సభ్యులు కూడా వెల్‌లోకి దూసుకొచ్చి ఆ బ్యానర్‌ను లాగేసుకొని ముక్కలు ముక్కలు చేశారు. గందరగోళం మధ్య స్పీకర్ సభను పదిహేను నిమిషాల పాటు వాయిదా వేశారు. అయినా బీజేపీ సభ్యులు నిరసన కొనసాగించారు.

సభ తిరిగి సమావేశమైన తర్వాత కూడా బీజేపీ సభ్యులు అరుపులు, కేకలు కొనసాగించారు. సభ్యులు తమ స్థానాలలో కూర్చోవాలని స్పీకర్ పదేపదే కోరినప్పటికీ వారు పట్టించుకోలేదు. ఈ దశలో స్పీకర్ జోక్యం చేసుకుంటూ 'మీరు ప్రతిపక్ష నాయకుడు. మీరు చెప్పేది మేము వింటాం' అని చెప్పారు. అయినా నిరసన కొనసాగడంతో 'మీరు నిబంధనలకు అతీతులేమీ కారు. నిబంధనలు పరిశీలించండి. కొందరు సభ్యుల చర్యను నేను నిశితంగా పరిశీలిస్తున్నాను. నేను చేయకూడదని అనుకున్న పనిని నాతో చేయించే పరిస్థితిని కల్పించవద్దు' అని ఆయన సున్నితంగా హెచ్చరించారు. అయితే ప్రతిపక్ష నేత శర్మ మాత్రం తన పట్టు వీడలేదు. 'ప్రత్యేక హోదాపై నేషనల్ కాన్ఫరెన్స్ డ్రామాకు తెర పడాలని నేను కోరుకుంటున్నాను' అని చెప్పారు. దీనిపై అధికార పక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలు కొనసాగించారు. గందరగోళం కొనసాగడంతో దాదాపు సభ్యులందరూ లేచి నిలబడ్డారు. ఈ దశలో బీజేపీ సభ్యులను బయటికి పంపాలని స్పీకర్ మార్షల్స్‌ను ఆదేశించారు. 'వారు అందుకు అర్హులు. బయటకు గెంటేయండి' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి చెందిన ఏకైక మహిళా ఎమ్మెల్యేను బయటికి పంపేందుకు మహిళా మార్షల్స్‌ను రప్పించారు.

ఎన్ఈపీని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేదలకు విద్యను దూరం చేసే జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020)ని రాష్ట్రంలో అమలు జరపకుండా ప్రభుత్వం తిరస్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరింది. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు, వాటి వ్యాపారాన్ని నియంత్రించాలని సూచించింది. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళితో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి నేతృత్వంలో భేటీ అయ్యారు. మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో విద్యారంగంలోని క్షేత్రస్థాయి సమస్యలను, అభిప్రాయాలను వివరించారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని కోరారు. తరగతికొక టీచర్, గది ఉండాలనీ, పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల రీ లొకేషన్ జరగాలని సూచించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆకర్షణీయమైన పాఠశాలలు, పటిష్టమైన పర్యవేక్షణ, సమర్థవంతమైన బోధన ఉండాలని విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో శాస్త్రీయ పద్ధతిలో టైం టేబుల్‌ను నిర్ణయించాలనీ, ఏకరూప పాలన ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకోవాలనీ, మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని పేర్కొన్నారు. గిరిజన పాఠశాలలకు పోస్టులను, కేజీబీవీ టీచర్లకు కనీస వేతనాలు ఇవ్వాలనీ, మెస్ చార్జీలను గురుకులాలతో సమానంగా పెంచాలని కోరారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలనీ, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం స్నాక్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈవో పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రంగా విద్యావ్యవస్థ అభివృద్ధి కావాలని చెప్పారు. పెద్ద పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచేందుకు, పాఠశాలల అభివృద్ధికి గ్రేడింగ్ ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. కీలక భాగస్వాములైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి సిఫారసులను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖరరెడ్డి, డి సత్యానంద్, పి మాణిక్ రెడ్డి, జె యాకయ్య, నాయకులు గోపాల్ నాయక్, వెంకటప్ప, మదన్‌రెడ్డి, వందన, నవీన్‌రెడ్డి, యాదయ్య, నాగయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫలితమేదైనా ఆమోదించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగించాల్సిందేనని మద్దతుదారులను ఉత్సాహపరిచారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అనంతరం కొద్ది గంటల వ్యవధిలో ఆమె మొదటిసారిగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "ఈ క్షణం నా హృదయమంతా దేశం పట్ల ప్రేమతో, ధృఢ నిశ్చయంతో నిండిపోయింది." అని వ్యాఖ్యానించారు. 11నిముషాల పాటు సాగిన ప్రసంగంలో ఆమె కొన్నిసార్లు భావోద్వేగానికి గురయ్యారు. చాలాసార్లు గొంతు వణికింది. అధ్యక్షునిగా ఎన్నికైన ట్రంప్‌తో మాట్లాడి, అభినందనలు తెలియచేశానని చెప్పారు. శాంతియుతంగా అధికార బదిలీ జరుగుతుందని, ఆయనకు, ఆయన బృందానికి సహకరిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతే మనం ఫలితాన్ని స్వీకరించాల్సిందేనని, ఇది ప్రజాస్వామ్య మౌలిక సూత్రమని వ్యాఖ్యానించారు. 2020 ఎన్నికల్లో ఆనాడు ట్రంప్‌తన ఓటమిని అంగీకరించకుండా చేసిన రచ్చను ఈ సందర్భంగా హారిస్ పరోక్షంగా ప్రస్తావించినట్లు ఈ వ్యాఖ్యలతో అర్థమవుతోంది. అదే సమయంలో మనం అధ్యక్షుడికి లేదా ఒక పార్టీకి విశ్వసనీయంగా వుండడం కాదు, దేశ రాజ్యాంగం పట్ల విశ్వసనీయంగా వుండాలని ఆమె పేర్కొన్నారు.

మన అంతరాత్మకు, ఆ దేవుడికి విశ్వసపాత్రులుగా వుండాలన్నారు. ఈ ఎన్నికల ఫలితాన్ని అంగీకరించినా, ఈ ప్రచారానికి ఆజ్యం పోసిన పోరాటాన్ని మాత్రం అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితం పట్ల భావోద్వేగానికి గురై విలపిస్తున్న యువతను ఆమె ఓదార్చారు. మనందరం చేతులు కలపాల్సిన సమయం ఇప్పుడు ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.

ట్రంప్‌కు బ్రిటిష్ ప్రధాని ఫోన్ కాల్

ట్రంప్ విజయం సాధించిన వెంటనే బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ ట్రంప్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. రక్షణ, ప్రాంతీయ భద్రతలతో సహా పలు అంశాలపై ఇరువురూ మాట్లాడుకున్నారు. ఇరు దేశాల మధ్య గల ప్రత్యేక బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కలిసి కృషి చేసేందుకు ఇరువురు నేతలు అంగీకరించారు. ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించడానికి నిబద్ధత ప్రకటించారు. మధ్య ప్రాచ్యంలో పరిస్థితులను ప్రస్తావిస్తూ, ప్రాంతీయ భద్రతకు గల ప్రాధాన్యతను స్టార్మర్ నొక్కి చెప్పారని డౌనింగ్ స్ట్రీట్ ప్రతినిధి తెలిపారు.

సివిల్స్‌కు మనవాళ్లే ఎక్కువ మంది ఎంపికవ్వాలి

అప్పుడే రాష్ట్రానికి ప్రయోజనం

రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

యూపీఎస్సీ మెయిన్స్‌కు ఎంపికైన వారికి రూ.లక్ష ప్రోత్సాహకం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అశోక్‌నగర్‌లో సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ రావుస్ అకాడమీ ప్రారంభోత్సవం

నవతెలంగాణ - ముషీరాబాద్

సివిల్స్‌కు మన వారే ఎక్కువ మంది ఎంపికైతే రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికల ముందు ప్రకటించినట్టుగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని అశోక్‌నగర్‌లో రావుస్ అకాడమీ సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని తరహాలో ఉద్యోగాల భర్తీకి ప్రతి ఏటా వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేస్తున్నామని చెప్పారు. ఏ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తామో ముందే తెలియజేస్తున్నామని, ఆ పనిలో భాగంగా ఇప్పటికే గ్రూప్ -1 పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, గ్రూప్-2 పరీక్షలు నిర్వహించబోతున్నామని వెల్లడించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇతర ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ఉద్యోగాల భర్తీ నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. మేధస్సు ఉన్నప్పటికీ నిరుపేదలు, మధ్య తరగతి వారు ఆర్థిక ఇబ్బందులతో యూపీఎస్సీ పరీక్షలను సాధించడంలో ఇబ్బందులు పడుతున్నారని, అది గుర్తించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి మెయిన్స్‌కు ఎంపికైన వారికి ఇంధన శాఖ పక్షాన ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ప్రోత్సాహకంగా అందించినట్టు తెలిపారు. మెయిన్స్ సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి కూడా లక్ష రూపాయలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి మెటీరియల్, ప్రత్యేక శిక్షణ వంటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు. సివిల్ సర్వీస్‌కు ఎంపికై పాలనలో మనవాళ్లు ఎక్కువ మంది ఉంటే సంక్షేమ పథకాలు, బడ్జెట్ రూపకల్పన, ఇతర అంశాల ద్వారా మన రాష్ట్రానికి ఎక్కువ లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుందన్నారు. యూపీ క్యాడర్‌లో పని చేస్తున్నప్పటికీ ప్రాంతీయ అభిమానంతో తెలుగు వారైన మోహన్‌రావు, అరుణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో యూపీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఏ అంశాలపై దృష్టి పెట్టి, ఎలా చదవాలో తెలుసుకుంటే ఎక్కువమంది సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువ అకాడమీలు అందుబాటులో ఉండటంతో ఆ రాష్ట్రాల నుంచి సివిల్ సర్వీసెస్‌కు ఎక్కువమంది ఎంపికవుతున్నారని తెలిపారు. మన రాష్ట్రానికి మేలు జరగాలంటే పెద్ద సంఖ్యలో సివిల్స్ కోచింగ్ అకాడమీలు రావాల్సిన అవసరం ఉందన్నారు.


మల్లారెడ్డి కాలేజీలో ఈడీ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

(ఈడీ) అధికారులు విచారణ జరిపారు. ఈ విచారణలో ఆరుగురికి పైగా ఈడీ అధికారులు పాల్గొన్నారు. మల్లారెడ్డి పీజీ కాలేజీలో పీజీకి సంబంధించిన సీట్లను కాలేజీ యాజమాన్యం నిర్ణీత ఫీజు కంటే భారీ మొత్తంలో రేట్లను పెంచి అమ్ముకున్నట్టు ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఇందుకోసం, నిర్ణీత కాలంలో ప్రకటించాల్సిన పీజీ సీట్లలో చాలా వరకు నిలుపుదల చేసి గడువు అనంతరం ఆ సీట్లను బ్లాక్‌లో అమ్ముకున్నారనే ఆరోపణలపై ఈడీ అధికారులు నిశితంగా దృష్టి సారించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యానికి చెందినవారితో పాటు సీట్ల ఎంపికకు సంబంధించిన అధికారులను ఈడీ అధికారులు ఈ సందర్భంగా విచారించినట్టు సమాచారం. అంతేగాక, పీజీ కాలేజీకి సంబంధించిన రికార్డులను, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లను కూడా స్వాధీనం చేసుకొని విచారణ జరుపుతున్నట్టు తెలిసింది.

నవచిత్రం

అంతకు మించి..


కమల్‌హాసన్

'నాయకుడు' వంటి ఆల్ టైమ్ క్లాసిక్ హిట్ తర్వాత కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'థగ్ లైఫ్'. 37 సంవత్సరాల తర్వాత వీరి కలయికలో వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.
ఆ అంచనాలకు మరింత ఎగ్జైట్‌మెంట్‌ని యాడ్ చేస్తూ మేకర్స్ ఈ సినిమాలో శింబు నటిస్తున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉంటే, కమల్ హాసన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ టీజర్‌ను విడుదల చేశారు. అది సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. ఇది విజువల్ ఫీస్ట్‌గా ఉంది. బ్రెత్ టేకింగ్ విజువల్స్, యాక్షన్ షాట్‌లు గ్రేట్ ఎపిక్ యాక్షన్ అడ్వెంచర్‌ని చూపించబోతున్నాయి. టీజర్‌తో పాటు సినిమా రిలీజ్ డేట్‌ని మేకర్స్ అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది. త్రిష కృష్ణన్, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లేఖీ, అభిరామి, నాజర్, జోజు జార్జ్ లాంటి ప్రముఖ స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.
ఈ విజువల్ వండర్‌కి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. మద్రాస్ టాకీస్, రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్‌పై కమల్ హాసన్, మణిరత్నం, ఆర్. మహేంద్రన్, శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ ఈ సినిమాని సమర్పిస్తోంది.

ఘనంగా 'ఆదిపర్వం' ప్రీ రిలీజ్ వేడుక

రావుల వెంకటేశ్వరరావు సమర్పణలో అన్విక్రా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం 'ఆదిపర్వం'. మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధాన పాత్రధారులు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషించారు. సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించిన ఈ సినిమా నేడు (శుక్రవారం) రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.
డైరెక్టర్ సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, 'మహాభారతంలో 18 పర్వాలు. మా సినిమా మొదలై 18 నెలలు అవుతోంది. నేడు (శుక్రవారం) తెలుగు, కన్నడలో రిలీజ్ చేస్తున్నాం. మరో వారం రోజుల తర్వాత తమిళం, మలయాళంలో విడుదల చేస్తాం. చిన్న చిత్రంగా మొదలై పెద్ద మూవీగా మారింది. ఈ చిత్రంలో గ్రాఫిక్స్, యాక్షన్ ఆకట్టుకుంటాయి. మంచు లక్ష్మికి మంచి పేరు తెచ్చే చిత్రమవుతుంది. అలాగే హనుమంతు క్యారెక్టర్‌లో ఆదిత్య ఓం నటన హైలెట్‌గా నిలుస్తుంది' అని తెలిపారు.
'ఈ సినిమాలో హనుమంతు అనే కీ రోల్ చేశాను. ఇలాంటి మంచి క్యారెక్టర్ ఇచ్చిన దర్శకుడు సంజీవ్‌కి థ్యాంక్స్' అని హీరో ఆదిత్య ఓం చెప్పారు.


సంజీవ్ మేగోటి, ఆద్విత ఓం, శివ కంఠమనేని

అనుష్క నట విశ్వరూపం


అనుష్క

అనుష్క, క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'ఘాటి'. యువి క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా గురువారం మేకర్స్ అనుష్క విశ్వరూపాన్ని పరిచయం చేసేలా ఓ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు.
ఆదివాసీ ప్రజలు తమ వస్తువులన్నింటినీ తీసుకుని కొండపైకి నడుస్తుండటతో గ్లింప్స్ మొదలవుతుంది, కార్లలో కొంతమంది వ్యక్తులు ఘాట్ రోడ్లపైకి వస్తారు. తన శరీరం అంతటా ట్రైబల్ టాటూస్‌తో, సిటీ బస్సు వైపు కొడవలితో నడుచుకుంటూ వచ్చిన అనుష్క ఎంట్రీ అదిరిపోయింది. అనుష్క బస్సులోకి ఎంటరై ఓ తలని నరికి అద్దంలో తనను తాను చూసుకోవడం టెర్రిఫిక్‌గా ఉంది. రక్తం చిందే ఆ తలని పట్టుకొని నడుస్తూ, ఆపై పొగ తాగుతున్నట్లు కనిపించిన విజువల్స్ అదిరిపోయాయి. గ్లింప్స్ లోని ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఇంటెన్స్‌ని యాడ్ చేసింది. ఈ సినిమా ప్రస్తుతం ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

ఛాలెంజింగ్‌గా అనిపించింది


జీవీ ప్రకాష్‌కుమార్

'నేను సంగీతం అందించిన 'అమరన్, లక్కీ భాస్కర్' సినిమాలు ఈ దీపావళికి విడుదలై, మంచి విజయాన్ని అందుకోవడం సంతోషంగా ఉంది. 'మట్కా' కూడా పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని పూర్తి నమ్మకం ఉంది' అని సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్‌కుమార్ అన్నారు.
వరుణ్ తేజ్, కరుణ కుమార్ కలయికలో వహిస్తున్న చిత్రం 'మట్కా'. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లు. ఈ సినిమా ఈనెల 14న ప్రేక్షకులు ముందుకు రానుంది.
ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, 'డైరెక్టర్ కరుణ కుమార్‌కి అద్భుతమైన స్క్రిప్ట్ నాలెడ్జ్ ఉంది. ఆయనకి ఉన్న డార్క్ ఫిలిం మేకింగ్ స్టయిల్ బ్రిలియంట్. ఇది పీరియాడికల్ స్టోరీ. మ్యూజిక్ కూడా ఆ బ్యాక్‌డ్రాప్‌లోనే ఉండాలి. ఆడియన్స్‌ని ఆ టైమ్స్‌లోకి తీసుకెళ్లాలి. ఈ విషయంలో మాకు చాలా రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి. మోడరన్ సింథ్స్ వాడడం కుదరదు. పీరియాడిక్ టోన్‌ని క్రియేట్ చేయడానికి ఆ తరహా మ్యూజిక్‌ని సృష్టించాలి. అది నాకు బిగ్ ఛాలెంజ్ అనిపించింది. ఇదొక గ్యాంగ్‌స్టర్ ఫిలిం. వైలెన్స్, యాక్షన్, హై ఎమోషన్ ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే 'గాడ్ ఫాదర్' తరహా సినిమా. 'మట్కా' సినిమా చూశాను. అద్భుతమైన డైరెక్షన్, స్టోరీ, పెర్ఫార్మెన్స్‌లు ప్రేక్షకుల్ని కట్టిపడేస్తాయి. వరుణ్ తేజ్ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ ఏడాది వందో సినిమా చేస్తున్నాను. అయినప్పటికీ నేనొక స్టూడెంట్‌గానే ఫీలవుతున్నాను. మ్యూజిక్ అనేది ఒక సముద్రం లాంటిది. ఎప్పుడు నేర్చుకుంటూనే ఉండాలి. ప్రతి సినిమా మనకి ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్పుతుంది. నా 100 సినిమాల జర్నీ చాలా గ్రేట్ జర్నీ. సుధా కొంగరతో నా వందో సినిమా చేస్తున్నాను' అని అన్నారు.

తొలిసారి హైదరాబాద్‌లో..


ప్రతీక్ కుహాద్

'కోల్డ్-మెస్' ఆల్బమ్‌తో యావత్ సంగీత ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన సంగీత దర్శకుడు, గాయకుడు, గీత రచయిత ప్రతీక్ కుహాద్. ఇండిపెండెంట్ కంపోజర్‌గా ఆయన రూపొందించిన పలు ఆల్బమ్స్ విశేష శ్రోతకాదరణ పొందాయి. అలాగే 'బార్ బార్ దేఖో', 'కర్వాన్', 'లస్ట్‌స్టోరీస్', 'మిస్‌మ్యాచ్డ్', 'ధమాకా' వంటి తదితర బాలీవుడ్ చిత్రాలకు ఆయన సమకూర్చిన సంగీతానికి మంచి ప్రశంసలు లభించాయి. గత కొన్ని రోజులుగా ఆయన సిల్హౌట్స్ టూర్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా 38 నగరాల్లో లైవ్ కన్సర్ట్‌లు ఇచ్చారు.
నేటి (శుక్రవారం) సాయంత్రం హైదరాబాద్‌లోని హైటెక్స్ సెంటర్‌లో లైవ్ కన్సర్ట్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ పర్యటనలో భాగంగా తొలిసారి హైదరాబాద్‌లో కచేరీ నిర్వహించడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. ఈ కచేరీకి నా మనసులో అగ్రస్థానం ఇస్తాను. ఈ కచేరీ చేయటానికి నేనెంతో ఎగ్జైటింగ్‌గా ఉన్నాను' అని తెలిపారు.



ఆటలు

స్వదేశంలో ఊహకందని 0-3 టెస్టు సిరీస్ వైట్‌వాష్ ఓటమి చవిచూసిన టీమ్ ఇండియా.. సఫారీ గడ్డపై ధనాధన్ సమరానికి సిద్ధమైంది. ఐపీఎల్ 2025 ఆటగాళ్ల వేలం సమీపిస్తుండగా ఇరు జట్ల ఆటగాళ్లు వేలంపై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. పొట్టి ఫార్మాట్‌లో తిరుగులేని విజయాలు సాధిస్తూ ఊపుమీదున్న టీమ్ ఇండియాకు దక్షిణాఫ్రికా కఠిన సవాల్ విసిరేందుకు రంగం సిద్ధం చేసింది. భారత్, దక్షిణాఫ్రికా తొలి టీ20 పోరు నేడు. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత భారత్, దక్షిణాఫ్రికా తొలిసారి ముఖాముఖి ఢీకొట్టనున్నాయి.

ఇక ధనాధన్

- ఐపీఎల్ వేలంపై ఆటగాళ్ల గురి
- భారత్, దక్షిణాఫ్రికా తొలి టీ20 నేడు

రాత్రి 8.30 నుంచి స్పోర్ట్స్18లో..





నవతెలంగాణ-డర్బన్

మరో రెండు వారాల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆటగాళ్ల మెగా వేలం ఉండగా.. ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించేందుకు దక్షిణాఫ్రికా క్రికెటర్లు సిద్ధమవుతున్నారు. భారత్, దక్షిణాఫ్రికా నాలుగు మ్యాచుల టీ20 సిరీస్ నేడు డర్బన్‌లో తొలి టీ20తో ఆరంభం కానుంది. భారత జట్టులోని 15 మందితో 11 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకున్నాయి. దక్షిణాఫ్రికా నుంచి అత్యధిక మంది ఆటగాళ్లు వేలంలోకి రానున్నారు. దీంతో నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌కు ఇతర ప్రాధాన్యతలు లేకపోయినా.. ఐపీఎల్ వేలంతో మైదానం వేడెక్కనుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక రిటెన్షన్ ధర దక్కించుకున్న హెన్రిచ్ క్లాసెన్‌ను టీమ్ ఇండియా ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి. భారత్, దక్షిణాఫ్రికా తొలి టీ20 రాత్రి 8.30 గంటలకు ఆరంభం కానుంది. స్పోర్ట్స్18, జియో సినిమాలో మ్యాచ్‌ను చూడవచ్చు.

కుర్రాళ్లకు సవాల్

ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ స్థానం కోసం ఇద్దరు బ్యాటర్లు పోటీపడుతున్నారు. తొలి ప్రాధాన్య ఓపెనర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ టెస్టు జట్టుతో ఉన్నారు. అభిషేక్ శర్మ సంజు శాంసన్‌లు మరోసారి ఓపెనర్లుగా రానున్నారు. ఐపీఎల్ 2024లో పవర్‌హిట్టింగ్‌కు సరికొత్త నిర్వచనం రచించిన అభిషేక్ శర్మ ఆ స్థాయి జోరు అంతర్జాతీయ వేదిక కనబరచలేదు. రెండో టీ20లోనే సెంచరీ సాధించినా.. ఆ తర్వాతి ఇన్నింగ్స్‌ల్లో చెప్పుకోదగిన పరుగులు చేయలేదు. సంజు శాంసన్ సైతం ఈ ఏడాది 8 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా మూడు సార్లు డకౌట్‌గా నిష్క్రమించాడు. బంగ్లాదేశ్‌పై హైదరాబాద్‌లో కండ్లుచెదిరే సెంచరీ సాధించిన సంజు శాంసన్ అదే జోరు కొనసాగించేందుకు చూస్తున్నాడు. ఐపీఎల్‌లో నిలకడగా రాణించే సంజు.. జాతీయ జట్టు తరఫున ఆ స్థాయిలో రాణించటం లేదు. జైస్వాల్, గిల్ వచ్చినా.. జట్టు ప్రణాళికల్లో నిలవాలంటే దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో సంజుతో పాటు అభిషేక్ స్థాయికి తగ్గ ప్రదర్శనలు చేయాల్సి ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకూ సింగ్‌తో పాటు హార్దిక్ పాండ్య మంచి ఫామ్‌లో ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో బెర్త్ కోసం రమణ్‌దీప్ సింగ్ ఎదురుచూస్తున్నాడు. యువ వికెట్ కీపర్ జితేశ్ శర్మ సైతం తుది జట్టులో అవకాశం ఆశిస్తున్నాడు. అర్షదీప్ సింగ్ బౌలింగ్ బృందాన్ని నడిపించనున్నాడు. అవేశ్ ఖాన్, యశ్ దయాల్, విజయ్‌కుమార్ వైశాక్‌లు పేస్ విభాగంలో ఉన్నారు. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నారు.

ఉత్సాహంగా సఫారీలు

సొంతగడ్డపై దక్షిణాఫ్రికా ఫేవరేట్‌గా కనిపిస్తుంది. టీ20 ఫార్మాట్‌లో భీకర గణాంకాలు కలిగిన ఆటగాళ్లు సఫారీ బృందంలో ఉన్నారు. కెప్టెన్ ఎడెన్ మార్‌క్రామ్ సహా డెవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, రీజా హెండ్రిక్స్ మంచి ఫామ్‌లో ఉన్నారు. స్పిన్, పేస్‌ను సమర్థవంతంగా బాదగల విధ్వంసకారుడు హెన్రిచ్ క్లాసెన్ సఫారీలకు ఎక్స్ ఫ్యాక్టర్. టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత ఇరు జట్లు పొట్టి ఫార్మాట్‌లో తలపడనుంటం ఇదే తొలిసారి. దీంతో సహజంగానే సఫారీలు ప్రతీకార విజయం కోసం ఎదురుచూస్తున్నారు. కగిసో రబాడ అందుబాటులో లేకపోయినా.. మార్కో జాన్సెన్ పేస్ బృందానికి నాయకత్వ వహిస్తున్నాడు. పీటర్, క్రూగర్, గెరాల్డ్ కోయేట్జీలు పేస్ బాధ్యతలు తీసుకోనున్నారు. కేశవ్ మహరాజ్ స్పిన్ మాయ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు.

పిచ్, వాతావరణం

కింగ్స్‌మీడ్ డర్బన్ పిచ్ సంప్రదాయ పేస్ పిచ్. ఇక్కడి పిచ్‌పై తేమ సీమర్లకు అదనపు సీమ్, పేస్ అందిస్తుంది. టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్లకు సైతం మేలు చేసే విధంగా పిచ్ రూపకల్పన చేస్తారు. డర్బన్‌లో తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 153 పరుగులు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునేందుకు మొగ్గు చూపవచ్చు. ఇక్కడ 18 టీ20లు జరుగగా.. 8 మ్యాచుల్లో ఛేదించిన జట్టు, 8 మ్యాచుల్లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజయాలు సాధించాయి. ఈ స్టేడియంలో అత్యధిక స్కోరు 226, అత్యల్ప స్కోరు 73. శుక్రవారం మ్యాచ్‌కు వర్షం ప్రమాదం పొంచి ఉంది. నేడు 40 శాతం వర్షం కురిసేందుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, జితేశ్ శర్మ, రింకూ సింగ్, రమణ్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్, యశ్ దయాల్.

దక్షిణాఫ్రికా : రీజా హెండ్రిక్స్, రియాన్ రికెల్టన్, ఎడెన్ మార్‌క్రామ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్, మార్కో జాన్సెన్, సిమెలేన్, పీటర్, బార్ట్‌మాన్, కేశవ్ మహరాజ్.

రాణించిన జురెల్

భారత్-ఏ 161 ఆలౌట్



మెల్‌బోర్న్ : వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (80, 186 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీతో రాణించాడు. ఆసీస్-ఏ పేసర్ మైకల్ నెసర్ దెబ్బకు టాప్ ఆర్డర్ కుప్పకూలింది. 11/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న జట్టును ధ్రువ్ జురెల్ ఆదుకున్నాడు. దేవ్‌దత్ పడిక్కల్ (26), నితీశ్ కుమార్ రెడ్డి (16), ప్రసిద్ కృష్ణ (14) మాత్రమే రెండెంకల స్కోరు అందుకున్నారు. అభిమన్యు ఈశ్వరన్ (1), కెఎల్ రాహుల్ (4), సాయి సుదర్శన్ (0), రుతురాజ్ గైక్వాడ్ (4) విఫలమయ్యారు. ఆస్ట్రేలియా-ఏతో రెండో అనధికారిక టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 57.1 ఓవర్లలో 161 పరుగులకు కుప్పకూలింది. ఆసీస్-ఏ బౌలర్లు మైకల్ నెసర్ (4/27), వెబ్‌స్టర్ (3/19) విజృంభించారు. ఆసీస్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 53/2తో ఆడుతోంది. కామెరూన్ (3), శామ్ (1) అజేయంగా ఆడుతున్నారు. తొలి రోజు ఆట ముగిసిన సమయానికి ఆసీస్-ఏ మరో 108 పరుగుల వెనుకంజలో నిలిచింది.

రాహుల్ శతకం

హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ 410/10



జైపూర్ : యువ వికెట్ కీపర్ రాహుల్ రాడేశ్ (100, 268 బంతుల్లో 7 ఫోర్లు) సెంచరీతో చెలరేగాడు. కెప్టెన్ రాహుల్ సింగ్ (66, 100 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), చామ మిలింద్ (48, 77 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. దీంతో రాజస్థాన్‌తో రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 144 ఓవర్లలో 410 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్ అజయ్ సింగ్ (5/139) ఐదు వికెట్లు తీసుకున్నాడు. రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 117/1తో పోరాడుతోంది. ఓపెనర్ అభిజిత్ (44 నాటౌట్), మహిపాల్ లామ్రోర్ (58 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. రెండో రోజు ఆట ముగిసేసరికి రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 293 పరుగుల భారీ వెనుకంజలో కొనసాగుతుంది.

ఫీల్డింగ్ సెటప్ నచ్చలేదని..

మైదానం వీడిన విండీస్ బౌలర్ జోసెఫ్



బ్రిడ్జ్‌టౌన్ : ఇంగ్లాండ్, వెస్టిండీస్ మూడో వన్డేలో విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. కెప్టెన్ ఫీల్డింగ్ మొహరింపులు నచ్చలేదని అసహనంతో బౌలర్ మైదానం వీడాడు. గల్లీ క్రికెట్‌లో తరహా దృశ్యాలు బ్రిడ్జ్‌టౌన్‌లో కనిపించాయి. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో నాల్గో ఓవర్లో అల్జారీ జోసెఫ్ బౌలింగ్ చేశాడు. నాల్గో బంతికి జోర్డాన్ వికెట్ పడగొట్టాడు. కానీ తాను సూచించిన మేరకు కాకుండా కెప్టెన్ షాయ్ హోప్ భిన్నమైన ఫీల్డింగ్ మొహరింపులు చేశాడు. దీనిపై జోసెఫ్ ఓవర్ అసాంతం అసహనంతో కనిపించాడు. ఓవర్ అనంతరం సమాచారం లేకుండా డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లిపోయాడు. దీంతో ఐదో ఓవర్లో వెస్టిండీస్ పది మంది ఆటగాళ్లతోనే ఫీల్డింగ్ చేసింది. కోచ్ డారెన్ సామీ చొరవతో మైదానంలోకి వచ్చిన జోసెఫ్ 10 ఓవర్లలో 2 వికెట్లకు 45 పరుగులు ఇచ్చాడు. జోసెఫ్ ప్రవర్తనపై కోచ్ సామీ మండిపడ్డాడు. ఈ ప్రవర్తన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ప్రెస్‌మీట్‌లో వ్యాఖ్యానించాడు. తొలుత ఇంగ్లాండ్ 263/8 పరుగులు చేయగా.. వెస్టిండీస్ మరో 42 బంతులు ఉండగానే 267/2తో లక్ష్యాన్ని ఛేదించి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. 2-1తో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది.

మెరిసిన దబంగ్ ఢిల్లీ

33-30తో బెంగాల్‌పై గెలుపు



నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో దబంగ్ ఢిల్లీ పుంజుకుంది. ఏడు మ్యాచుల్లో ఐదు పరాజయాలు చవిచూసిన దబంగ్ ఢిల్లీ.. గురువారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్‌పై 3 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ప్రథమార్థంలో 19-13తో భారీ ఆధిక్యంలో సాధించిన దబంగ్ ఢిల్లీ.. ఆఖరు వరకు ఆధిక్యం నిలుపుకుంది. 33-30తో బెంగాల్ వారియర్స్‌పై మెరుపు విజయం నమోదు చేసింది. స్టార్ రెయిడర్ ఆషు మాలిక్ (10) సూపర్‌టెన్ షోతో మెరువగా.. వినయ్ (8), ఆశీష్ (6) మెప్పించారు. బెంగాల్ వారియర్స్ తరఫున నితిన్ కుమార్ (15) పోరాడినా ఫలితం దక్కలేదు. బెంగాల్ వారియర్స్‌కు సీజన్లో ఇది రెండో పరాజయం. బెంగాల్ ఆరు మ్యాచుల్లో రెండు నెగ్గి, రెండు మ్యాచులను టై చేసుకుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సహకార ఎన్నికలకు కేంద్రం అడ్డు

- ఆర్నెళ్లలో అసాధ్యం
- ఉమ్మడి రాష్ట్రంలోనే ఎలక్షన్లు
- పుష్కర కాలమవుతున్నా దాటవేతే
- టీడీపీ, వైసీపీ దొందూ.. దొందే
- మొత్తానికే ఎసరు పెట్టిన బిజెపి
- కో-ఆపరేటివ్ స్ఫూర్తికి విఘాతం



అమరావతి : రాష్ట్రంలో సహకార ఎన్నికల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం అడ్డుగా నిలిచింది. రాజ్యాంగానికి, సమాఖ్య స్ఫూర్తికి గండి కొడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న సహకార వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చెలాయించేందుకు మోడీ ప్రభుత్వం తన చెంత సహకార మంత్రిత్వశాఖను సృష్టించింది. కో-ఆపరేటివ్స్ బలోపేతానికంటూ రానున్న ఐదేళ్లలో వ్యవసాయ పరపతి, పాల, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు, ఉన్నవాటి మూతకు రాష్ట్రాలకు లక్ష్యాలు నిర్దేశించింది. దాంతో రాష్ట్రంలో సహకార ఎన్నికల నిర్వహణ అనుమానంగానే కనిపిస్తోంది. టిడిపి కూటమి సర్కారు ఆరు మాసాల్లో సహకార ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ వేదికపై ప్రకటిం చారు. టీడీపీ-జనసేన- బీజేపీ మధ్య 60, 30, 10 నిష్పత్తిలో పదవుల పంపిణీకి పరస్పర అంగీకారం కుదిరింది. దాంతో సహకార ఎన్నికల కోసం, పదవుల కోసం ఆశావహులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కంప్యూటరీకరణ అని, మల్టీపర్పస్ కో-ఆపరేటివ్స్ అని, కామన్ సర్వీస్ సెంటర్లుగా, బిజినెస్ సెంటర్లుగా సంఘాలను మార్పు చేయాలని ఆదేశించడంతో సహకార ఎన్నికలు ప్రశ్నార్థకమయ్యాయి.

పన్నెండేళ్లు...

ఎపిలో సహకార ఎన్నికలు నిర్వహించి పదకొండేళ్లు దాటింది. చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2013 జనవరిలో జరిగాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు లేవు. రాష్ట్ర విభజన తర్వాత 2018 జనవరితో సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసింది. అప్పటి టీడీపీ సర్కారు ఆ నాటికి ఉనికిలో ఉన్న పాలక బోర్డుల పదవీ కాలాన్ని ఆర్నెల్ల చొప్పున రెండు సార్లు పొడిగించింది. వైసీపీ సర్కారు వచ్చాక ఎన్నికలు నిర్వహించకుండా ముగ్గురు చొప్పున అనధికారిక వ్యక్తులతో కమిటీలు వేసి, వారిలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించింది. ఆ విధంగా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు సహకార ఎన్నికలను దాట వేశాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్-పాక్స్) ఎన్నికలతో డిసిసిబిలు, ఆప్కాబ్‌తో సంబంధం ఉంటుంది. డిసిఎంఎస్‌లు, మార్క్‌ఫెడ్ పాలక వర్గాలు ఏర్పడా ల్సింది కూడా పాక్స్‌లతోనే. ఎంసిలలోనూ వాటి పాత్ర ఉంటుంది. రైతుల అజమాయిషీలో నడిచే ఇంత ముఖ్యమైన సొసైటీలకు క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ఎన్నికలు నిర్వహించకుండా సహకార వ్యవస్థ నిర్వీర్యానికి ప్రభుత్వాలే కారణమయ్యాయి.

సాకులతో సరి

పాక్స్ ప్రక్షాళన పూర్తయ్యాకే ఎన్నికలు పెడతామని వైసీపీ ప్రభుత్వం చెప్పింది. పాక్స్‌లో యాభై శాతం ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించి ంది. ప్రొఫెషనల్స్‌కు ఓటు హక్కు, పదవులూ ఇచ్చేందుకు నిబంధనలు మార్చింది. ఆర్‌బికెలను పాక్స్‌లో కలిపింది. సిబ్బందికి వేతన పాలసీ అంది. వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల విభజన సహకార ఎన్నికలకు ప్రతిబంధకంగా మారింది. డిసిసిబిలు, డిసిఎంఎస్‌ల పరిధులు మారాయి. కొత్త జిల్లాలకు డిసిసిబిల అంశం ఆర్‌బిఐ వద్ద పెండింగ్‌లో ఉంది. కాగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయా న్ని సాధించిన టీడీపీ కూటమి సర్కారు, ఈ వేడిలోనే కో-ఆపరేటివ్ ఎలక్షన్లు నిర్వహించాలని తొలుత భావించింది. తమ మూడు పార్టీల నేతల, కార్యకర్తల మధ్య పదవుల పంపిణీకి సహకార ఎన్నికలు బాగా ఉపయోగపడతాయని యోచించింది. ఆరు మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తామంది.తాజాగా కేంద్ర సర్కారు రాష్ట్రాలకు కో-ఆపరేటివ్స్ పై మార్గదర్శకాలివ్వడంతో ఎన్నికల అంశం అనుమానం లో పడింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో 2,046 పాక్స్ ఉన్నాయి. వాటిలో సుమారు 46 లక్షల మంది ఓటర్లున్నారు. కేంద్రం పాక్స్‌ను కామన్ సర్వీస్ సెంటర్లుగా మార్చాలని నిర్దేశించగా అందుకు గత నెల 25న కూటమి సర్కారు జిఓ ఇచ్చింది. రెండు దశల్లో పాక్స్ ప్రక్షాళన చేస్తారు. నష్టాల్లో ఉన్న వాటిని, సర్వీసులు నిలిపేసిన వాటిని, ఆర్థికంగా నిర్వహించ డానికి అవకాశం లేని వాటిని రద్దు చేస్తారు. కొత్తవి ఏర్పాటు చేస్తారు. తీసివేతలు, కూడికల తర్వాత అంతిమంగా 2,150 ఉండాలని టార్గెట్‌లు విధించారు. ఈ తతంగం పూర్తయితేనే ఎన్నికలు జరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.


అసెంబ్లీకి వెళ్లడం లేదు

- వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- బయట నుండే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తాం
- కృష్ణా, గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

అమరావతి : అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం లేదని, అసెంబ్లీలో ప్రశ్నించే అవకాశం లేనప్పుడు బయట నుండే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలంటే మాట్లాడేందుకు కొంత సమయం కావాలని, ప్రతిపక్ష హోదా ఉంటేనే అటువంటి అవకాశం ఉంటుందని, లేనప్పుడు అక్కడకు వెళ్లి ఉపయోగం లేదని అన్నారు. అందువల్లే అసెంబ్లీ జరిగినంత కాలం తమ పార్టీ కార్యాలయం నుండే మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో 91 మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయని, ఏడుగురు మహిళలు చనిపోయారని తెలిపారు. ఈ ఘటనలన్నిటిలోనూ టిడిపి కార్యకర్తలే ముద్దాయిలని చెప్పారు. అయినా పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ సరిగ్గా అమలు చేయలేదని, వాటిని ప్రశ్నించిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై ఇష్టారాజ్యంగా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. బెయిలబుల్ కేసుల్లోనూ రెండు నుండి మూడు రోజులు స్టేషన్లలో పెట్టి కొడుతున్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. వైసిపి కార్యకర్తల పట్ల చట్ట విరుద్ధంగా వ్యవహరించే పోలీసు అధికారులను వదిలిపెట్టబోమని, అవసరమైతే ప్రైవేటు కేసులు వేస్తామని తెలిపారు. రిటైరైనా, వేరే రాష్ట్రంలో ఉన్నా వారిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. జమిలి ఎన్నికలు జరిగినా, లేదా మరో నాలుగేళ్ల తరువాత ఎన్నికలు జరిగినా వైసిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరిపైనా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లలకు తల్లికి వందనం నిధులు వేయలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయలేదని, మహిళలకు, రైతులకు ఇస్తామన్న సాయం ఇప్పటి వరకూ ఇవ్వలేదని అన్నారు. అవినీతి, మద్యం, ఇసుక, వరద సాయంలో అక్రమాలపై ప్రశ్నించిన వారందరిపై ఎఫ్ఐఆర్ కడుతున్నారని పేర్కొన్నారు. వారి పోస్టు వల్ల ముఖ్యమంత్రి అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని, అందువల్లే కేసు నమోదు చేశామని ఎఫ్ఐఆర్‌లోనూ పేర్కొన్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. కృష్ణా జిల్లాలో ఒకే ఊరిలో వంద మందికి నోటీసులు ఇచ్చారని, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వ్యక్తి ఇంట్లో లేకపోతే బంధువులను తీసుకెళ్లి స్టేషన్లలో కూర్చోబెడుతున్నారని వివరించారు. తన భార్య కడప ఎస్‌పికి ఫోన్ చేసినట్లు ప్రచారం చేసి అతన్ని బదిలీ చేశారని, అదంతా అసత్యమని పేర్కొన్నారు.

తోపుడుబండి సాధిక్ కన్నుమూత





హైదరాబాద్ : సాహిత్యలోకానికి చిరపరిచితుడు, సీనియర్ జర్నలిస్టు తోపుడుబండి సాధిక్ అలీ గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో గుండెపోటుతో మరణించారు. ఉన్నత విద్యాభ్యాసం చేసిన సాధిక్ సుదీర్ఘకాలం జర్నలిస్టుగా పనిచేశారు. తోపుడుబండిలో పుస్తకాలను అమ్మడంతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. పుస్తక జ్ఞానాన్ని తోపుడు బండిపై ప్రతి ఒక్కరికి అందించారు. ఆ విధంగా తోపుడుబండి సాధిక్ అలీగా పేరు తెచ్చుకున్నారు. అందరితోనూ కలివిడిగా, సాహిత్యజీవిగా సంచరిస్తూ ఎంతో ఉత్సాహాన్ని నింపేవారు. వేలాది మంది పేద పిల్లల చదువులకు భరోసా కల్పించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. సాధిక్ అలీ మరణం పట్ల పలువురు సాహితీ వేత్తలు నివాళులర్పించారు. తెలంగాణ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్, తెలంగాణ సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన, కె.ఆనందాచారి సంతాపాన్ని ప్రకటించారు.

బిజినెస్

అనిల్ అంబానీ కంపెనీపై నిషేధం



- రిలయన్స్ పవర్ నకిలీ గ్యారంటీలు
- ఎస్ఈసీఐ కఠిన చర్యలు

న్యూఢిల్లీ : అనిల్ అంబానీ మరో తప్పుడు వ్యవహారం బయటపడింది. రిలయన్స్ పవర్ తప్పుడు నకిలీ బ్యాంక్ గ్యారంటీల వ్యవహారంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఈసీఐ) తీవ్ర చర్యలు తీసుకుంది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా ఎస్ఈసీఐ మూడేండ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్టు తేలడమే ఇందుకు కారణం. దీంతో భవిష్యత్తులో మూడేళ్ల పాటు ఈ కంపెనీ ఎస్ఈసీఐ నిర్వహించే ఎలాంటి బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టింది. జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం ఎస్ఈసీఐ బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ ను బెస్ పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్టు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఈసీఐ వెల్లడించింది. దీంతో ఆ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివేసి, వెంటనే సంస్థపై చర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ కంపెనీలో నిధుల మళ్లింపు ఆరోపణలతో ఇటీవలే అనిల్ అంబానీపై సెబీ ఐదేండ్ల పాటు నిషేధం విధించింది. తాజా ఎస్ఈసీఐ చర్య అంబానీని మరింత చిక్కుల్లో పడేసినట్లయ్యింది.

రూ.80వేల దిగువన బంగారం



న్యూఢిల్లీ : ఇటీవల అమాంతం పెరిగి నింగినంటిన బంగారం ధర కొంత తగ్గి కొనుగోలుదారులకు స్వల్ప ఉపశమనం కలిగించింది. ఎట్టకేలకు రూ.80వేల దిగువకు తగ్గింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు దేశీయంగా డిమాండ్ పడిపోవడంతో ధరలు దిగివచ్చాయి. గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1790 తగ్గి రూ.78,710గా పలికింది. 22 క్యారెట్లపై రూ.1650 తగ్గి రూ.72,150గా నమోదయ్యింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడిపై 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు దిగివచ్చింది. అక్టోబర్ 30న ఏకంగా 2801 డాలర్ల గరిష్ట ధర పలికింది. దేశీయంగా దీపావళి పండుగ సమయంలో గతేడాదితో పోల్చితే 15 శాతం మేర అమ్మకాలు తగ్గడంతో డిమాండ్ దెబ్బతింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపొందడంతో డాలర్‌కు డిమాండ్ పెరగడం కూడా పసిడి ధర తగ్గుదలకు కారణమయ్యింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,560గా, 22 క్యారెట్ల ధర రూ.72,000గా పలికింది. కిలో వెండిపై రూ.3,000 తగ్గి రూ.1,02,000గా నమోదయ్యింది.

అదోపాతాలానికి రూపాయి

మార్కెట్లూ డీలా

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అదో పాతాలానికి పడిపోయింది. చరిత్రలో ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా 84.37 కనిష్టాన్ని చవి చూసింది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి



మారకం విలువ ఆరు పైసలు పతనమై 84.37 స్థాయికి దిగజారింది. అమెరికా డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. చమురు ధరలు పెరగడమూ, యుఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూశాయి. వారాంతంలో ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.26 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో గరిష్ఠ స్థాయి 84.26 కనిష్ట స్థాయిని తాకింది. ఇంతక్రితం సెషన్‌లోనూ రూపాయి విలువ 22 పైసలు కోల్పోయి.. 84.31 వద్ద ముగిసింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది.

రూ.2 లక్షల కోట్లు పెరిగిన ఎలన్‌మస్క్ సంపద

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అధ్యక్షుడిగా గెలువడంతో ఎలన్‌మస్క్ కంపెనీ షేర్లు దూసుకుపోయాయి. ట్రంప్ గెలుపునకు దగ్గరుండి ప్రచారం చేసిన ఎలన్ మస్క్ పెద్ద మొత్తంలో విరాళాలను కూడా అందించారు. అధ్యక్ష ఫలితాలతో మస్క సంపద ఒక్క పూటలోనే 26.5 బిలియన్ డాలర్లు (రూ.2 లక్షల కోట్లు) మేర పెరిగిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తెలిపింది. ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానంలో ఎలన్ మస్క్ మొత్తం సంపద 290 బిలియన్ డాలర్లకు చేరిందని వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడిగా తాను ఎన్నికయితే ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటు కల్పిస్తానని లేదా సలహాదారుడిగా అయినా నియమించుకోనున్నట్లు ట్రంప్ ఎన్నికల ప్రచారంలో తెలిపారు.

లిక్విడేషన్‌కు జెట్ ఎయిర్‌వేస్

ఆస్తులు అమ్మి రుణదాతలకు చెల్లింపులు : సుప్రీంకోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ : ఒకప్పుడు వెలుగు వెలిగిన జెట్ ఎయిర్‌వేస్ చరిత్ర ముగిసిపోయింది. లిక్విడేషన్‌కు ఆదేశాలు జారీ చేస్తూ సుప్రీంకోర్టు బెంచ్ గురువారం తీర్పునిచ్చింది. ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని కార్యాకలాపాలను నిలిపివేసిన జెట్ ఎయిర్‌వేస్‌ను దివాళా చట్టం కింద జలాన్ కల్రాక్ కన్సార్టియం స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. రుణదాతలు అమలు చేసిన వేలం ప్రక్రియలో బిడ్ గెలుచుకున్న జలాన్ కల్రాక్ కన్సార్టియం రుణ బకాయిలు చెల్లించడంలో విఫలమైంది. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగంలోని 142 అధికరణం ప్రకారం తనకు కల్పించిన అసాధారణ అధికారాలను ఉపయోగించుకున్న సుప్రీంకోర్టు సదరు జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులు విక్రయించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ సారథ్యంలోని త్రిసభ్య బెంచ్ తీర్పునిచ్చింది. ఆస్తులు విక్రయించి రుణ దాతల బకాయిలు, ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించాలని ఆదేశించింది.

ఒప్పో నుంచి ఫైండ్ ఎక్స్8 సిరీస్ విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ ఒప్పో కొత్తగా ఫైండ్ ఎక్స్8 సిరీస్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. డ్యూయల్ పెరిస్కోప్ కెమెరా సిస్టమ్‌తో దీన్ని ఆవిష్కరించినట్లు తెలిపింది. సోనీ ఎల్‌వైటి-600 50ఎంపి టెలిఫోటో కెమెరా, జెన్ఎఐ ఫీచర్లలో దీన్ని ఆవిష్కరించింది. 30 సెకన్లలోనే 100 ఫోటోలు తీయగలదని ఆ కంపెనీ వెల్లడించింది. కాగా.. దీని ధరను ప్రకటించలేదు.

ఎజిఐ గ్రీన్‌ప్యాక్‌కు రూ.72 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఎజిఐ గ్రీన్‌ప్యాక్ నికర లాభాలు 28.39 శాతం పెరిగి రూ.72.08 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.56.14 కోట్ల లాభాలు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో రూ.614 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. గడిచిన క్యూ2లో 2.55 శాతం తగ్గి రూ.599 కోట్లుగా నమోదయ్యాయి.

మార్కెట్లపై ఆలస్యంగా ట్రంప్ దెబ్బ..!

సెన్సెక్స్ 836 పాయింట్ల పతనం

ముంబయి : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపు భారత స్టాక్ మార్కెట్లలో భయాలను నింపాయి. ట్రంప్ వల్ల లాభాలు ఉండొచ్చని తొలుత భావించిన ఇన్వెస్టర్లు బుధవారం భారీగా కొనుగోళ్లకు మొగ్గు చూపగా.. గురువారం పరిస్థితి తారుమారైంది. ట్రంప్ అధ్యక్షుడు అయితే భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించవచ్చని.. దీంతో జరిగే నష్టాలను మదుపర్లు ఆలస్యంగా గ్రహించారు. ఈ నేపథ్యంలోనే గురువారం భారీగా అమ్మకాలు చోటు చేసుకున్నాయి. నిఫ్టీ -50లో ఏకంగా 46 స్టాక్స్ కూడా నష్టాలను చవి చూశాయి. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల ప్రకటన వెలుపడనున్న నేపథ్యంలోనూ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు.

ఈ నేపథ్యంలో బిఎస్ఇ సెన్సెక్స్ 836 పాయింట్లు లేదా 1.04 శాతం పతనమై 79,541కి పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 285 పాయింట్ల నష్టంతో 24,199 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. భారత ఎగుమతులపై ట్రంప్ అధిక సుంకాలు విధించే అవకాశాలు ఉన్నాయనే సాంకేతాలు మదుపర్లను నిరుత్సాహానికి గురి చేశాయి.

హైదరాబాద్‌కు పార్టీ క్రూయిజర్స్ విస్తరణ

హైదరాబాద్ : ప్రముఖ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఒకటైన పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్ తన కార్యకలాపాలను హైదరాబాద్‌కు విస్తరించినట్లు ప్రకటించింది. నగరంలో వివాహాల నిర్వహణ, ఇతర సెలబ్రేషన్స్‌కు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకునే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. నగరంలో సంపన్న ఖాతాదారులకు కొదవలేదని.. వారి వ్యక్తిత్వాలకు అనుగుణంగా సంప్రదాయతలను పాటిస్తూ, సమకాలిన ప్రభావాలను ప్రతిబింబించు విధంగా వేడుకలను నిర్వహించనున్నామని ఆ సంస్థ వ్యవస్థాపకులు జుజర్ లక్నోవాలా, రచనా లక్నోవాలా తెలిపారు.

మాటర్ ఎఇఆర్ఎ డెలివరీస్ ప్రారంభం

అహ్మదాబాద్ : విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ మాటర్ దేశంలోనే తొలి గేర్డ్ విద్యుత్ మోటార్ బైక్ ఎఇఆర్ఎ డెలివరీలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఇవి బైక్ ఒక్క ఛార్జింగ్‌తో 170 కిలోమీటర్లు ప్రయాణించగలదని వెల్లడించింది. 5.4 క్షణాల్లోనే 0 నుంచి 60 కిలోమీటర్ల మేర వేగాన్ని పుంజుకోనుందని తెలిపింది. కిలోమీటర్‌కు కేవలం 25 పైసల ఖర్చుతో అతి తక్కువ నిర్వహణ వ్యయం కలిగి ఉందని ఆ సంస్థ పేర్కొంది.

ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ లాభాల్లో 45 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ 2024 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో 45 శాతం వృద్ధితో రూ.11.2 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7.2 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో 58 శాతం వృద్ధితో రూ.674 కోట్ల రెవెన్యూ సాధించింది.

సత్ప్రవర్తన కలిగిన మహిళలు చరిత్ర సృష్టించడం చాలా అరుదు!

ఈ పదబంధాన్ని వాస్తవానికి చరిత్రకారిణి లారెల్ థాచర్ ఉల్రిచ్ ప్యూరిటన్ అంత్యక్రియల విధానాల గురించి రాసిన సందర్భంగా వాడింది. కానీ అది త్వరగా దాని అసలు సందర్భం నుంచి వేరయి, చే గువేరా టీ-షర్ట్‌లతో పాటు షాప్ రాక్‌లపై అడపాదడపా వైరల్‌గా తిరుగుతుంది. ఇది అమెరికాలో స్త్రీవాద ఉద్యమంలో స్పష్టమైన పిలుపుగా కూడా మారింది. అమెరికన్ పదజాలంలో తేలికగా ఉండేలా 'అరుదుగా' స్థానంలో 'అరుదైన' అని మార్చబడింది. హిల్లరీ క్లింటన్, అలెగ్జాండ్రా ఒకాసియో కోర్టెజ్ నుంచి ఇటీవల కమలా హారిస్ ప్రజలను ఉత్తేజ పరిచేందుకు ఉద్దేశించిన వస్తువులపై తమను తాము కనుగొన్నారు.



పాపం కమల తన టీ-షర్ట్ ప్రచార వాగ్దానాన్ని ఆచరణలోకి తీసుకురావటంలో విఫలమైంది. చెడు ప్రవర్తనకు సంబంధించిన మెమోను ఆమె మిస్ అయింది. ఎన్నికలకు ఒక రోజు ముందు బాగా పోటీవున్న రాష్ట్రంలో చేసిన ప్రసంగంలో బరాక్ ఒబామా చెడు ప్రవర్తన గురించి మాట్లాడాడు. అమెరికన్లకు "మంచితనం, ఇరుగుపొరుగు, భాగస్వామ్య విలువలు, సమగ్రత" భావనలు స్వాభావికంగా కలిగి ఉన్నారని, అదే వారిని ఐక్యం చేస్తుందని అతను ప్రేక్షకులకు గుర్తు చేశాడు. కమల ఇదే విధానానికి అనుగుణంగా తన ప్రచారాన్ని సాగించింది.

మొత్తం ప్రచార సీజన్‌లో విన్న ఎవరికైనా ఎటువైపున ఉన్నావారు మంచివారు, దయగల వ్యక్తులు అని గుర్తుచేస్తారు. ఒక చెడ్డ వ్యక్తి మాత్రమే ఉన్నాడు, వారందరినీ అణగదొక్కిన ఆ దుర్మార్గపు నాయకుడు.

హారిస్‌కి చేసిన అపహాస్యం వెలుపల, హారిస్ ప్రసంగాలు కాలిబ్రేటెడ్ ఖచ్చితత్వం ఆకర్షణీయమైన ఆకర్షణను కలిగి ఉన్నాయి.

ఇది చివరి జార్జ్ డబ్ల్యు బుష్ యుగంలోని అమెరికా కాదు. దీనిలో ఒక పార్టీ సూచనలను దుమ్ముగా మార్చడానికి ఒక దుష్ట నాయకుడు మాత్రమే సరిపోతాడు. 2020లో ట్రంప్ ఓడిపోయినప్పుడు కూడా కోవిడ్ కారణంగా బోరింగ్ నాయకుడు అందించే స్థిరత్వం కోసం స్వతంత్రులు మారారు. 2020లో బైడెన్‌కు ఓటు అనేది భ్రష్టమౌతున్న దేశానికి అస్తిత్వ భయాందోళనల క్షణంలో వచ్చింది. భవిష్యత్తు ఏమిటో ఎవరికీ స్పష్టంగా తెలియని స్థితిలో అధ్యక్షుడు చాలా మంది మిత్రులను కోల్పోయాడు. కానీ అప్పుడు కూడా, అతని విశ్వాసకులు చలించలేదు.

ఆధునిక పాపులిస్టులకు ట్రంప్ చాలా ముఖ్యమైన పాఠాలను అందిస్తున్నాడు. దాడి దృష్టి ఎప్పుడూ ఎదుటి నాయకుడిపై ఉండకూడదని, కానీ ఆ వైపు ఉన్నదానిపైనే అతను మనకు గుర్తు చేస్తాడు. నాయకుడు ఎగతాళి చేసే వస్తువు మాత్రమే (వంకర హిల్లరీ, స్లీపీ జో, కుమ్మలా) కానీ అసహ్యించుకునే నిజమైన వస్తువు మరొక వైపున్న పునాదిని మాత్రమే. ట్రంప్ విలన్లు ఎల్లప్పుడూ 'వారు' - రాడికల్ లెఫ్ట్, సోషలిస్టులు, జబ్బుపడిన ప్రజలు, లోపల నుంచి శత్రువులు, చాలా ప్రమాదకరమైన వ్యక్తులు. ట్రంప్ అర్థం చేసుకున్నది డెమోక్రాట్‌లు ఇప్పటికీ అర్థం చేసుకోలేదు. మీరు ఒకే సూపర్‌మార్కెట్‌లో బ్రోకలీ, బుల్లెట్‌లను కొనుగోలు చేయగల దేశంలో, మీ పిల్లల పాఠశాల వెలుపల కోపంగా ఉన్న వ్యక్తి గురించి ఆలోచించడం.. మీరు కోరుకోని అధ్యక్షుడి కింద జీవించే బాధ కంటే చాలా హుందాగా ఉంటుంది

రష్యా వైపు పాశ్చాత్య వ్యాపారుల చూపు

ట్రంప్ గెలుపు ప్రభావం : ఫైనాన్షియల్ టైమ్స్

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత రష్యా స్టాక్స్.. పాశ్చాత్య వ్యాపారుల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారాయని మార్కెట్ అంతర్గత వ్యక్తులను ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ గురువారం రాసింది. ఉక్రెయిన్ సంఘర్షణను ముగించడానికి ట్రంప్ పదే పదే వాగ్దానం చేయడం మాస్కోపై ఉంచిన పాశ్చాత్య ఆంక్షలు త్వరలో ఎత్తివేయబడతాయని, ఇది రష్యన్ స్టాక్‌లు, రూబుల్‌ను లాభదాయకమైన పెట్టుబడిగా మార్చడానికి సంకేతంగా పరిగణించబడుతుంది.

ట్రంప్ తన ప్రత్యర్థి కమలా హారిస్‌పై 296 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లతో విజయం సాధించాడు. విజయానికి అవసరమైన 270 ఓట్లను అధిగమించారు. శ్వేతసౌధానికి తిరిగి వచ్చిన 24 గంటల్లో ఉక్రెయిన్ వివాదాన్ని ముగించగలనని అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి తన ఎన్నికల ప్రచారంలో పదేపదే చెప్పాడు. 10 వారాల్లో అతని పాలన మొదలైన తర్వాత అసలు విషయం తెలుస్తుంది. రష్యా స్టాక్ మార్కెట్ ట్రంప్ విజయ వార్తలకు ప్రతిస్పందించింది. విశ్లేషకులు దీన్ని "ట్రంప్ ర్యాలీ" అని పిలిచారు. అన్ని ప్రధాన రష్యన్ కంపెనీల స్టాక్‌లు పెరుగుతున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకారం, ఈ పరిస్థితి పాశ్చాత్య వ్యాపారుల దృష్టిలో పడకుండా ఉండలేదు.

"ఈ రోజు ఉదయం చర్చలన్నీ రష్యాతో ఎలా వర్తకం చేయాలి, ఆంక్షలు ఎత్తివేయబడతాయా అనే దాని గురించి మాత్రమే" అని పేరు పెట్టకూడదని కోరిన అమెరికా-ఆధారిత పోర్ట్‌ఫోలియో మేనేజర్ వార్తా సంస్థతో అన్నాడు. "పాశ్చాత్య బ్యాంకుల వద్ద వ్యాపారులు రూబుల్ ఇప్పుడు వర్తకం కాదా అని అకస్మాత్తుగా ప్రశ్నిస్తున్నారు," అని ఆయన జోడించాడు. కొన్ని పాశ్చాత్య బ్యాంకులు ఇప్పటికీ ఆంక్షలు ఉన్నప్పటికీ నాన్-డెలివరీ చేయదగిన ఫార్వార్డ్‌ల ద్వారా రూబుల్‌ను ఆఫ్‌షోర్‌లో వర్తకం చేస్తున్నాయి.

'ట్రంప్ ర్యాలీ'తో రూబుల్-డినామినేటెడ్ మాస్కో ఎక్స్ఛేంజ్ ఇండెక్స్ 3.6 శాతం పెరిగింది. ఆగస్టు తర్వాత దాని అతిపెద్ద ఇంట్రాడే జంప్‌ను నమోదు చేసింది. రష్యన్ ఎనర్జీ మేజర్లు గాజ్‌ప్రోమ్, నోవాటెక్ రెండూ దాదాపు 5 శాతం పెరిగాయి. యాండెక్స్, నోర్లిస్క్ నికెల్, సబర్, అల్ రోసా, ఎయిరోఫ్లోట్ లతో పాటు లుకోయిల్, రోస్‌నెఫ్ట్ స్టాక్‌లు కూడా పుంజుకున్నాయి. ఈ ర్యాలీ రష్యా-లింక్డ్ స్టాక్స్‌ని



పైపైకి తీసుకునివెళ్లింది. రష్యాలో ఇప్పటికీ పనిచేస్తున్న అతిపెద్ద పాశ్చాత్య బ్యాంకు అయిన ఆస్ట్రియాకు చెందిన రైఫీసెన్ బ్యాంక్ ఇంటర్నేషనల్ బుధవారం యూరోప్‌కు చెందిన స్టాక్స్ 600 ఇండెక్స్‌లో 8 శాతం లాభపడి రెండవ ఉత్తమ పనితీరును కనబరిచింది.

ట్రంప్ గెలుపు రష్యాకు సానుకూల పరిణామమని, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయ పడుతుందనే పెట్టుబడిదారుల ఆశల మధ్య మార్కెట్లు పుంజుకున్నాయని ఆ దేశ నిపుణులు తెలిపారు. "రష్యన్ పెట్టుబడిదారులు దీని కోసం ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే స్టాక్ మార్కెట్, యుద్ధం పరస్పరం అనుకూలంగా లేవు. యుద్ధం ముగిసేందుకు చేసే ఏ సంకేతమైనా నిస్సందేహంగా పెట్టుబడి దారులు చాలా సానుకూలంగా అర్థం చేసుకుంటారు" అని సెర్గీ రోమ్‌చుక్, మెటల్ ఇన్ వెస్ట్ బ్యాంకు మాజీ హెడ్ రష్యా ఫైనాన్షియల్ టైమ్స్‌కు చెప్పాడు.

"మార్పుల గురించి జాగ్రత్తగా వేసిన అంచనాలు ఉన్నాయి. 'ట్రంప్ ప్రభావం'పై స్టాక్ మార్కెట్లు మళ్లీ పైకి దూసుకుపోవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. ట్రంప్ విజయం అంటే... భౌగోళిక రాజకీయ రిస్క్ ప్రీమియం తగ్గింపు" అని బీసీఎస్ వరల్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో నిపుణుడు మిఖాయిల్ జెల్టర్ ఆర్.బి.కె తో అన్నాడు. అయితే ట్రంప్ విజయం రష్యాకు కొత్త నష్టాలను తెచ్చిపెట్టవచ్చని, అందువల్ల పెట్టుబడి దారులు జాగ్రత్తగా ఉండాలని చాలా మంది విశ్లేషకులు హెచ్చరించారు. ఉదాహరణకు ఆ దేశంపై అమెరికా ఆంక్షల సడలింపు ఇవ్వలేదని, ట్రంప్ వాటిపై ఇంకా వ్యాఖ్యానించనందున వారు అలా పేర్కొన్నారు.